19583



వస్తున్నాడు!
ప్రసాద్ ఆర్ట్స్ వారి
సత్తెకాలపు సత్తెయ్య
నిర్మాత వి.కె.ప్రసాద్ కథ స్క్రీన్‌ప్లే, దర్శకత్వం కె బాలచందర్
సంగీతం యం.యస్ విశ్వనాథం.
ఆంధ్రా సీడెడ్ నైజాం పూర్ణా
మైసూరు శ్రీదేవి ఫిలింస్

"జ్యోతి" దీపావళి

పాటల పోటీ - బహుమతి విజేతలు

1	కుమారి ఎమ్ వి. ఎన్. ఎన్. కుమారి,	నిడదవోలు
2	కుమారి ఎమ్. పద్మావతి	విశాఖపట్నం - 4.
3	శ్రీ ఎమ్. ఎన్. రామానుజమ్,	హైదరాబాదు - 7.
4.	శ్రీ ఇ. స్వామినాథమ్,	పిత్తిగుంట (కడపజిల్లా)
5	శ్రీ జి. యోగేశ్వరమ్,	కోట (నెల్లూరు జిల్లా)
6.	శ్రీ పి సత్యనారాయణమూర్తి,	విజయనగరం - 2
7.	శ్రీ ఎమ్. రత్నమాణిక్యమ్,	నిడదవోలు
8.	శ్రీ సి. సత్యనారాయణ,	సిద్దిపేట.
9	శ్రీ ఎన్. ఆర్ మాడభూషి,	విజయవాడ - 3
10.	కుమారి వి భాగ్యలక్ష్మి, ఎమ్. ఎ	హైదరాబాద్ - 4,
11	శ్రీ పి శచీంద్రబాబు,	హైదరాబాద్ - 20.
12	డాక్టర్ కె. కమల,	విశాఖపట్నం - 2

పై వారందరికీ కొద్ది రోజుల్లో గ్రామఫోను రికార్డులు పంపబడుతాయి. పోటీలో పాల్గొన్న వారందరికీ జ్యోతి అభినందనలు. చాలా సులభమైన నియమాలను, పదిహేను పంక్తులకు మించక పోవటం, పేజీకి ఒక ప్రక్కనే వ్రాయటం, విలాసం స్పష్టంగా వ్రాయటం వంటివి మరచి కొందరు బహుమతి గ్రహీతలు కాలేక పోయారు సంక్రాంతి పోటీలో అందరూ ద్విగుణీకృతోత్సాహంతో పాల్గొంటారని జ్యోతి ఆశయం

సం॥


తప్పక చూడండి!
L. లింగశెట్టి
సమర్పించు
నవశక్తి ప్రొడక్షన్స్
నిండుసంసారం
దర్శకత్వం: C.S. రావు B.A(LITT) నిర్మాత P. గంగాధరరావు
నైజాం: దివ్యచిత్ర
సీడెడ్: నవభారత్
మైసూర్: సుధాచిత్ర



7 రోజులలోనె సిత తన చర్మమును
స్వచ్ఛంగా, మనోహరంగా చేసుకొన్న కథ!


7-రోజుల పాండ్స్ సౌందర్య చర్యా యొక్క చమత్కారము



కాలేజి సోషల్‌కి ఇంక 7రోజులే వున్నాయి! కాని, ఎండి వాడిపోయిన చర్మముతో పార్టీకి ఎల్లాగ వెళ్లగలుగుతాను అని చింత కలిగింది. అదృష్టవశాత్తు 7రోజుల పాండ్స్ సౌందర్య చర్యను గురించి విన్నాను.




ఒక వారం రోజుల పాటు, రాత్రి పడుక్కునే ముందు పాండ్స్ కోల్డ్ క్రీమ్‌ను రెండు సార్లు నా ముఖానికి రాసుకున్నాను. మొదటి సారి రాయడంతో పైమురికి, మేక్-అప్ తొలగిపోతాయి.



తరువాత మెత్తటి టిస్యూ పేపర్‌తో గాని, గుడ్డతో గాని క్రీమ్‌ను తుడిచి వేశాను.



రెండవసారి నా ముఖానికి యింకా క్రీమ్ రాసు కొన్నాను—నిజానికి యిదే సౌందర్య రహస్యము. ఎందుకంటే, ఈ సారి క్రీమ్ చర్మములోకి పోయి మరుగు పడివున్న మురికిని తొలగించును.



7 రోజుల తరువాత, పార్టీలో నా చర్మము అత్యద్భుతంగా, స్వచ్ఛంగా మెరిసిపోయింది! ఇప్పుడు ప్రతి రోజు పాండ్స్ కోల్డ్ క్రీమ్‌తో చర్మాన్ని శుభ్ర పరుస్తున్నాను. అందు వలననే, నా ముఖ వర్చస్సు ఎల్లప్పుడు స్వచ్ఛంగా, మనోహరంగా కనబడుతుంది.

పాండ్స్ కోల్డ్ క్రీమ్

ఇది ప్రపంచములో అత్యధికంగా అమ్ముడయ్యే
చర్మమును శుభ్రపరచే క్రీమ్

చెస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమిత బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

తొలిమాట

నూతన సంవత్సరం వచ్చింది. ఆనవాయితీగా చెప్పాల్సిన శుభాకాంక్షలు అందరూ అందుకోండి. కానీ వెళ్ళిపోయిన సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొంటే అంత ఆనందదాయకం లేదు. ఒక్క 'అపోలో - 8' అంతరిక్షయాత్రికుల చంద్రమండల పరిభ్రమణం మినహాయిస్తే.

♦ ♦

సంక్రాంతి వస్తోంది. పాఠకులకు మరొక పాటల పోటీ. వివరాలకు 98వ పేజీ చూడండి. దీపావళి పాటలపోటీ విజేతలు కూడా [illegible]వ పేజీలో కనిపిస్తారు.

ఈ పోటీలు విజయవంతం కావడానికి మాతో సహకరించిన నిర్ణేతలకు, పాఠకులకు, నెగ్గిన విజేతలకు మా శుభాకాంక్షలు.

♦ ♦

కొత్తసంవత్సరంలో 'జ్యోతి' సచిత్ర వెలుగును విరజిమ్మేట్లు చేయాలని మా సంకల్పం.

అందుకు మీ సహకారాన్ని అర్థిస్తున్నాం.



సుచిత్ర మాసపత్రిక
మాచవరం, విజయవాడ-4
విడిప్రతి వెల : 1 రూపాయి
ఏడాది చందా: 12 రూపాయలు
సంపుటి 7 జనవరి 1969 సంచిక 1

మేనేజింగ్ ఎడిటర్ వి. వి. రాఘవయ్య

Edited and Published by V. V. Raghavaiah
and Printed by him at Jyothi Printers,
Machavaram, Vijayawada-4.

ఉత్తరాలు

"మానిషిలో మంచిని మరుగలిపి, చెడును రగలింపే ప్రభావ పటుత్వాలు పరిస్థితులకైతైనా వుంది" అనే నగ్న సత్యాన్ని "పోగొట్టిన సప్తసముద్రాల్" వెలుగెత్తి చూపుతుంది. ఉత్తేజకరమైన భావ సన్నివేశాలతో ఉద్రేకంగా, ఉత్సాహజనకంగా సాగిపోయింది రచన. పోగొట్టినవి సముద్రాలుకావు మాలో రక్తపోటు, ఉద్రేకపోటు ఊహాగానాలపోటు మనసుకి, మనిషికి ఓ మెత్తని విప్లవాన్నందించే ఈ రచన "జ్యోతి"కి ఆణిముత్యంలా అతుక్కుంది. ఇలాంటి రచనలు "జ్యోతి" వెలుగును విస్తృతంగా వ్యాపింప జేస్తాయనడంలో అతిశయోక్తిలేదు. ఇలాంటి రచనలందించిన మీ (మా) "జ్యోతి"కి రచయితకు నా ధన్యవాదాలు.

— పి. సీతారామస్వామి

విశాఖపట్నం

68' డిసెంబరు నెల "జ్యోతి" సంచిక చాలా బాగుంది. ముఖ్యంగా ఇందులో ప్రచురింపబడిన శ్రీ సుధా గారి "రేవతి మనుష్యులు" సీరియల్ నన్నెంతగానో ఆకర్షిస్తున్నది.

ఈ సంచికలోని స్వామి చిత్రానందగారి "(సం)ఘటన" కె. వి. యస్ శర్మగారి "రాజా పౌడర్ డబ్బా" పిళ్ళారిశెట్టి నరసింహారావు గారి "మాలిని" వైరా బాబు అండ్ శాయిగారల "విందు" కథలు చాల బాగున్నాయి. ఇంత చక్కని కథ ము ప్రచురించిన మీకు, రచయితలకు నా అభినందనలు.

ఇకముందుగూడ "జ్యోతి" సంచికను సర్వాంగసుందరంగా వెలువరించగలరని ఆశిస్తున్నాను.

— మల్లాది విరల్ బాబు

నెల్లూరు.

"పోగొట్టిన సప్తసముద్రాల్" అన్న కథ యీనాటి కథా సమూహంలో ఒక మచ్చుతునక. ఇటువంటి మెప్పు కథలే ప్రచురించి, జ్యోతి కీర్తి మరలా పెంచాలని- నా కోరిక. కథలకు మంచి బొమ్మలు, యిక ముందునుంచి అయినా! వాక గోర్తా రచయితైన రామవరపు వేణుగోపాలరావుగారికి, మీకూ నా అభినందనలు.

— హేమేదవి

డిసెంబరు సంచికయందు కె. మల్లికార్జునరావుగారు తమలేఖలో 'చెరబండరాజు' పందులు, బల్లులు లాంటి పదాలతో గీతాన్ని రాసి 'జ్యోతి'కి కళంకం తెచ్చాడని రాశారు. ఈయన 'చెరబండరాజు'ను అపార్థం చేసుకున్నారు. సంఘంలో ఉన్న కుళ్ళు, మోసం, అవినీతి, అన్యాయాలు, అక్రమాలను ఉన్నదున్నట్టుగా పదాలకు సభ్యత అనే ముసుగును తప్పకుండా నగ్నంగా, సూటిగా గుండెల్లోంచి దూసుకొచ్చే కేకలను తమ కవితా ఖండికల్లో ప్రతిధ్వనింపజేస్తున్న ఆరుగురు దిగంబరకవులలో 'చెరబండరాజు' ఒకరు. ప్రస్తుత వ్యవస్థలోని అసభ్యత ప్రజలకు తెలియాలని అలాంటి పదాలను వాడుతున్నారు. అందులో తప్పేముంది? మహాకవి శ్రీ శ్రీ అన్లేదూ? "సందులలో పందులవలె మనదీ ఒక బ్రతుకేనా?" అని. ఆంధ్రదేశం కళ్ళు తెరిచి ఎదుటున్న నిజాన్ని గుర్తించాలంటే చెరబండరాజు లాంటి కవుల పదాల కొరడా దెబ్బలు తప్పవు. జీవితంలోలేని సభ్యత పదాలకు కావలసొచ్చిందా?

— ఆంధ్రప్రియ
తిరుపతి.


మీ కొక సొంత ఇల్లు!

మీ కల నిజమయ్యేందుకు ఇప్పుడు యల్.ఐ.సి. మీకు సహాయం చేస్తుంది. రాయితీ అయిన వడ్డీపై మీరు సొంత ఇల్లు కట్టుకోడానికేమి లేదా కాపురం చేసేందుకు మీకు అవసరమైన కొత్త ఇంటిని కొనుక్కోడానికేమి తగినంత మొత్తాన్ని యల్.ఐ.సి. అప్పు ఇస్తుంది.



అప్పు చెల్లించవలసిన వాయిదా లన్నింటినీ చెల్లించడానికి ఒకవేళ మీరు లేకపోవడమే సంభవించినా, మీ ప్రియతములు నివసించడానికి సొంత ఇల్లు వుంటుంది. ఇది నిజంగా సంతృప్తి నివ్వదా?

కొన్ని పట్టణప్రాంతాలలో మాత్రమే ఈ స్కీము అమలులో వుంది. పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే మీకు సమీపంలోగల యల్.ఐ.సి. డివిజనల్ ఆఫీసువారితో సంప్రతించండి



సులభమైన షరతులు అయితే మీ కొక ఇళ్ళ స్థలం వుండితీరాల. ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చులో కొద్ది భాగం, ఇతర ప్రారంభ ఖర్చులకు తగిన పెట్టుబడికూడా వుండితీరాలి. అటుతర్వాత ఆమోదించబడిన ప్లాను కింద తగినంత పెద్ద మొత్తానికి జీవిత భీమా పట్టాను తీసుకోవాలి.

జీవిత భీమాకు ప్రతిగా మరొకటి లేదు

డిసెంబరు నెల జ్యోతిలో ప్రచురితమైన కథలలో స్వామిచిత్రానందగారి (సంఘటన) కథానిక చాలా బావుంది. పిళ్ళారిసెట్టి నరసింహారావుగారి 'మాలిని' కథ చదువుతుంటే 'నాకు కూడా మాలిని లాంటి ఓ వదిన ఉంటే' అనిపించింది. అంతేగారి 'ఓటు' కథ చిన్నదైనప్పటికీ హృదయానికి హత్తుకుపోయేలా ఉంది. శ్రీ సుభాగారి 'రేపటి మనుష్యులు' సీరియల్ చాలా ఇంటరెస్టింగ్‌గా వున్నది. కార్టూన్స్ కూడా కడుపుబ్బ నవ్విస్తున్నాయి!

— మేకా రామచంద్రరావు

సికిందరాబాద్-26

శ్రీ సుభాగారి 'రేపటి మనుష్యులు', ద్వివేదుల విశాలాక్షిగారి 'గోమతి' సీరియల్స్‌తో జ్యోతి దేదీప్యమానంగా ప్రకాశిస్తుంది! ఇంత మంచి సీరియల్స్ అందిస్తున్న మిమ్మల్ని అభినందించకుండా ఉండలేము.

ఈ నెల జ్యోతిలో ప్రచురించబడిన 'విందు' 'రాజు - పాకరు డబ్బా' రచనలు చాల బాగున్నాయి! నెలనెలకూ జ్యోతి విలువ కూడా పెరగటం సంతోషించదగ్గ విషయం. అయితే కార్టూన్ల విషయంలో ఇంకా శ్రద్ధ తీసుకొని మంచి కార్టూన్లు అందించగలరని ఆశిస్తాము!

చిల్లా శేషు

కసుకుర్తి సాంబశివరావు

4 స్క్వాడ్రన్. ఎయిర్‌ఫోర్స్

డిసెంబర్ జ్యోతిలోని 'పోరుత్తిన సప్త సముద్రాల్' చదివాను. కథ చాలా అద్భుతంగా వుంది. అటువంటి కథను ప్రచురించిన మీ సాహసాన్ని, ధైర్యాన్ని మెచ్చుకుంటున్నాము. అర్హత పొందిన రచనన్నే ప్రచురించిన మీకు, రచించిన శ్రీ రామవరపు వేణుగోపాలరావుగారికి ధన్యవాదాలు అర్పించుకుంటున్నాము.

ద్వివేదుల అమ్మాజీ

శ్రీకాకుళం

నవంబరు సంచిక కొఱకు ఎదురు చూచి కన్నులు కాయలు కాచిన కారణంగా కించిత్ కోపం వచ్చినా డిశంబర్ సంచిక ఆ కోపాన్ని తగ్గించింది. యర్రంశెట్టి సాయి అండ్ రాంబాబుల జోడి తిరిగి ఎంత కాలానికి చూడగల్గాము. వారి సునిశితహాస్యం పెదవులపై మొలకనవ్వు తెప్పిస్తుంది అంటే అతిశయోక్తి కాదేమో! 'రాజు-పాకరు డబ్బా' చదివి 'రాధలాంటి అమ్మాయి ఉందా' అని ఆశ్చర్యపోయాము - గోమతి కూడా మామూలు స్త్రీ కాదు!

ఎం. సుధాకర్, సుహాసిని,

వెంకటాపురం

రాజకీయాలు

ఏమున్నది గర్వకారణం?

గడచిన గత సంవత్సరం అంత ఆనందదాయకం కాదు. అంతేగాక అల్లకల్లోలాలు కలుగచేసి అంతరించింది. ఎక్కడ చూసిన, ఏది విన్నా దాని వెనుక ఎంతో అశాంతి స్ఫురిస్తోంది. ఆదేచాలాచోట్ల అరాచకానికి దారి తీసింది. రాజకీయ నాయకులకు ఇవేమీ పట్టినట్టులేదు. కాని రాజకీయ పరిశీలకులకు ఈ విధమైన డెమోక్రసీ మీద నమ్మకం పూర్తిగా సడలింది.

ఎంతో ఆసక్తిదాయకంగా అవతరించిన సంవత్సరం ఇంత అల్లరితో, అరాచకంతో అంతరించడం అత్యంత శోచనీయం.

పరస్పరాహరణోద్యోగం!

రాజకీయ నాయకులకు ముఖ్యంగా మంత్రిపుంగవులకు వారి పదవులను నిలబెట్టుకోవడం, వారి స్వార్థం సాధించడమే పరమావధి అయింది. వారి కాలమంతా దానికే వినియోగమయింది. ఇది కేవలం కాంగ్రెసు మంత్రివర్గాలలోనే కాదు. తదితర మంత్రివర్గాలకు కూడా పాకింది. దీనికి చాలా వరకూ కారణం స్వార్థాన్ని స్వప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెసులో నుంచి విడిపోయి మిగతా వారితో కలసి మంత్రివర్గాలను స్థాపించిన వారేనని మనందరికి తెలుసు. వారి (అవి)నీతి విజాయితీలను అరమరిక లేకుండా వారే చాటి చెప్పుకున్నారు.

ఈ స్వార్థం, స్వప్రయోజనం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, మొదలయిన హంగులన్నీ పరిపాలనలో ఉన్న కాంగ్రెసువారి స్వంత సొత్తు, గుత్త సొమ్ము అని ఇదివరకంతా అనుకునే వారు.

కాని ఇప్పుడది మిగతా పార్టీలలోకి కూడ వ్యాపించిందన్నది. 1968 రుజువు చేసింది.

వీరూ అంతే!

ఒకప్పుడు ఎంతో ఆదర్శవంతంగా ప్రజా శ్రేయస్సే దృష్టిలో పెట్టుకుని పోరాటాలు సాగించిన కమ్యూని

ష్టాలు ఇప్పుడు ప్రజలకు ఎంతదూరమయ్యారో పాఠకులకు విదితమే. ఒకటికి అయిదు ముఠాలయ్యారు. ఈ చీలికలు ఎందువల్ల అని నిశితంగా ఆలోచిస్తే వ్యక్తిగతం విషయాలేనని వారు బహిరంగంగా వాదుకున్న వాటివల్లనే తెలుస్తోంది. వీటికి కారణం సిద్ధాంతాల విభేదాలని పైకి ఎన్ని చెప్పుకున్నా అవి నమ్మదగినవిగా లేవన్న సంగతి వారికి తెలియదా! ప్రజా సమస్యలను తీసుకొని, పీడిత ప్రజల నాయకత్వం వహించి పోరాటాలు నడిపారు ఒకప్పుడు. ఈనాడు ప్రజా సమస్యలు లేవా! అవి ప్రజలను పీడించడం లేదా! సామాన్య మానవుడు ఇంకా అధోగతికి అణగద్రొక్కబడడం లేదా! ఆత్మవిమర్శ అవసరమని ఎదుటపడ్డ ప్రతివాడికి బోధించే కమ్యూనిస్టులు ఒకసారి వారే దాన్ని ఆచరణలో పెడితే బాగుంటుంది. కనీసం ఈ నూతన సంవత్సరంలోనన్నా ఆ పని చేస్తారేమో వేచి చూద్దాం.

మేమూ ఉన్నాం!

ఇంత అరాచకాన్ని ఆసరాగా తీసుకొని పైకి రావాలని ప్రయత్నం చేస్తున్నాయి మతవాద పార్టీలు మితవాద పార్టీలు. ఈ సంగతి ప్రత్యక్షంగా రుజువు చేస్తున్నాయి జనసంఘం, స్వతంత్ర పార్టీలు.

పోరాటాలు కాదా

పెరుగుతున్న ధరలతోను పొట్టకు చాలని తిండితోనూ ప్రజల పోరాటం; పదవులకోసం ప్రభుత్వ వరియుల పోరాటం; పలుకుబడి కోసం రాజకీయవాదుల పోరాటం; దినదినం, అనుక్షణం మారే విద్యావిధానాలపై విద్యార్థుల పోరాటం; హక్కులను అణచిపెట్టే చట్టాలపై ఉద్యోగస్థుల పోరాటం! ఇదీ ప్రస్తుత పరిస్థితి.

సాధించిన ప్రగతి

కాలం గడచిన కొద్దీ పెరగవలసిన పంచవర్ష ప్రణాళికలు పొట్టివవుతున్నాయి. మన పిల్లలు ఇవాళ అన్నం తింటున్నారంటే అందుకు అమెరికాలో పండిన గోధుమలే కారణమని సినిమాల్లోకూడ చూపిస్తున్నాం. పేదరికం రూపుమాపటానికి కంకణం కట్టుకొన్న ప్రభుత్వమే, జోలె కట్టుకొని ప్రతిదేశం తలుపు తడుతోంది. దీనికితోడు గడచిన సంవత్సరం ప్రకృతికూడా మనని పరీక్షించింది.

ఎక్కడ చూసినా అనావృష్టి. లేకపోతే అకాలంలో అతివృష్టి.

వెళ్ళింది 1968

వస్తోంది 1969

ఏం తెస్తుందో వేచి చూద్దాం.

ఫిబ్రవరి సంచికలో

రాగహీన

— కుసుమా రంగారావు

బసులు ఇచ్చి బిరుదు కొన్నాము

— మాదిరెడ్డి సులోచన

ఎర్రసిరా

— కృష్ణవేణి

ప్రవాసి

— ఆ రెక్స్ స్టోరి

ఇంకా

శ్రీ సుభా రేపటి మనుష్యులు ద్వివేదుల విశాలాక్షి గోమతి సీరియల్స్. సినిమా చిత్ర [వి] చిత్రాలు, నిర్వచనోత్తర రామాయణమ్ కార్టూన్లు జోక్స్

ఇంకా। ఇంకా॥

సీరియల్



రేపటి మనుష్యులు

శ్రీసుధా

[గతసంచిక తరువాయి]

కేశవమూర్తి చెప్పిన సంగతులన్నీ విని వుత్తరం చదివి, తిరిగి యిచ్చేస్తూ శేషు నిర్వికారంగా మారి పోయాడు. "అంతా గజిబిజిగా అయి పోతూంటే" అన్నాడు.

"రండి అలాగా వెడదాం" ఇంజనీరింగ్ కాలేజీవైపు బయలుదేరారు యిద్దరూ.

"మీరైనా నన్ను అర్థం చేసుకోగలుతారా శేషుగారూ."

"నేనా..."

"అవును. డబ్బుతో తయారు చేయబడ్డ నా రూపాన్ని.." శేషు మాట్లాడలేదు. తనకు పరిచయమైన రోజుల్లో కేశవమూర్తి సుందర్రావుతో ముఖావంగా వుండడం, అతని ముందే తనని అమితంగా గౌరవించడం, దానికి ప్రతిగా, సుందర్రావు తన మీద వ్యంగాన్ని ప్రదర్శించడం అన్నీ గుర్తొచ్చాయి.

"సుందర్రావుకు మీరే ఉద్దేశంతో సహాయం చేశారు. ఇలా మధ్యస్తంగా వాళ్ళమీద విరుచుకు పడ్డం బాగుందా? నాకు తెలును. మీరు కాదు - మీ నాన్నగారంటారు. కానీ సుందర్రావుకు సహాయం చేసింది మీరు. మీ ప్రమేయం లేకుండా మీ నాన్నగారు ఇందులో యెలా జోక్యం కలగజేసుకుంటారు. చెప్పండి. ఓ స్నేహితుడి పట్ల - ందులో లేనివాడిపట్ల ప్రవర్తించాల్సిన విధానం ఇదేనా?

కేశవమూర్తి తలొంచుకున్నాడు.

"మీరు పొరబాటు చేశారు. పొరబాటు కాదు. ఘోరమైన పని చేశారు. త్యాగం చెయ్యడంవొక్కటే గొప్పనిపించుకోదు. అది పెట్టే పరీక్షలకు నిలబడగల్గిననాడే దాని

ఉన్నతి దక్కుతుంది. లేకపోతే "నిస్సత్తువ మనిషి", అనాల్సి వుంటుంది. ఆ త్యాగం వెనక, త్యాగాన్ని మించిన స్వార్థం వుండ వాలి.

కేశవమూర్తి పేలవంగా శేషుని చూసి చెప్పడం మొదలు పెట్టాడు–జరిగి.

♦ ♦ ♦

గోదావరిలో రెండు నావలు కోటిపల్లి రేవు వైపు వస్తున్నాయి. స్త్రీ – రెండు చేతులూ పైకెత్తి పమిట కొంగు గాలిలో ఆరవేసు కుంటోన్నట్టుగా వుంది తెరచాప. ఉదయ కిరణాలు నీటిలో స్నాన మాడుతుంటే – కిరణాల రంగు, తనలో చేర్చుకుని కిలకిల లాడుతూ అలలమీదపడి తన్నుకుంటున్నాయి.

"అది కాదు గౌరీపతీ, ఇంతకీ ఏం చెయ్యాలని." అన్నాడు సుంద ర్రావు.

"అదే తెలియడం లేదురా. ఈ గోదారిలో పద్దం తప్పించి మరో దారి కనపడ్డ లా"

"ఛా– అదేం మాట"—

"అవునరా. కలిగినన్ని రోజులు యేం తెలియలేదు. ప్రతిరోజూ

జరిగిన కథ

భుజంగరావు, లలితమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్ద కూతురు అరుంధతికి పెళ్ళయింది. రెండో కూతురు తులసి పెళ్ళి ఒక సమస్య అయింది. ఆమెకు చదువుకోవాలని వుంది. పెళ్ళి చేయాలని తల్లికి వుంది. రెండింటికి డబ్బులేదు. తండ్రి ఆమెను కాలేజీలో చేర్పించాడు, కాని కొడుకు శేషును కూడా కాలేజీలో చేర్పించ వలసిరావడంతో ఆమె చదువు మధ్యలో ఆగి పోయింది. ఆమె పెళ్ళికి డబ్బు కోసం భుజంగరావు విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు.

శేషు కాకివాడలో రాజశేఖరంగారి ఇంట్లో అద్దెకువున్నాడు. కాలేజీలో చదువుకుంటున్న ఆయన కూతురు రాజలక్ష్మితో అతనికి పరిచయం వృద్ధి అవుతుంది. ఇక చదవండి.

అలాగే వెళ్ళిపోతుందను కున్నాను అవన్నీ పట్టి అధారంలేని కలలని యీ రోజు తెలిసింది మిగిలింది, వేమూ, నా చుట్టూ చుట్టుముట్టిన పరిస్థితులూనూ. చేసిన అప్పులకు వున్న గడువు నెలరోజులు. అది దాటితే ?

ఉన్న ఆస్తిని పయసులో, అవేశంలో చెడు అలవాట్లకి అంకితం చేసి — ఆఖరి నిముషాల్లో పశ్చాత్తాపపడే మనుష్యులకు వారసుడు — గౌరీపతి. సుందర్రావుకు హైస్కూల్ వరకూ స్నేహితుడు అతను. కన్నులు మూసుకుని ప్రవర్తించిన రోజున కరిగిపోవడం మొదలు పెట్టినఆస్తి — నాలుగు సంవత్సరాల తరువాత, కళ్ళు తెరిచి చూడాల్సి వచ్చేసరికి ఆ చోటులో వెనక రోజుల్లో వ్రాసిన ప్రోనోట్లూ, చేబదుళ్ళూ, వడ్డీ తో వికృతంగా యెదిగి కనపడ్డ మొదలు పెట్టాయి. నవ్వుతూ అడిగినంత అప్పిచ్చిన మొహాలు, కోపంగా యింటిముంతా తిరగడం మొదలు పెట్టాయి వాటి పర్యవసానమే గౌరీపతిని వైరాగ్యంలోకి లాగింది. వైరాగ్యం కూడా ఓ విధమైన అసహాయత నుంచే పుడుతుందేమో డబ్బున్న రోజుల్లో యెవరూ వైరాగ్యం గురించి చర్చించరు. అది రాచకురుపులా, శరీరంలో దాగి — ఆ శరీరం పట్టి లేమితో యెదుగుతోన్నప్పుడు తలెత్తి కొద్ది కొద్దిగా తన వునికిని గుర్తు చేస్తూ వుంటుంది.



'బాధ పడకురా. మంచిరోజులు

వస్తాయి శాపానికైనా, పాపానికైనా వో హద్దు వుండి తీరుతుంది" అన్నాడు వోదారుస్తూ, సుందర్రావు

"సుందరం నువ్వు బి. ఏ చదవననేవాడివి. ఇలాంటి డిగ్రీ సంపాదించ బోతున్నావు. నేను చూడు వొట్టి గాలిపటంలా తిరుగుతున్నాను"

"నేనూ అనుకోలేదురా ఏదో కల్సి వచ్చింది. చదువుతున్నా"

"ఏ మహా వైనా యెడ్వాన్స్ పెట్టాడా ?"

"అదేం లేదురా నీ లాంటి సహాయకుడు అప్పుగా డబ్బిచ్చాడు అంతే"

"వడ్డీ యెంత."

"లేదు కనీసం నోటు కూడా వ్రాయలేదు" అన్నాడు సుందర్రావు గతంలోకి వెడుతూ.

"చాలా ఆశ్చర్యంగా వుంది. యెవర్రా ఆ మహానుభావుడు. పేరు చెప్పు అతని నేనూ తరిస్తాను."

సుందర్రావు కేశవమూర్తి చేసిన సహాయం చెప్పాడు అంతా చెప్పి "యెవరితోనూ అనక" అన్నాడు ఆఖర్ని

"కేశవమూర్తి – అతనా పొడుగ్గా వుంటాడు. మనం కలిసి చదువుకున్నాం కదూ నన్నెప్పుడయినా అడుగుతాడా . అయితే లక్షలమీద వ్యాపారం చేస్తున్నాడన్న మాట .."

నాల్గురోజుల తరువాత గౌరీపతి, కేశవమూర్తిని మండపేట మెయిన్ రోడ్డులో కల్సుకున్నాడు ఇద్దరూ పలకరించుకున్నారు చిన్ననాటి ముచ్చట్లు కబుర్ల మధ్య దొర్లిపోయాయి

గౌరీపతి కల్సుకునే సమయానికి– కేశవమూర్తి వో విధమైన మానసిక విశ్రాంతి లేక బాధపడుతున్నాడు అటు చదివే చదువుపట్ల ఇష్టాన్ని చంపుకోలేకా, తల్లిదండ్రుల మాటని తిరస్కరించలేక శెలవు మీద స్వగ్రామంలో, అయిష్టంతో రోజూ బు వెళ్ళదీస్తున్నాడు మామూలుజ్వరాన్ని కవచంగా పెట్టుకుని తండ్రి తనని – వ్యాపారం పేరు చెప్పి కొట్టులో కట్టిపడేశాడని, కేశవమూర్తికి ఇంటికి వచ్చిన రెండో రోజే తెలిసిపోయింది

అందుకే గౌరిపతి రాక అతనికి కాస్త కాస్త వుల్లాసం కల్గించింది. అతనితో పాటు తిరిగేవాడు గౌరీపతి నాల్గు రోజులు తన సహజత్వం చంపుకుని అసహజత్వాన్ని నటించి చాలా రకాలుగా కేశవమూర్తిని ఆకర్షించాడు అతని అభిరుచుల్ని తనవిగా చెప్పడం, అతని యిష్టాల్ని శంకించకుండా తలవొగ్గడం ఆఖరికి– తన యిష్టాలపట్ల అతనెంత వరకూ తలొగ్గి నడ గల్గిన మనస్తత్వం కలవాడో తూకం వెయ్యడం. సాధారణంగా యిద్దరి మంచివాళ్ళ మధ్య స్నేహం ముడిపడ్డానికితీసుకున్నకాల

ప్రమాణంకంటే, వో చెడ్డవాడు, మంచివాణ్ణి తనవైపు ఆకర్షించడానికి తీసుకున్న శ్రమ తక్కువదే అయ్యుంటుంది. కారణం పై "జెడ్జింగ్ నేచర్" వాళ్ళలో వుండడమే

గౌరీపతి, కేశవమూర్తిలో నిద్ర పోతున్న సరదాల్ని, తన వూహలుగా చిత్రించి చెప్పేవాడు మరో పెద అతనిలో అజాడిని గుర్తించి దాన్ని రెట్టింపు చేసేవాడు. దాంతో కేశవమూర్తి గౌరీపతిని సహజంగా మెచ్చుకునేవాడు. తనలో పేరుకున్న గ్లానికి, గౌరీపతి సహవాసం వొక్కటే చక్కని రిలీఫ్ అన్పించేది.

కాని గౌరీపతి అంచనా అన్ని చోట్లా ఫలించలేదు దానికి కారణం గౌరీపతి స్నేహం వెనక కరడు గట్టిన స్వార్థం వుండడం మూలంగా తనలో "డిస్కారింద్ నేచర్" కల్పితమని అతనికి తెలుసు. కానీతనలోని అతృతని ఆపుకునేపాటి శక్తి తనకు లేదని తెలియదు. అందుకే ఓ రోజు "నాకు రెండువేలు కావాలి భాయ్" అన్నాడు

అప్పటికే కేశవమూర్తిని, గౌరీపతి గురించి అతని వెనక - చాలా మంది స్నేహితులు హెచ్చరించారు అంతులో చాలామటుకు, గౌరీపతి విచ్చలవిడితనానికి తగిలిన దెబ్బలే వున్నాయి. వొకళ్ళ లోపాలను గుర్తించి - యెగతాళిచేసే నైజంలేని కేశవమూర్తి వాటి కంతగా విలువ యివ్వకపోయినా, తన హద్దుల్ని మాత్రం మననం చేసుకుంటూ అన్నాడు

"చూడు గౌరీపతి- డబ్బు విషయాలు నేనంతగా పట్టించుకోను. అవన్నీ నాన్నగారే చూసుకుంటారు. వీలైతే చూస్తాను" అని గౌరీపతిని పంపించి, సుందర్రావుకు సలహాకోసం వుత్తరం వ్రాశాడు.

నిజానికి గౌరీపతి గురించి, కేశవమూర్తికన్నా సుందర్రావుకే యెక్కువ తెలుసు.

అనుకోకుండానే యెక్కువ విషయాలు తెలిసాయి యధాలాపంగా అతను గౌరీపతి తండ్రిని విశాఖపట్టణంలో చూసి పలకరించాడు. అంతకుమించి గౌరీపతి గురించి సానుభూతిపరంగా మాట్లాడాడు దాంతో ఆయన మండిపడి అన్నాడు

"వాడు నాతో తెగతెంపులు చేసుకుని పోయాడయ్యా"

"ఇవన్నీ వేషాలు. ఉంచుకున్న ఆడపిల్లలకి అంకితం చెయ్యడంకోసం యిలా స్నేహితుల దగ్గర వేషాలు వేస్తున్నాడని" యేవేవో చెప్పాడు.

సుందర్రావు అన్నీ నమ్మాల్సి వచ్చింది. అదే కేశవమూర్తికి జవాబుగా వ్రాశాడు

ఉత్తరం చదువుకున్న కేశవమూర్తి ఆ సాయంకాలం గౌరీపతితో సానుభూతి పరంగానే అన్నాడు.

"ఏం పర్వాలేదు — గౌరీ

వేలి...' లోపల అతనిప్రవర్తనగురించి హెచ్చరించాలని వున్నా, అందుకు తగ్గ మాటలు దొరక్క ఆగిపోయాడు

'అవునులే నేను సుందర్రావు పాటి చెయ్యలేక పోయాను' అన్నాడు గౌరీపతి కటువుగా

గౌరీపతి కి విషయాలు యెలా తెలిసాయో కేశవమూర్తికి అర్థం కాలేదు నెమ్మదిగా అన్నాడు

'ఇందులో అతని ప్రసక్తి అనవసరం. అతని పరిస్థితులు వేరు'

'అయితే నా పరిస్థితులే మంచివంటావా నాకు ముసలి తల్లిదండ్రులున్నారు.గానీ — యెదిగిన చెల్లెళ్ళు లేదు. నేనేం చెయ్యను దానికి' అన్నాడు వుక్రోషంగా

ఆ వ్యంగార్థం కేశవమూర్తికి కాచి లెంపకాయ కొట్టినట్టుగా తగిలింది. తేరుకుని చూస్తే గౌరీపతి వెళ్ళిపోతూ కన్పించాడు

తరువాత, కేశవమూర్తికి, గౌరీపతి కనిపించలేదు కానీ కేశవమూర్తితో పనుండి కొట్టుకొచ్చిన మిత్రులు యేవేవో మాట్లాడి — ఆ మాటల్ని నవ్వుతో దాచి, ఆఖర్ని అసంపూర్తి వాక్యాలను కొట్టులో వదిలి వెళ్ళిపోయేవారు

ఇవన్నీ మరింత బాధాకరమయ్యేవి కేశవమూర్తికి మరోసారి, తననీతవ తప్పునీ యెవరి..చుకునేవాడు అంతటితో కూడా అతన్ని యీ బాధ వదిలి పెట్టిపోలేదు. ఇంటిలోంచి కూడా వ్యతిరేకంగా చేతలూ, మాటలూ ప్రతిధ్వనించడం మొదలు పెట్టాయి

'ఇటువంటి పన్లుకూడా మొదలు పెట్టావన్నమాట' తండ్రి శ్రీమన్నారాయణ అన్నాడు కటువుగా

కేశవమూర్తి జవాబు చెప్పలేదు,

'నేననుకున్నంతా జరిగింది కాని వాళ్ళతో స్నేహంచేస్తే ఇంతే'

'నే చేసింది'


'యేమిటోయ్, నువ్వు మాట్లాడేది యే వుద్దేశం లేకుండా నే కనీసం నాతో చెప్పకుండా ఎందుకు చేసినట్టు — ఈ పన్లన్నీ డబ్బు అంత చేదయిందా — విరజిమ్ముకుందుకు.'

'అందరూ చెయ్యాలనుకున్నా — చెయ్యగల శక్తి వుండదు నాకు అవకాశం వచ్చింది,'

'అదే నీ అమాయకత్వం వాళ్ళు పసిగట్టారు. ఆ అమ్మాయి బావుంటుంది కదూ పెళ్ళి కూడా చేసుకుంటావా'

'నాన్నగారూ'

కేశవమూర్తి ఆ రాత్రే యింటి నుంచి వెళ్ళిపోవాలను కున్నాడు. కాని, 'యెక్కడికి, యెందుకనే' ప్రశ్నలూ, మరో పెద తద్వారా తెలరేగబోయే కల్లోలం, అన్నీ కలివిడిగా కళ్ళముందు కదిలి — మనిషిని కదలకుండా కట్టిపడ వేశాయి. ఆ పరిస్థితుల్లో అతను యేం చేసినా — అది సుందర్రావుకూ, యీ వివా



తెలియని అతని చెల్లెలు సుభద్రకి భంగపాటు కల్గించేదే అవుతుంది. ఆ ఊహ అతని కాళ్ళకు ఆ విధంగా బంధాలు వేసింది. ఆలోచనలకు సంకెళ్ళు తొడిగింది.

♦ ♦ ♦

ఇంతవరకూ జరిగిన విషయాలన్నీ శేషుకు విప్పిచెప్పాడు కేశవమూర్తి. విమర్శించిన శేషు తనకుతానే సిగ్గుపడ్డాడు. అందుకే నిమ్మదిగా అన్నాడు

'క్షమించండి. మిమ్మల్ని కష్టపెట్టాను'

'లేదు శేషుగారూ. మీరైనా వస్తూ, నాపరిస్థితుల్ని అర్థం చేసుకుంటే చాలు'

'బాధపడుతున్నారా '

'బాధేంలేదు. కల్గేది ఆశ్చర్యం మాత్రమే. నాడబ్బు నాకు వుపకారం చెయ్యకపోగా, నా ద్వారా నా వాళ్లకు కూడా మంచి చెయ్యలేదు. యివాళ రోజు మిత్రుల్ని విడదీస్తోంది,'

'డబ్బులేనివాళ్ళేం, ఆ వూహతో యెన్నో గాలిమేడలు కట్టుకుంటాం. అలాంటిది వో యిల్లుకూడా కూల్చి వేసింది డబ్బు.'

'నాడబ్బు అనండి.'

శేషు ఆలోచిస్తూ అన్నాడు 'కాని గౌరీపతి వేసిన స్కేండల్స్- జరిగిన రభస సుందర్రావుకు వ్రాస్తే.'

'వద్దండి. యీ నికృష్టమైన నింద తెలిస్తే అతను మరింత గాయపడ

కాదు.. జరిగిన వెలాగూ జరిగాయి. యివ్వ దేంచేసిమాత్రంప్రయోజనం."

జనం పల్చబడిన పార్కులోంచి చాలా ఆలస్యంగాగాని - అన్నెహితు లిద్దరూ కదల్లేదు.

10

బోరసాల రేవనగా దుర్గా, రామా రావు వచ్చారు. వెంకాయమ్మ గారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. దుర్గ వచ్చినప్పటి మంచీ తులసీ, - లేకపోతే శేషు వున్న చోటే తిరగడం మొదలు పెట్టింది. తులసిని చూడగానే "ఏ౦ా తులసేమిటి బాబూ - వుత్సాహం లేకుండా" అనుకుంది. దాన్నే కొత్తమూలంగా అడిగేసింది.

"తులసీ నువ్వు బి. ఏ చదవా ల్సింది. ఖాళీగా వుంటే యింట్లో యేం తోచిపోతుంది."

"హొట్టినే మానేశాను. ప్రైవే టుగా కట్టాలనుకుంటున్నాను. కుద రడం లేదు. మరి నువ్వెందుకు చదవ లేదు" అంది తులసి.

"నేను చదువుదామా అనుకుంటూ వుండగానే మా అన్నయ్య "చది వించను" అనేశాడు. అందుకే నేను చదవను పో" అనేశాను... అంది నవ్వుతూ. తన చదువాగి పోవ డానికి కారణం చెబుతూ.

తులసికి నవ్వొచ్చింది. అవు తుంటూ అడిగింది. "నీకు యెవరైనా చెప్పిస్తే చదువుకోవాలని వుందా."

"లేదు."

"ఎందుకని" ఆశ్చర్యంగా ప్రశ్నిం చింది తులసి.

"ఎవరూ చెప్పించడం జరగదు కాబట్టి" అనేసి, తిరిగి "నువ్వు బలే దానివి తులసీ. మనవాళ్ళే మనకు చెప్పించనప్పుడు పై వాళ్ళకేం పట్టింది."

ఆ మధ్యాహ్నం వంటలోనూ, వడ్డనలోనూ కూడా దుర్గే యెక్కు వగా కలగ జేసుకుంది.

"వదినా నేను మీ వూరు రావడం శేషు బావకు యిష్టంలేదు చూడు వొక్క మాట కూడా మాట్లాడ్డం లేదు."

"నాకా" అన్నాడు శేషు వుక్కిరి బిక్కిరి అవుతూ.

"శేషుకు సిగ్గెక్కువ" అన్నాడు నవ్వేస్తూ రామారావు.

"అదేం కాదు" అన్నాడు శేషు.

"మరేమిటో" అంటూ దుర్గ రెండు గరిటల పెరుగు వడ్డించింది

వంటగదిలో కూర్చున్న లలిత తమ్మ దుర్గ మాటలు పరవశత్వంతో వినసాగింది. నిజానికి దుర్గ - తనకు తెలియకుండానే లలితమ్మని ఎక్కు వగా ఆకర్షించింది.

"ఓ అత్తగారూ...ఆహారం కాద డీ ముఖ్యం, శుభ్రం. మీరు గంట, దేవుడి గదిలో కూర్చుంటే ఆ భగ

వాళ్లు వలకడుగానీ మా కడుపుల్లో రాముడు అర్చేస్తున్నాడు" అనేది.

"ఈ అమ్మాయిలో యింత కలివిడితనం యెలా అబ్బిందో" అనుకుంటోంది లలితమ్మ. దుర్గచెప్పిన కొత్త రకం తీపిపదుకులు చేస్తూ...

తులసికికూడా దుర్గ ప్రవర్తన ఉక్కిరి బిక్కిరిగానే వుంది. ఆ రాత్రి అందరూ కలిసి సినిమా ప్రోగ్రాం పెట్టుకున్నారు. దుర్గ తన పెట్టె తెరచి-అటు వెళ్తున్న శేషును 'వోయ్' అని పిల్చింది. అతనా పిలుపుకు ఆశ్చర్యపడుతూంటే

"మనం సినిమాకు వెడుతున్నాం కదాబావా ? యీ రెండు చీరల్లో యేది బావుంటుందో సెలెక్ట్ చెయ్యి అంది ఓ సిల్కు చీరా, మరో నేత చీరా చూపిస్తూ... !

"మీ ఆడవాళ్ళకన్నా నాకెక్కువ తెలుసేమిటి" అన్నాడు తప్పించుకుంటూ, శేషు...

"మా తమ్ముడికి సెలెక్షన్ చేత కాదు" అంది తులసి.

"నీ కెలా తెలుసు" అంటూ దుర్గ యెదురు ప్రశ్న వేసి - తిరిగి శేషుని చూసి "చెప్పు బావా" అంది గారంగా.

"అయితే సిల్కు చీర" అన్నాడు శేషు.

తీరా రాత్రి సినిమాకు బయలుదేరే సమయానికి దుర్గ - లేత నీలి రంగు నేతచీర కట్టుకుంది. తులసికి అర్థం కాలేదు. అటు శేషుకూ అర్థం కాలేదు, దుర్గ తత్వం.

"దుర్గ తన వూహాసలా వసిగట్టిందా" అని అతను చాలాసేపు ఆలోచించికూడా తెల్చుకోలేకపోయాడు. నిజానికి తనకు నీలం రంగు నేతచీరే నచ్చింది.

సినిమా నుంచి వచ్చి పడుకోబోయేముందు దుర్గ "సినిమా యేదిని నచ్చి వుండె. నిద్ర కూడా దండగ" అంది.

తులసి దుర్గవైపు తిరిగి "అవును గాని దుర్గా - మా శేషుని సెలెక్టు చెయ్యమని, తీరా ఆ నీలం చీర కట్టుకున్నావేం" అని ప్రశ్నించింది.

దుర్గ నవ్వేస్తూ అంది "అది రహస్యం"

● ఒక ప్రముఖ వారపత్రికా సంపాదకుడిలా రాసేడు-

"స్థలా భావంచేత ఈ వారం సంపాదకుని సమాధానాలు శీర్షిక ప్రచురించ లేకపోతున్నాం..."

కంపోజిటర్లూ, ప్రూఫ్రీడరు యిద్దరూ కలిసి దానినిలా మార్చేశారు.

"తలాభారంచేత ఈ వారం... ? ?"

"యేమిటి"

"మగవాడు వొకే స్త్రీ ముందు నిజాన్ని వెల్లడిస్తాడు. బంధువులవనీ, స్నేహితులుగానీ సంఖ్య పెరిగితే చిన్న చిన్న, అబద్ధాలాడ్డానికి సంశయించడు"

తులసికి కోపంవచ్చింది. అందుకే అంది... "నేనంటె శేషుకు భయమని నువ్వెలా అనుకున్నావు"

దుర్గ నిమ్మదిగా అంది. "బావుంది నేనలా అన్నానా. అయితే నాకు తెలియక అడుగుతాను, మా తమ్ముడికి నువ్వంటే భయమా" అంది...

తులసి మనస్సు చివుక్కుమంది. క్షణం సిగ్గుపడింది. యేమనాలో తెలియలేదు.

"వున్న నిజంచెప్పాను. కావాలంటే శేషుబావనడుగు" అంది అవలించి, చిటికలువేస్తూ - అచేత్తోనే నోరుమూసుకుంటూ వొరిగి పడుకుంది దుర్గ.


తులసికి చాలాసేపటివరకూ నిద్ర పట్టలేదు. తనెందుకు దుర్గని మెచ్చుకోలేక పోతోంది?? తనకెందుకు ఆ అమ్మాయి నచ్చడంలేదు?? శేషుతో చనువుగా వుంటోందనా, లేక, దుర్గలోవున్న చనువూ, నేర్పూ మాటకారితనం, హుందా, తనలో లేవంటుకా?? అమెకు యెంత ఆలోచించినా, వేటికీ జవాబులు దొరకలేదు.

*

పడుకోగానే దుర్గకి కూడా వెంటనే నిద్రపట్టలేదు. చాలారకాల ఆలోచనలు కదులాడాయి. బయలుదేరేముందున్న వుత్సాహం - యీ వూరు వచ్చినతరువాత తనలోంచి యెవరో బలవంతాన, లాగేస్తోన్నట్టుగా వుంది. అన్ని ఆలోచనలతో పాటు తన పెళ్ళి వూహించినట్టు జరుగుతుందా అనే ప్రశ్న కూడా రేగకపోలేదు. విజయవాడనుంచి బయలుదేరేముందు తల్లీ, అన్నయ్య మాట్లాడుకోవడం తనకు తెలుసు. నిన్నటికి నిన్న - తల్లి అన్నయ్యతో రహస్యంగా "పెళ్ళికి వాళ్ళంత సుముఖంగా కనిపించడం లేదంటూ" చెప్పడంకూడా తనువింది. "వాళ్ళు సుముఖంగా వుండడం" అనే మాట మీద తనకు నమ్మకంకలుగడంలేదు. అసలు మధ్యవర్తుల మనస్తత్వాల మీద ఆధారపడి చాలా పెళ్ళిళ్ళు జరుగుతూండడం, లేక చెడిపోవడం తనకు నచ్చదు.

"అందరిలా నా పెళ్ళి జరగకూడదు... యిదేమిటో శేషు నడిగి తేల్చుకోవాలి" అనుకుని వో నిర్ణయానికి వచ్చింది, ఆ రాత్రి దుర్గ. ఆ పైన అడ్డుగోడల్లాంటి బాధపెట్టే వూహలు చుట్టుముట్టడం మానివేశాయి.

తెల్లవారింది. దుర్గ శేషుగురించి వెదుకుతూనేవుంది- వొంటిగా కనిపిస్తాడేమోనని. అతను కలుగురి



మధ్య [చేతులుమారే చంటిపిల్లవాడిలా కన్పించాడు. భోజనాలదగ్గర కూడా ఆమెకు అవకాశం రాలేదు. మధ్యాహ్నంకూడా శేషు కన్పించలేదు. [అతనిగురించి మరొకళ్ళని యెందుకడగాలనుకుని, నిశ్చయించుకుని ఆపైన నిద్రపోయింది. లేచేసరికి నాలుగయింది. గబగబా మొహం కడుక్కుంది. బట్టలు మార్చుకుని] శేషు గదిలోకి వెళ్ళింది.

'బావగారూ క్షణం యిలా వస్తారు' అని - అటుగా వెళుతున్న తులసిని పిలుస్తూ 'నువ్వు రావాలి. ముగ్గురం షైరు వెళ్ళవద్దాం' అంది.

తులసి వచ్చి 'యేమిటి' అంది అది.

'యేంతో చటుంలా... అలా తిరిగొద్దాం పార్కువైపుగా'

'యెందుకు' అంది తులసి.

చాలా సూటిగా చూసింది దుర్గ తులసిని. ఆ పైన యేమనుకుందో నవ్వేస్తూ 'యెందుకో చెప్పినా నీ కర్థంకాదు. అదిగో అగాడే నీ జీవితం వెళ్ళిరా' అంది. తులసి విశ్చేష్టిత అయిపోయింది. మారు మాట్లాడకుండా వెళ్ళిపోయింది.

'యేంతో చనవప్పుడు అలా తిరిగొస్తే యేమో' అనుకుంది వ్యగతంలా దుర్గ. తనవి కావట్టు పూరుకున్నాడు శేషు.

'పోనీ మనం వెళ్ళొద్దామా బావా'

శేషు ఆమెవైపు చూస్తూ అన్నాడు

బావ్నగారు చూస్తే యేమన్నా అను కుంటూరేమో దుర్గా' అని, ఆ పైన ఆమె మొహంలోని తేలే భావాన్ని చూడలేక పోయాడు. దుర్గ వెంటనే ఆనేసింది.

"బావా మీఅక్కయ్యేంలాకాదు... నువ్వు పై కొస్తావు, ఫర్వాలేదు" అంది. శేషుకు ఆ మాటల్లో భావం అంతుపట్టలేదు. ఎగతాళి చేస్తోందని పించింది. అయినా అడిగాడు "అంతే యేమిటి దుర్గా" అని.

"మనుష్యులు మూడు రకాలు శేషూ. అసలు యే పనన్నా యిష్టం లేనివాళ్ళు. ఇష్టాల్ని దాచుకునే వారు. ఇష్టాల్ని చంపుకునేవాళ్ళు. మొదటిరకం వాళ్ళలో దేనికీ కదలిక వుండదు. వాళ్ళతో యే చిక్కూలేదు. సానుభూతి పరంగా తప్పించి వాళ్ళ గురించి మరేం మాట్లాడుకో కూడదు. రెండోరకం నీ లాంటి వాళ్ళన్న మాట. చాలా పను చెయ్యాలనుకున్నా యితరుల కు భయపడి బుట్టలో పాముల్లా బ్రతు కుతూ అవకాశంకోసం యెదురు చూస్తూ వుంటారు. అందుకే మాటల్లో యెక్కువగా "వాళ్ళు యేమన్నా అనుకుంటూరేమో" "చెయ్యాలంటూ వాకో" "యిది మంచివాకో" అంటుంటారు. ప్రయత్నం మీదా, పుష్మీదా పైకొచ్చే జాతి వీళ్ళది. యిక మూడోరకం మను ష్యులు. వాళ్ళకు లోటి మనుష్యు లతో సామరస్యం వుండటం, దయ గల్గే చాలాపన్లు కూడా యెదటి వాళ్ళను సాధించడంకోసం, లేకపోతే త్యాగంపేరితో, న్యాయం పేరితో చంపుకొంటూ వుంటారు. నిజానికి వాళ్ళ అత్మల్లో మాత్రం యిష్టం అనేది తాచుపాములా తలెత్తుతూనే వుంటుంది.

"నేనక్కడకు రాను" వాంటిగా తప్పు "యిందులో ఆలోచించాల్సింది లేదు" "వాళ్ళు రోగ్స్" అంటూ స్ట్రెయిట్ ఫార్వర్డు మనుష్యులమని భ్రమింపజేస్తూ దొంగ కబుర్లతో బ్రతుకుతారు..."

"యింతకీ అసలువిషయం..."

"షికారు మానేద్దాంగానీ, నీతో వో విషయం మాట్లాడాలి యెలాగో తెల్లవారగట్ల మళ్ళీ మేం వెళ్ళి పోతాం."

యేమిటో చెప్పకూడదూ"

అంతత్వరగా చెప్పేదయితే నిన్ను ఆ గదిలోకి బలవంతంగా లాక్కుని వెళ్ళి తలుపులు మూసి మరీ చెప్పేదాన్ని. రహాస్యం. బావా– పైగా ఇ శీమజిలీ కథలో సగం వుంటుంది."

"ఊ" అన్నాడు...

"యెక్కడ నిన్ను కలుస్తానో తిరిగి చెబుతాను... సరేనా" అంది లోప లికి వెళ్ళిపోతూ.

శేషుకు యేమీ అర్థంకాలేదు. అందుకే వీధిలోవచ్చాడు. స్టేషన్ వైపు

వెడుతూంటే మెదడంతా వేడెక్కి, ఆపైన మనసంతా వ్యాకోచిస్తున్న ఊరమాటలూ. ఆ అమ్మాయి చెప్ప బోయే అంగతమైన విషయాలు వూహించుకుంటూ మనసును యెటు మళ్ళించాలో తెలియక తికమక పడుతూ "కేశవమూర్తి వచ్చినా బావుండేది" అనుకున్నాడు...

సరిగ్గా అదే సమయానికి కేశవ మూర్తి శేషూ వాళ్ళింటి దగ్గర కారాపి, రెండుసార్లు "శేషుగారూ" అని పిలిచేసరికి జవాబుగా దుర్గ వచ్చింది వీధి గుమ్మంలోకి...

"యెవరు కావాలండీ"

"శేషు"

"యింట్లో లేడు"

"యెక్కడికి వెళ్ళాడండీ?" నిమ్మదిగా ప్రశ్నించాడు.

"యెలా చెప్పగల్ను" అంది జవాబుగా వెంటనే దుర్గ...

"నేను వెళ్తాను. అతను వస్తే మాత్రం, నేను వచ్చి వెళ్ళానని చెప్పండి"

"మరి మీకు దారిలోనే కన్పిస్తే" అంది తన సహజధోరణిలో దుర్గ. అందుకు కేశవమూర్తి వెంటనే అన్నాడు.

"అతన్ని కాకినాడ తీసుకువెడతాను. ఆ విషయం మాత్రం ఇంట్లో యెవరన్నా అడిగితే చెప్పండి, చాలు" అని కారుతలుపు తెరిచాడు.

దుర్గ మాన్పడిపోయింది. తేరుకని అరుస్తూ అంది.

"వద్దు. తీసుకువెళ్ళద్దు మిస్టర్. నాకతనితో పనుంది"

ఆమెకు కారు స్టార్టుఅవుతున్న చప్పుడు అయిన ధ్వని వినిపించాయి.

"ఛీఛీ, యితగాడెవరో శనిలా దాపురించాడు" అనుకుంది చిరాగ్గా.

● నీ వయసెంత ?

తెలీదు.

ఏ సంవత్సరం పుట్టావ్ ?

తెలీదు.

పోనీ అమ్మా నాన్నా వివరమైనా ! ?

(పరధ్యాన్నంగా) తెలీ... దూ.

"హయ్యో !" అంటూ తలబట్టుకు కూలబడి హొయ్యాడో సుబ్బారావు, తొలి చూపులో లవ్వా, మలి చూపులో మ్యారేజీ చేసుకున్నావ్...

అలాగే శేషు వస్తాడేమోనని చాలాసేపు యెదురుచూసింది.

అప్పటికే లలితమ్మగారూ, అరుంధతీ వచ్చి దుర్గని భోజనానికి ఆహ్వానించి వెళ్ళారు. తరువాత తులసి వచ్చింది.

"రా భోజనం చేద్దాం, దుర్గా" అంటూ.

"నువ్వు తిను, నా ఆకలిలేదు."

"కొంచెం తిను"

"ఆకలయితే కంచెడు తినేదాన్ని. పోరేనా ? నువ్వు తినేయ్. నాకు నిద్ర వస్తోంది యెవరూ లేపకండి" అంది. లోపలికి వెళ్ళి మడతమంచంమీద వాలిపోయింది ఆమె. ఎందుకో క్షణం కళ్ళుమంటలువుట్టాయి. యెవరిమీదో తెలియని కోపం రగిలింది.

అటు - వెంకాయమ్మగారూ, రామారావూ తెల్లవారగట్ల ప్రయాణంమూలంగా ఆఖరిసారి భుజంగరావుగారినీ, లలితమ్మగారినీ యేవిధంగా శేషు పెళ్ళిగురించి కదపాలో ఆలోచిస్తున్నారు. లలితమ్మగారు అత్తవారింటికి వెళ్ళే అరుంధతి గురించే ఆలోచిస్తోంది. అందుకే అంది,

"అరుంధతీ, నువ్వోనెల రోజులు వుండి వెళ్ళకూడదే."

"దాన్ని అలాగే వుంచేవాణ్ణి. పిల్లలు లేకమాకెవరికీ తోచడంలేదు. కావాలంటే మళ్ళీ వస్తుంది." అన్నాడు రామారావు.

భుజంగరావుగారు మాత్రం నిమ్మదిగా అన్నాడు.

"రామారావ్. డాక్టరు చెప్పిన మాట గుర్తుందిగా. ఆపరేషన్ గురించి ఆలోచించు."


"అలాగేనండి."

వెంటనే వెంకాయమ్మ అంది. వియ్యంకుడుగారూ మీరేమీ అనుకోకపోతే చిన్నమాట. మావాడు అడగ్గానికి బిడియపడుతున్నాడు. మా దుర్గని మీ కడుపులో పెట్టుకోమంటున్నాం."

"మా పరిస్థితి, అంతా మీకు తెలుసు" రామారావు అన్నాడు. "వాడిచదువు యింకా పూర్తికాలేదు. నే చెప్పాననుకుంటాను... పైగా మాకు."

వెంకాయమ్మ మధ్యలోనే అంది. "చదువు గురించి మరో సంవత్సరం ఆగచ్చు... నమ్మకాలేం చేస్తాయి. దేవుడు సరిగ్గా చూడాలిగాని. పైగా వాళ్ళిద్దరికీ మనసులుకలిసినతర్వాతో ఆగిపోయింది.

భుజంగరావుగారికి శేషుమీద గుంభనగా దాగివున్న కోపం కదిలింది. యెదురుగా వున్నట్టయితే యేం అనేవాడో, యేం చేసేవాడో ఆయనకే తెలియదు చుట్టం చూపుగా విజయవాడ వెళ్ళినవాడు, అక్కడ దుర్గతో చనువుగా ప్రవర్తించి పరిస్థితిని గుండెల మీద కుంపటిగా మార్చేడు. యిద్దరి మనుష్యులకు



సమాధానం చెప్పలేని తన అశక్తతకు తనమీదే కోపం కల్గింది.

"మనసులు కలవడం యేమో గాని రామారావు - ఉద్దేశం మీ అమ్మగారికి చెప్పాను..." అని తిరిగి సమాధానం కోసం యెదురుచూడకుండా వీధిలోకి వెళ్ళిపోయాడు, ఆయన.

వెంకాయమ్మగారికి ఆ యింటిలో మనుష్యుల్ని దహించేయాలన్నంత కోపం వచ్చింది— భుజంగరావుగారి సమాధానంతో. యెంతో ఆశతో, ధీమాతో యీ వూరు వచ్చింది. నిరాశతో వెళ్ళడమంటే మనస్కరించలేదు. కోడి కూసేవరకూ ఆవిడ పక్కమీద పడుకుని నిద్రపోకుండా యేవేవో ఆలోచిస్తూనే వుంది.

తెల్లవారగట్ల అందరూ లేచి ప్రయాణంగొడవల్లో పడ్డారు. లలితమ్మగారు అరుంధతిని చాటుగా పిల్చి యేవేవో చెప్పింది. కళ్ళు వొత్తుకుంది. దుర్గ యీ జనాన్ని చూస్తూ నిద్రబద్ధకంతో మూసుకొని వున్న శేషు గదివైపుచూసి నిట్టూర్చి రేగుతున్న ఆలోచనల్ని అదుపులో పెట్టుకుంటోంది. తులసి అనవాయితీగా దుర్గకు బొట్టుపెట్టి రవికలగుడ్డ చేతికిచ్చింది, మౌనంగానే.

బయట రిక్షావాడి పిలుపువింటూ, బొట్టుపెట్టించుకోవడం పూర్తయిన వెంటనే దుర్గ అంది... "నేనంటే నీకెందుకు కోపం, తులసీ" అని.... ఆ పైన సమాధానంకోసం యెదురు చూడకుండా వీధిలోకి వెళ్ళింది.

దుర్గ చాచి లెంపకాయకొట్టినా తులసి అంత వ్యథ చెందేది కాదేమో అలాగే బొమ్మలా చాలా సేపు వుండిపోయింది.

అటు రైల్లో కూర్చుని, వెంకా యమ్మగారూ, రామారావూ కూడా "దుర్గ పెళ్ళి చెడిపోతుందా" అని మన సులో తర్కవితర్కం చేసుకుం టూంటే, దుర్గమాత్రం... "శేషుని కళ్ళుకొందే యేమీ తేలదు" అను కుంది దృఢంగా. సరిగ్గా ఆ సమ యంలోనే కాఫీలు అమ్మేకుర్రాడు"

"అమ్మాయిగారూ కాఫీ తెమ్మం టారా" అని పదిసార్లు అడుగు తూంటే దుర్గ "శేషూ తీసుకురా అని యథాలాపంగా అనేసి, అపైన వాడు తనవైపు ఆశ్చర్యంగా చూస్తూంటే చిన్నగా నవ్వుకుని.

"యివ్వవో కాఫీ" అంది... వాడికి నిరాశ కల్గించడం యిష్టం లేక.

కాఫీ తాగి "చప్పగా వుంది, మేక పాలా" అని అడిగింది.

"కాదు, పిండిపాలు" అనేసి ఆ కుర్రాడు మరో తోటి కుర్రాణ్ణి, "శేషూ, శేషూ" అని వెనక్కి తిరిగి దుర్గని చూసి గర్వంగా ముందుకు వెళ్ళిపోయాడు.

దుర్గ చిన్నగా నవ్వుకుందంతే.

*

కేశవమూర్తికి శేషు ఫ్యాక్టరీ రోడ్డుమీద కన్పించాడు. పక్కనే తారావి, "నమస్తే" అన్నాడు.

చాలా తీవ్రంగా ఆలోచిస్తూ వెడు తున్న శేషు పక్కకు తిరిగి కేశవ మూర్తిని చూసి అమితానందం వ్యక్త పరిచాడు.

"మీరు వస్తే బాగుండునని గంట క్రితమే అనుకున్నాను."

"నేను భయపడుతూనేవచ్చాను"

"బావుంది." అని శేషు కారెక్కి "ప్రతీ చిన్నవిషయానికీ మీరు భయ పడతారు... భయపడే విషయాలే నా కెదురవుతాయి..."

"యిలా యెంతదూరం..."

"యెక్కడికీ లేదు... మీకు వేరే పనిలేకపోతే కాస్త ప్రశాంతమయిన చోటుకి తీసుకు వెళ్ళండి"

"పదండి అయితే కాకినాడ వెడదాం. మీ సంగతి కూడా చెప్పాలి" అన్నాడు కేశవమూర్తి కారు వెనక్కితిప్పి.

కేశవమూర్తి మండపేట నుంచి బదులు దేరడం వెనుక పెద్ద ఘర్షణ, ఆపైన ఆవేదనా కూడా వున్నాయి.

సుందర్రావు తండ్రి వీరభద్రం గారు పొలం అమ్మి బాకీ తీర్చిన మరునాడు సుందర్రావు విశాఖ పట్టణంనుంచి వచ్చాడు. వచ్చిన వాడు వెంటనే కేశవమూర్తి తండ్రిని బజార్లో నిలబెట్టి నానామాటలూ అన్నాడు. తిట్టాడు. కోట్లో పనిచేసే కుర్రాళ్ళు వెళ్ళి కేశవమూర్తితో చెప్పినా, అతను బయటకు రాలేక పోయాడు.

[సశేషం]



'ఈ చెవుడు నా ప్రాణం తీస్తోంది డాక్టర్ గారూ! బాగు చెయ్యటానికేమాత్రం అవుతుందంటారు?'

'ఏభై రూపాయలు.'

'ఎనభై రూపాయలే! బాబ్బాబు... తమరు దయ చూపించాలి. అరవైకి హెచ్చిచ్చుకోలేను.'

'కానియ్యండి... బేరాలాట్టమంటే నాకు పరమ అసహ్యం.'

●

'లావు తగ్గాలంటే ఏం చెయ్యాలి?' ప్రశ్న.

'సన్నబడాలి.'

●

'ప్లీడర్ గారూ! మా ఆవిడ ప్రాణం పోతోంది. రక్షించండి'

'అరెరె! ఏమయింది. ఏమిటి జబ్బు?'

'జబ్బయితే నీ దగ్గర కెందుకయ్యా? డాక్టరు దగ్గరకే వెళ్ళుండేవాణ్ణి. నేనే పొడిచేశాను కత్తితో. రక్షించమంటోంది దాన్ని కాదు నన్ను!'


●

భార్య: నేనెలాగుంటే మీకు నచ్చుతానో చెప్పండి!

భర్త: అందంగా ఉంటే.

— తెన్నేటి రామారావ్, రూర్కెలా - 1

ఆఫీసరూ-
తెలివ్వాడా?



ఫైళ్ళలో దూర్చిన తలయెత్తి
పూ్యను నర్సయ్యవైపు క్వొశ్చెన్ మార్కు ముఖంతో చూసేను. నాబోటివాళ్ళను ఎంతోమందిని చూసివున్న నర్సయ్య నా ముఖంలో ఫీలింగ్స్ పసిగట్టి అన్నాడు 'ఏమో నండి... నాకదంతా తెల్దు... ఆయన చేతిలో ఏదో కాగితం మాత్రం వుంది.' నే నులిక్కిపడ్డాను. నిన్న నే నర్సయ్య నా 'లీవ్ అప్లికేషన్' అయ్యగారిదగ్గరికి చేర్చివుంటాడు. కుర్చీ వెనక్కితోసి నేను ముందుకు నడిచేను. అన్నితలలు ఫైళ్ళలోంచి బయటికివచ్చేయి. కళ్ళజోళ్ళ లోంచి చూసేవి, మామూలువి వెరసి అందరి కళ్ళు నా మీదే వున్నాయి. పైలట్ లా నర్సయ్య ముందు వెళ్తుంటే కాలర్ సర్దుకుంటూ ఆఫీసర్ గదివైపు నడిచేను.

ఆయన ఏదో కాగితం తిరగేస్తు న్నట్లున్నారు. నా రాక గమనించ లేదు. నేను వచ్చిన సూచనగా సన్నగా దగ్గేను. ప్రక్కగా టైపు మిషన్ మీద నాట్యంచేస్తున్న స్టెనో మంజుల వేళ్ళు ఆగిపోయాయిగాని, 'స్ట్రిక్టు' అని పేరు తెచ్చుకున్న ఆఫీసర్ నరసింహమూర్తిగారి చూపులు మాత్రం కాగితానికి పైకి క్రిందకు గాని పైకిగాని జరగలేదు. ఇక దగ్గి లాభంలేదని 'పిలిచారట గా!' అన్నాను. ఎన్నడూ లేనిది ఏమిటబ్బా! నా మనసు యిలా అలలపై తేలిపో తున్నది? అందులో ఆఫీసర్ ముందు అంత ధైర్యంగా... ఒహ్!

ఆయన చూస్తున్నది ఆపి 'కూర్చో' అన్నారు.

వెంటనే కూర్చోవటం గుమాస్తా లకు రివాజు కాదుగాబట్టి నిల్చొనే 'చెప్పండి' అన్నాను

'ఈ లీవ్ లెటర్ నీదేనా?'

'ఇటివ్వండి. చూసి చెబుతాను' అని తీసుకున్నాను ఆయన చేతిలో కాగితం.

నా కళ్ళు ఆయన కళ్ళల్లో కన్పడ్డ ఆశ్చర్యం 'కాచ్' చేయకపోలేదు.

చూసి నిర్లక్ష్యంగా టేబుల్ మీద పడేస్తూ 'క్రింద నా సంతకం, బ్లాక్ లెటర్సులో నా పేరూ ఉన్నాయి గదండి' అన్నాను

ఆయన భ్రుకుటి ముడుచుకుం టున్నకొద్దీ నాకు ఉత్సాహం ఎక్కు వయింది. ఇవాళ యిక భయపడ దలుచుకోలేదు. తాడో పేడో తేల్చుకోవాలి కుంటిసాకులు చెప్పి 'లీవ్' గ్రాంటుచేయకపోవటం ఆయన అలవాటు. నాకు గుర్తున్నంత వరకు, ఎవరికీ సణగకుండా, ఆఫీసు భాషలో చెప్పాలంటే 'ఎడవకుండా' ఎప్పుడూ ఒక్క 'కాజువల్ లీవ్' కూడ శాంక్షన్ చేసిన పాపాన పోలేదు

'ఇప్పుడు ఈ లీవ్ ఎందుకు?'

అన్నారని విచారించి వుంటాడు. అదిగాక నా జవాబునేని నాలిక

సగం కోరికేనుకుని ఉంటారు... "అదీ దానిలోనే వుందండి.. చూడండి" అన్నాను. ఆయన బిత్తరపోయినట్లు కనపడ్డారు ఎవరూ ఆయనకు ఇలా సమాధానం చెప్పి వుండరు

కళ్ళజోడులోంచి లీవ్ లెటర్ చూస్తూ అన్నాడు

"పెళ్ళా! నీ కా?"

పెళ్ళి నాకు నిషిద్ధమయినట్లు నేను పెళ్ళికి తగనూ అన్నట్లు చెప్పాడు. నాకు మండిపోయింది.

"ఓరి! ఓయీ నరసింహమూర్తీ!" ప్రతిలీవు భయంకరా! నీ బోడి హుమ్మామర్ చాలించు" అని గద్దిద్దామను కున్నాను గాని వేళగానివేళ పోడి గాదు యని ఊరుకొని,

"నునురేనండి" అని ప్రకాశముగా అన్నాను.

పైపుమిషన్ముందు మంజాల ముసి ముసి నవ్వులమీద జేబు రుమాలు కప్పేసింది

"ఏఁడు సుబ్బారావ్! నీవు యి తరుముదు లీవ్ ఎప్పుడు తీసు కున్నావ్?"

నేనేందు, మన ఆఫీసులో ఎవ రయినా అని మనసులో అనుకొని పైకి మాత్రం "మీరు యీ ఊరు రాకముందండి" అన్నాను కసిగా.

"అంటే ఒక సంవత్సరం అయిం దన్నమాట" అన్నాడు నాపట్టు పట్టి చుకోండా.

"ఏదో తమదయవల్ల..." గరళం బయటకు వస్తున్నది.

ఎప్పుడు లీవు అడిగినా యిచ్చిన పాపాన పోలేదు. అనవసరంగా పెళ్ళి రెండుసార్లు వాయిదా వేసుకో వసి వచ్చింది. అందుకనే కసి అంతా చూపెడుతూ ఆ మాట అన్నాను

కళ్ళజోడు కింద పెదాలు నవ్వేయి జేబులోంచి పెన్ దీస్తూ అన్నారు. "ఇంకెంత లీవుంది?" "ఎంతుంటె ఏంలేగురూ! నీవిచ్చేదా చచ్చేదా!" అని మనసులో అనుకుని "ఓ నెలరోజుల పైమాటే" అన్నాను.

"పొడిగించవుకదా?"

నాలో ఆశలు చిగురించబోతు న్నాయి. వెంటనే అన్నాను 'మీ మీద ఒట్టు.'

"పెళ్ళి ఎన్నిరోజులు జరుగుతుం దంటావ్?"

ఆ గొడవలన్నీ నీకెందుకు? అని స్వగతంలో అనుకుని 'బహుశః ఒకటో... రెండో... మూడో... నాలుగో అయిదో..' తర్వాత పొడటం నాకే బాగనిపించలేదు.

"అవునా! మహా అయితే వారం వేసుకో. అవునా? నీవే ఒప్పుకుంటు న్నావా?"

నరసింహమూర్తిగారు ఈ సంభాషణ ఎక్కడకు తీసుకుళ్తాడో తెలియటంలేదు యీమారుకూడ

లీవు ఎగనామం పెట్టే సూచనలే కనపడుతున్నాయి.

'వాట్ సుబ్బారావ్! మాట్లా తవ్వ? 'చిన్న సైజు అరువులాటి ఆఫీ సర్‌గారి మాటకు యీ లి క ులోకి వచ్చేను.

'అంతేగదండి. యీకాలం ఒక రోజు పెళ్ళిళ్ళే గగనం.. అటువం టప్పుడు అయిదురోజులంటే కష్టమే కదండి' అని లౌ క్యమాడేను.

'అవునా మరి! నీవు నెలరోజులు సెలవుపెట్టావా! నిజ గా నెల అవ సరమంటావా! ఓ వారం రో జు లు చాలదూ! వ స్చే ది ఇనస్పెక్షన్ పీరియడ్... నీలా సిన్సియర్‌గా చేసేది ఎంతమంది చెప్పు! నీవు నె రోజులు పెడితే...!'

బహుశః ఆయన సభ్యతకోసం గుండెలు బాదుకోలేదుగాని అంత మాటలన్నాడు. 'బాబా'కు పడేది లేదు నరసింహామూర్తి యి వా ళ అనుకున్నాను.

నాకు చిర్రెత్తుకొచ్చింది. సెలవు అడిగితే యివ్వడు. పైగా ఉపన్యా సాలిస్తాడూ! నేనేం స ర దా గా సెలవుపెట్టి సినిమాకు వెళ్తున్నానా? లేకపోతే క్రికెట్ మ్యాచ్‌కు వెళ్తు న్నానా? నా పెళ్ళికి... నా స్వంత పెళ్ళికి వెళ్తుంటే కాదంటాడా? ఈ శిక్షకు నేరమేమిటి? సహింతునా? నే సహింతునా? అని పొడుకుని పైకి ఏం మాట్లాడలేను.

ఆయనే ఉపన్యాసం కంటిన్యూ చేస్తూ అన్నాడు.

'చూడు సుబ్బారావ్! నీకున్న సెలవుల న్ని ఇ ప్పుడే వాడేసుకుంటే ము దు ముందు ఎంత నష్టమో నీకెలా తెలుస్తుంది? అనుభవం ఉండాలోయ్! ఓ వారం రోజులకు... మరే అను కు శాంక్షన్ చేస్తాను. అదీ చె ద పోతున్నా, పె ళ్ళి అంటు న్నావు గ బట్టి .'

నాలో స నం నశించిపోయింది. ఇంతసేపు అడిగి యిదా నీవు చేసే నిర్వాకం ఉగం ఉపారు చచ్చి పోయింది ంజులవేవు, మూసేను. నేనేం చెబుతాంచా అ తెవుమిషను మీద నేళ్ళు చెస్తున్న న త్యం ఆగి పోయింది.

'ఒరేయ్... పి చ్చి వె ధ వా! లొ గకు గ క లొంగకు. ఇప్పటి దాక ధైర్యంగా 'రెక్ లెస్'గా జవాబు చెప్పి యింత మెత్తబడు తున్నావా, చిట్టి త ద్రి దబాయించు ఇది నీ పెళ్ళి... నీ పెళ్ళి సుబ్బారావ్!' అన్ని వైపులనుంచి సినిమాలోలా వేయిగొంతులు అ రు స్తు న్నా యి. టేబుల్ మీద ఫోను, ఆఫీసర్ కాలింగ్ బెల్, మంజుల హోల్డా లైవు అన్ని 'లీవ్!... లీవ్!' అని అరుస్తున్నట్లనిపించింది. వా టి ని అదుపులో పెట్టాలని గట్టిగా అరిచేను '... ఆగండి! అసలు అన్నా క నా గొంతు నాకే గట్టిగా గంభీరంగా

వినిపించింది. అయన జేబురుమా లుతో తుడుస్తున్న కళ్ళజోడు క్రింద పేబులు మీదపడింది. నా వైపు వింతగా చూస్తున్నాడా యన. మంజులకళ్ళు పెద్దవయ్యాయి. చేతులు గుండెల మీదకు వెళ్ళేయి. రెండు చేతులూ పేంటు జేబుల్లో పెట్టుకుని గొంతు సవరించుకున్నాను. మంజుల వైపొకసారి చూసి ఆయనవైపు తిరి గేను.



'చూశారండీ. నరసింహమూర్తి గారూ! నే చెప్పేది జాగ్రత్తగా వినండి...

'ఇది నా వ్యక్తిగత సమస్య .. నా పెళ్ళి .. విన్నారా? ఈ పెళ్ళి నాది. నే నడిగింది, నా పెళ్ళికి లీవు మీరు యిచ్చేదేమిటండీ ఆక్షేపణ లేదెందులో. నేను నెలరోజులు అప్లై చేసేను. మీరు గ్రాంటు చేయాల్సిందే. అసలు గ్రాంటు చేయననటానికి మీ రెవరు? ఈ లీవు మా కష్టార్జితం మా ప్రివిలేజ్... మా హక్కు... మీరింతమంది లీవు కావాలో మొర్రో అంటే "యివ్వనో" అంటారూ జ్వరం వచ్చిందంటే ధర్మామీటరుకు పట్టుకువెళ్ళి చూస్తారూ! తలనొప్పి అంటే స్వంత ఖర్చుతో యాస్ప్రో కొనిస్తారూ? సత్యనారాయణ వ్రతం చేసుకోవాలంటే అఫీసునుంచి వెళ్ళి చేసుకూ గూడదూ - అంటారూ? ఇంతమందిని కష్టపెట్టి మీరేం బావు కొంటారు? పెద్దవారుకద మీకిదేం పాడు బుద్ధి... ఎవరి సంగతి నా కెందుకుగాని నాకు శాంక్షన్ చేయా ల్సిందే! చేయనంటారూ... మీ ఖర్మ యిదిగో టిక్కెట్టుకూడ రిజర్వు చేయించాను... యిక మీ యిష్టం జాగ్రత్తగా ఆలోచించి మీకెలా వీల యితే అలా చేయండి' కాలేజి డిబేట్లలో పాల్గొన్న అనుభవం అక్క రకు వచ్చింది. "మెల్లగానయ్యా!" అని అయన అంటున్నా వినిపించుకో

కుండా ఆవేశంగా చెప్పుకు పోతున్న వాడిని ఆగి జేబులో రుమాలు తీసి ముఖం తుడుచుకుంటుంటే ఎదురుగా టేబుల్ మీద ఏదో తపీమని పడ్డట్లు శబ్దం అయింది. ఏమిటా అని చూసేసరికి నాకు మతిపోయినంత పనైంది, సరసి హాస్యూర్తి తల టేబుల్ మీద ఉం~, మిగతాభాగం కుర్చీలోనే వుంచి. మంజుల నావైపు సగర్వంగా చూసేను. ఆమె కళ్ళలో 'అప్రీసియెషన్' తొంగి చూస్తున్నది.

ఒక నిముషం ఆగి ఆయనే లేచారు. లేస్తూనే 'సుబ్రావ్! అబ్బ... అబ్బ. ఏం అర్గుమ్యెంటోయ్! డ్రాఫ్టులో యిలాగే వ్రాసే వంటే ప్రమోషన్ తప్పదనుకో... అబ్బ... అబ్బ..'

ఆశ ఎక్కువయింది. గ్రాటు అయినంత సంబరం వేసింది. అభినందనలు 'ఎక్నాలెడ్జ్' చేస్తున్న సూచనగా పెదవులు చెవులదాక తీసుకు వెళ్ళే ప్రయత్నంలో ఉన్నాను. కాని ఆయన ఆ తరువాత అన్నమాటలు విని మళ్ళీ మొదటికొచ్చాడురా భగవంతుడా' అనిపించింది.

'సరే యింతవరకు వచ్చాము కాబట్టి చెబుతున్నాను. నీకు వారం కన్న ఎక్కువ శాంక్షన్ చేయను. ఏం చేస్తావో... పెళ్లి చేసుకునే వస్తావో... సరదాగాయిక్కడే గడిపేస్తావో యిక నీ యిష్టం!'

'ఎందుకు చేయరు?'

'చేయనంతే! నా యిష్టం.'

'మీ యిష్టమేమిటి బోడిష్టం. అసలు చేయననటానికి మీరెవరు!'

'ఈ ఆఫీసుకు హెడ్డును.'

నాకిక ఏం జవాబు చెప్పాలో తెలియలేదు. ఎలాగో ది~ం. అంతు తేల్చాల్సిందే.

'... నా సరే మీరు శాంక్షన్ చేయాల్సిందే!'

'... మ్యను'

'చేయాలి.' గట్టిగా అరిచేసేను.

ఆయన ఒక నిముషం ఆగి అన్నారు.

'అనవసరంగా గొ~తు చించుకోకు. వచ్చే యియర్ ఎండింగ్. తెలుసుగా మీ కాన్ఫిడెన్షియల్ రిపోర్టులు పం~పాలని.'

నన్ను బెదిరిస్తాడా! నాకు మా భాషలో చెప్పాలంటే తిక్కరేగింది. 'నీ యిష్టం వచ్చినట్లు చేసుకోపో! ఇదిగో టిక్కెట్టుకూడ తెచ్చుకున్నాను తెలిసిందా!' బిగ్గరగా అరిచేను.

*

ఇంకేమి చేసేవాడినో తెలియదు. ఎందుకంటే మాంచి సీక్వెన్సులో రీలు కట్టయినట్లు బంగారంలాటి కల పాడ్చేశాడు కొలీగ్ రామ్మూర్తి.

'ఏమిటోయ్! భగవాన్లూ. నిద్రపోవటమే కాకుండా సెలవు... వెళ్తున్నాను... టిక్కెట్టు అంటూ కలవరిస్తున్నావ్! ఆఫీసర్ కలలో కనపడాదేవిటి?' అని తట్టి లేపు

తున్నాడు రామ్మూర్తి, నేను మళ్ళీ వార్త పత్రికలో పడేసరికి.

వాడికి జవాబు చెబుదామని నోరు తెరిచానో లేదో ప్యూను నర్సయ్య వచ్చి అయ్యగారు పిలుస్తున్నారని చెప్పేడు. తెరిచిన నోరు యిస్తా తెరుచుకుని అతని వెనుక బయలుదేరాను. 'రాజు వెడలె...' పాడుకుంటూ.

స్వింగుడోర్సు తెరుచుకుని లోపలికి వెళ్ళేను అయన నా లీవు కాగితమే గాబోలు చూస్తున్నాడు నాకు వచ్చిన కలే ఆయనకు వస్తే నేం అయ్యేటట్లు?

ఏం ఉపోద్ఘాతం లేకుండానే 'ఏమోయ్ సుబ్బారావు! పెళ్ళికి లీవు గావాలా? కంగ్రాచ్యులేషన్స్. పదిహేను రోజులకు చేస్తానోయ్. కాగానే వచ్చేయ్!' అన్నారు.

ఏమనాలో నా కర్థం కాలేదు. నేనే నయమనిపించింది. అంజనేయులు పెళ్ళికి వెళ్తాను లీవిమ్మంటే మూడ్రోజులు గ్రాంటు చేసేడు. పాపం! పారాణి ఆరకముందే ఫైళ్ళ మధ్య చిక్కుకున్నాడు. పదిహేను రోజులు చేయటం నా అదృష్టం.

ఇక బేరం చేయటం కూడ మంచిది గాదు.

'ఇంతకు మావగారి పేరేమన్నావ్ ?'

'నేనేమి అనలేదే ?' అనబోయి ఎదటి మనిషి రామ్మూర్తిగాదు నరసింహామూర్తిగారని గుర్తొచ్చి 'తెలీదండి' అన్నాను.

ఆయనకు షాక్ కొట్టినట్లయింది. కళ్ళజోడు తీసి కళ్ళు ఆశ్చర్యంగా చూసేయి.

'అదేమిటోయ్? అమ్మాయినన్నా చూసేవా ?'

'అయ్యా నరసింహామూర్తిగారూ! ఆ అమ్మాయి పేరు నా తెలియక ముందే విశాఖపట్నంలో మా అన్నయ్య మూడేళ్ళు. వాళ్ళ నాన్న గారూ వాళ్ళు ఎక్కడో మంచి ఉద్యోగంలో ఉన్నారట నేను ఆయన్ని చూడ్లేదు. నన్ను ఆయన చూడ్లేదు. మా యింటిలో నూ అంతే. అమ్మాయికి అబ్బాయి ... అబ్బాయికి అమ్మాయి నచ్చాక ... ఈ గొడవలన్నీ ఎందుకు? అని మా అన్నయ్యే యీ పెళ్ళికి కారకుడు. అయ్యా! అదీ కథ' అన్నాను.

'మీ అన్నయ్య పేరేమిటి ?'

చెప్పేను.

'అమ్మాయి పేరేమి టన్నావ్ ?'

పెద్దవాడు, తండ్రి లాటివాడు పేరడుగుతుంటే సిగ్గేసింది. పేరు కూడ చెప్పేను మనసులో శుభలేఖ పంపుతాన్లేవోయ్, భగవాన్లూ అనుకుంటూ.


నేను సిగ్గుపడటం చూసేనేమో ఆయన సన్నగా నవ్వేరు. ఆయన పనిలో ఆయన మునిగిపోయారు. చెప్పేసి బయటపడ్డాను స్వింగు డోర్లు నా వెనుక శబ్దం చేస్తుండగా.

సెలవు గ్రాంటు అయినందుకు అందరికీ 'శాంతి' చేయించేక యింకా స్త ఆశ్చర్యకరమయిన విషయం తెలిసింది. నాకు లీవు అడిగినంత వరకు అంటే 30– అక్షరాల ముప్ఫయిరోజులకు గ్రాంటుఅయింది. అంతా కలిసి 'మాస్'గా స్ప్రహ కోల్పోయి మేలుకున్నాము. 'బాను నీ మీద కుట్ర పన్నుతున్నా డ్రోయ్! నాయనోయ్!' అని అంతా నాకు చెప్తున్న నాకు మాత్రం నరసింహామూర్తిగారికి మతి మాత్రం ఖాయంగా పోయిందనిపించింది.

కాని నా తప్పేదు తెలియదు. పెళ్ళిలో పీటలమీద ఆయన్ని మావగారి స్థానంలో చూసి మతి పోగొట్టుకోవాల్సింది నేనేనని!

●●●

ఛద్మవేషి



ఎం. రామకోటి

శ్రావ్యంగా మంగళవాద్యాలు విన వస్తున్నాయి. సౌనాయి సొగసులు తీరి, గమకాలుపోయి తీగలు సాగుతోంది. మృదంగం వుండుండి గుంభనంగా లయబద్ధంగా హుంకరిస్తోంది. దివిటీలు, గేస్ లైట్లూ బారులు తీరేయి. ధగధగలాడే బంగారు కొమ్ములతో, ఘల్లు ఘల్లు మంటూ కామధేనువులు మువ్వల రవంతో తరలిపోతున్నాయి. ఆ అడుగు జాడల్లో స్వరం తప్పకుండా, గుక్క పట్టి, వేదపనస వల్లిస్తూ బ్రహ్మచారులు కదలిపోతున్నారు. సంస్థానాలలో వకాల్తాలూ, వైద్యాలూ, వుద్యోగాలూ చేసి సేకరించిన శాలువలు, పట్టు ధోవతులు ధరించి పురప్రముఖులు పోటీలు పడుతూ వెండి పల్లకిని మోసుకొస్తున్నారు. అందులో ముగ్గిన గుమ్మడిపండులా కూర్చున్నారు స్వామివారు. మేలిమితీగలో బిగించిన సులోచనాల్లోంచి పురలక్ష్మిని తిలకిస్తున్నారు. నవరత్నాలు పొదిగిన పసిడి కిరీటంతో, భుజాల

కూడ అని మోకాళ్ళవరకూ జారిన జలతారు మఖ్మల్ నీలాంబరంలో, రత్నమాలలతో, తా ర హా రా ల తో కూడ ముచ్చటగా వు న్నా రు. బ్రహ్మదిద్దిన వేదత్రయంలా నొసట విభూతి రేఖలు వెన్నెల్లా బాటలై వెలిగి పోతున్నాయి. మహాదేవుడి మూడో కన్నులా మధ్యని కుంకుమ బొట్టు భ గ్గు న మండిపోతోంది. జీవించిన వు త్స వ విగ్రహంలా వున్నారు స్వామి. స్వర్గంలో చార్జి పుచ్చుకోడానికి వెళ్ళిన న హు ష చ క్ర వ ర్తి లా వూరేగుతున్నారు ఆయన మూర్తీభవించిన అద్వైతం. ప్రముఖుల కోరిక కాదనలేక ప్రజ లను పునీతం చెయ్యడానికి పట్నానికి వేంచేసిన మహానుభావులు. ఆయన పాదధూళి సోకి రాళ్ళూ రప్పలూ చలించి నవధాన్యాలు గుమ్మరిస్తాయి. ఆయన నిలచిన చోటు దే వ ళ ం. ఆయనబాట అమరావతికి రహదారి. యాదాలాపంగా షికారు కొచ్చిన దేవు డాయన.

మరునాడు ఊరవతల బహిరంగ స్థలంలో స్వామి ప్రసంగం. ఉప నిషత్సారం చవిచూపిస్తారు. అద్వైత వచనామృతం వచనించి వంచి పెడ తారు. పట్టణం వుప్పెనలా వుబికి పోయింది. తండోప తండాలుగా విరగబడి పోయింది. రంగులతో, రంగారు బంగారు రంగవల్లికలతో వేదిక మెరసి పోతోంది. వేద వంది తుల కలరవాలతో, కమనీయ గాత్రా లతో గింగురుమంటోంది.

"స్వామివారు విడిది నుం డి బయల్దేరేరు ... వచ్చేస్తున్నారు ... దయచేసి నిశ్శబ్దంగా వుండమని ప్రార్థన. దేవు స్వామివారు తరలి వెళ్తారు ... యీ నా డు ... యీ అమూల్య అవకాశం లభించినందుకు మన మెంతో అదృష్టవంతులం ... స్వామివారికి పాదపూజ విడిదిలో చేయవచ్చు. వెయ్యిన్నూట పదార్లు కట్నం ... స్వామి వారిని భిక్షకి ఆహ్వా నించ దల్చుకుంటే ... అ ధ మ ం అయిదు వందలకి తక్కువ కాకుండా సమర్పించాలి. స్వామివారికి వ్యక్తి గతంగా వ్యవహరించడానికి సావ కాశం వుం డ దు ... వివరాలకు కార్యాచరణ సమితి కార్యకర్తను కలవండి" అంటూ ఒక కార్యకర్త మైకు పీక పిసికేస్తూ, భక్తులు నిర్వ ర్తించవలసిన విధులను పూస గుచ్చి నట్టు సభికుల నుద్దేశించి చెప్పుకు పోతున్నాడు.

"చవకే"

"ఏట్రా"

"బిచ్చ... సోవులోరి బి చ్చ ఏడాదిగేసం"

"ఉష్" అన్నారెవరో తగుమను షులు.

అంతటితో అభిప్రాయాలు మూగ బోయేయి.

కారు ఆగింది. స్వామి దిగేరు.

"శ్రీమత్పరమహంస, పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ అభినవానంద సరస్వతీ స్వాములవారూ... స్వాములవారూ... బహుపరాక్, బహుపరాక్... నిశ్శబ్దం, నిశ్శబ్దం" అంటూ వెండిదుడ్డు తాడించి, ఉచ్చైశ్రవంలో జనబాహుళ్యాన్ని హెచ్చరించేడు స్వామివారి శిష్యపరమాణువొకడు.

పాదుకలు విడిచి ఎర్రతివాసీ మీద కాలుమోపి వేదికమీద నిలుచున్నారు స్వామి. చూపులో చురుకుదనం; ముఖవర్చస్సు సభికుల్ని ముగ్ధుల్ని చేసేయి. చిరునవ్వుతో పలకరించేరాయన. దిగ్భ్రాంతి చెందేరు. ప్రజలు చేతులెత్తి నమస్కరించేరు శిరఃకంపనంతోనే నమస్కారాల్ని స్వీకరించేరా పరివ్రాజకాచార్యులు. గత రోజు వూరేగింపులో అలంకారాలకు స్వస్తి చెప్పేరు. కాషాయాంబరం, రుద్రాక్షలు, సులోచనాలు, నిరాడంబరంగా స్వామి కూర్చున్నారు. సభికులు నిలబడుతున్నారు. వేదఘోషతో సభ ప్రారంభమైంది. పురుషసూక్తం చదువుతున్నారు గ్రామ పురోహితులు. అవి శృతులు వినలేక చెవులు మూసుకున్నారు స్వామి చాలు చాలన్నట్టు చేతులూపి వారించేరు. అంతటి శబ్దపరీక్షాలు, తీవ్రస్వరాలు ఎప్పుడూ వినలేదులా వుంది మైకు, బెదురుగొడ్డులా తిరగబడింది, అల్లరిచేసింది. అయినా వారేమీ పట్టించుకోలేదు. స్వామివేపు తిరిగి చూడలేదు. సాంతం చదువుకుపోయేరు.

లాంఛనప్రసంగాలు ముగిసేయి స్వామి వచనామృతంకోసం తహతహ లాడుతున్నారు సభికులు. ఆయన యే భాషలో ప్రసంగిస్తారో యెవరికీ తెలియదు. సంస్కృతపండితులూ, ఉభయభాషా ప్రవీణులూ, ఇంగ్లీషూ తెలుగూ అనర్గళంగా మాట్లాడగలిగే వక్తలూ యెవరి

● ఒకాయన అనర్గళంగా ఉపన్యాసమిస్తున్నాడు మరో పెద్ద మనిషికి.

"ఈ రోజుల్లో ఎక్కడ చూసినా–లంచగొండితనం, కరువులూ, అవినీతీ, అల్లర్లూ, లాకౌట్లూ, నిరాహారదీక్షలూ... ఇంకా ఇంకా" తడుముకోసాగాడు.

ఓపిగ్గా వింటోన్న ఆ రెండో ఆసామీ అందించాడు—"అతివాగుడూ...."

మట్టుకు వారు తమ తమ వాక్శుద్ధి ప్రదర్శించే అవకాశంకోసం వేదిక మీద పుబలాటు పడుతున్నారు. కాషాయాంబరం భుజాల మీద చుట్టబెట్టుకుంటూ, సులోచనాలు సరి చేసుకున్నారు స్వామి. ఇసకవేస్తే రాలని సభలో సూదిజారితే కంగు మంటోంది. స్వామి మెడలో రుద్రాక్షల సందడి, దుశ్శాలువగరగరలు వినబడుతున్నాయి. గొంతు సవరించుకుని మైక్‌ని ముందుకు లాక్కున్నారు స్వామి.

"మీ అందరికీ నా ఆశీర్వచనం. సంసార తాపత్రయంలో మానసిక అశాంతులకు-లోనైన నరాల వత్తిడి తట్టుకోలేక సతమతమయ్యే జీవకోటికి తాపోపశమనం కలిగించడమే మతానికి ప్రయోజనం" అని తెలుగులో ప్రారంభించారు.

వేదికమీద వుగ్గబట్టి కూర్చున్న బహుభాషావేత్తలు హతాశులై మొహాలు వేలేసేరు. స్వామి తెలుగు పలుకులు సభికుల్ని మందమారుతంలా స్పృశించాయి. మోకాళ్ళ మీద కూర్చున్నవారు మఠాలు వేసుకుని స్థిమితపడ్డారు.
"స్వామి పూర్వాశ్రమంలో ఆంధ్రులు" అన్నారెవరో వేదికమీద భక్తులు, అభిమానం పట్టలేక.

గతాన్ని గుర్తు తెచ్చినందుకు ఎర్రగా చూసేరు స్వామి. మంటలో పడ్డ కాగితాల్లాగ చుట్టుకుపోయి సిగ్గుతో ముడుచుకుపోయేరా భక్తులు. వేదిక బిక్కచచ్చిపోయింది. మళ్ళీ సభికుల నుద్దేశించి ప్రారంభించేరాయన "మాది అద్వైత సాంప్రదాయం... చిత్తశాంతికీ, ఆనందానుభూతికీ అనేక మార్గం, ఒక సోపానం... ఒక మెట్టు ... ఆనందం కోసమే యీ ప్రయాసంతా ... అదేనండీ బ్రహ్మానందం" అని యింతే నన్నట్టు పసిపాపలా బోసినవ్వు నవ్వేరు.

ఏదో అర్థమైపోయినట్టు ఒకరి మొహాలొకరు చూసుకున్నారు సభలో. ఊపిరి బిగపెట్టి స్వామివేపు తిరిగిపోయేరు.

"అంతేనండీ... మీ వూరికి పొలిమేర చూడండి ... సముద్రం ... అంటే ఏమిటి? అది అనంత జలరాశేనా?... అంతేనా?... కాదు.. అన్ని నదులూ కలిసే, అంతమయ్యే, లీనమయ్యే జలాశయం అది ... నిధి... పెన్నిధి... ఏదార్లు తొక్కినా ఏరన్నీ ఆఖరుకు అక్కడికి చేరవలసినవే... అంతేనండీ యీ మతాలన్నీ. చూడండి ఆ సముద్రం ఒడ్డునే ఒక కొండవుంది ... దానిమీద దేవుడున్నాడు... పున్నమినాడు వెన్నెలలో మునిసిపోయే సముద్రుడు పాలకడలిలా పొంగిపోయి ... నురుగలుతేరి... తుంపరలతో అభిషేకిస్తున్నాడు" అని ఆగేరుస్వామి.
ఏ కొండ? ఏ కొండ? అని కళ్ళ

తోనే ప్రశ్నించుకున్నారు సభికులు. అవి స్వామిని కూడా నిలదీసేయి.

'ఆఁ ఆఁ ... అదే ... సముద్రం నుండి ఓడలు వెళ్ళే వువ్పు తేరు ఒడ్డునే వుందే ... అదే... ఆ కొండే' అన్నారు స్వామి.

'ఓస్ అదేనా!' అనుకుని దిస్స బోయేరు సభికులు.

'వెంకట రమణమూర్తి కోవెల కొండ' అన్నాడొక సభికుడు.

'అదొక్కటే కాదు ... కన్నె మేరమ్మకొండ, దర్గాకొండ—అన్నీ కలిపి' అన్నారు స్వామి.

'అం మూడూ మూడు కొండలు'

'ఆ మూడూ మొకటు ఒకటే కొండ. చర్చి, దర్గ, కోవెల, ఆకొండ మీదే మూడుచోట్ల నిర్మించేరు మనుషులు. ఓడరేవుకి అడ్డుదారికి అడ్డుగా వుందని మనుషులే ఆ కొండని మూడుచోట్ల దొలిచి రహదార్లు వేసుకున్నారు'

'అవునవును'

'ఆ దారులన్నీ సముద్రానికే రహదారులు. కాని మూడు దేవాలయాలూ మూడు కొండలమీదకి చెల్లాచెదురై పోయేయి. ఈ కొండ మీద మనిషి ఆ కొండమీద వాడితో చేతులు కలపలేడు. అగాధమైన లోయలు మృత్యుద్వారాల్లాగ అగుపించి బెదిరిస్తాయి' అన్నారుస్వామి.

'అంటే?'

దేవుడు ఒక కొండను సృష్టించేడు. దాన్ని మనిషి మూడు ముక్కలు చేసేడు. తవ్వి రహదార్లు వెయ్యడానికి వచ్చిన మనిషినీ, చేతిలో గుణపం, గడ్డపారనీ చూసి కొలువున్న దేవుడు కంగారు పడ్డాడు. ఎందుకేనా మంచిదని ముసుగేసుకుని పలాయనం చిత్తగించి వూళ్ళోకి పరుగులెత్తేడు ... వేషాలు మార్చుకుని మనుషుల్లో కలిసి పోయేడు' అని బంగారు తాపడం చేసిన పాదుంకాయ అరచేతిలో విదిలించి చిన్న నశ్యం పట్టు పట్టేరు స్వామి.

ఆయనతర్కం సభికుల్ని నిరుత్తరుల్ని చేసింది. అరచేయి దుల్పుకుంటూ మునివేళ్ళతో సున్నితంగా ముక్కుతుడుచుకుని ప్రసంగం సాగించేరు.

'దేవుడు పరారైపోయాడు... దేవాలయాలు మిగిలేయి... ఇదండీ ప్రస్తుతం మతాలపరిస్థితి... దేశానికో గాలీ, నీరూ, పేరూ వున్నట్టే అభిమతంకూడా వుంటుంది. దాన్నిబట్టే దృక్పథాలు మారుతూ వుంటాయి. ఎవరిది వారికి సహజంగా వుంటుంది. సహజమైన తోవలే ఒక దరికి చేరుస్తాయి... మనకి మన దారి సహజంగా, సుఖకరంగా వుంటుంది.'


'ఏది మనదారి!' సభలోంచి ప్రశ్న.

'వస్తున్నా... యీ దార్లన్నీ దేవుణ్ణి వెదికే వేనండీ...

ఆయన పరార్త్రి పోయేడని చెప్పేను జ్ఞాపకం వుందా!... కనబడకపో నే, అసలు దేవుడనే వాడున్నాడా లేడా అన్న సందేహంలో పడ్డాను. అక్కడే నుండీ యీ మతాలూ, వాదాలూ అంకురించేయి' స్వామి చిన్న నవ్వు నవ్వేరు.

ఆ సంభ్రమాశ్చర్యంలో సభ మూర్ఛపోయింది.

'ఈ సృష్టి చూసి విస్తుపోయిన వాళ్ళున్నారు. నిశితంగా విమర్శించి పరిశీలించినవారూ వున్నారు. విస్తుపోయి తన్మయత్వంలో కలవరించి గానంచేసేరు కవులు... ఆ కలవరింతలే ఋక్కులు... విమర్శతో పరిశీలించినవారు శాస్త్రజ్ఞులు.. వారి శాస్త్రీయ దృక్పధమే భౌతిక వాదాలు కంటికి కనుపించే పంచభూతాల ప్రపంచమే ప్రమాణంగా తీసుకున్నారు. ఈ చరాచర ప్రపంచం పరమాణువుల స్థూల, సూక్ష్మ రూపాలని అని సిద్ధాంతీకరించారు. ఆ పరమాణువుల సంయోగ వియోగములవల్లనే యీ సృష్టి జరిగిందట. అన్నిటికీ మూల కారణం పరమాణువులేనట అలా సంయోగ వియోగాలు చెందడం వస్తు స్వభావమంట... వాటి సహజ ధర్మం అవి నిర్వర్తిస్తున్నాయట. అదిలో యీ వాదాన్ని కణాదుడనే ఆయన లేవదీసేడు ఆరంభవాదం అంటారు. షడ్దర్శనాలలో దీనిని 'న్యాయ' వాదం అంటారు తరవాత తరంలో కపిలుడనే ఆయన యీ వాదాన్ని విమర్శించేడు. ఆయన ప్రకారం సృష్టి మూల కారణాలు రెండే రెండన్నాడు. అవి ప్రకృతి, పురుషుడు. ప్రకృతి నిత్యం మారిపోతూ వుంటుంది... పురుషుడు కలాటివి రాలేవీ లేవట... మొత్తంమీద యీ యిరువురు శాస్త్రవేత్తలూ పరమాణువులే సృష్టికి మూలకారణం అన్నారు... సుపరమాణువులతో సంయోగం చెందితే జీవోద్భవం జరుగుతుందట ప్రాణం స్పందిస్తుందట... ఈ వాదాన్నే 'సాంఖ్యం' అన్నారు... గాని యీ యిరువురు మహాత్ములూ పరమాణువులెందుకలా ప్రవర్తిస్తున్నాయో వాటి సంచలనానికి మూల కారణమేది అన్న విషయమే ఆలోచించలేదు... తరవాత తరాలలో కృష్ణుడీ విషయం కొంతవరకూ తర్కించేడు... అన్నిటికీ ఒక మూల పదార్థం వుంది. అది విచ్ఛిన్నం కాగా యీ పరమాణువులు ఒయటకేరేయన్నాడాయన. ఒక యంత్రం పని చెయ్యాలంటే మొదట దానికి చలనం కలిగించేవాడుండాలి కదా. అలాగే యీ పరమాణువులు దీనిలో దేని శక్తి ప్రేరేపించిన సంచలితంగా వుండాలి. అదేనండీ ఈశ్వరత్వం. అదేనండీ ఆస్తికతానికి మూల కారణం. జగతుకి మూలాధారం దీన్నే కృష్ణ సాంఖ్యం అన్నారు' అని స్వామి ఒక క్షణం ప్రవచనాన్ని ఆపేరు.



"ఏమిటీశక్తి! ఎక్కడవుంది!" అన్నారెవరో సభికులు.

"అనంత విశ్వం అందులోనేవుంది. అదే యీ విశ్వమంతా నిండి వ్యాపించి వుంది నీలో, నాలో, అందరిలో ప్రతిఫలించి వెలుగుతోంది ఏ కంటి ముందు గోచరించేదంతా అదే అదే సర్వం వాసుదేవమితి అన్నారు దాన్నే వాసుదేవు డన్నారు సమస్తం ఆ వాసుదేవుడే"

"అంటే దేవుడందరిలోనూ వున్నాడన్నమాట" అనుకున్నా రందరూ

చుట్టూ మిరిమిట్లు గొల్పుతున్న విద్యుద్దీపాల కాంతిలా ఒక్కమారు కళుక్కుమని గుప్పుమందా తత్వం. వారి మనసులలో అలుముకున్న చిమ్మచీకటి ఆ వెలుగుని మింగేసింది. గొర్రెతోక జీతాలు, పెరిగిపోయే సంసారాలూ, ఘంటంబట్టి ఇల్లాలా [illegible] అంటుకుపోతున్న భార్యలు, ముంద [illegible] మోసిన అప్పచెల్లెళ్ళు, [illegible] కూతుళ్ళు, పరీక్షలుతప్పే కొడుకులు, అతుకుల బొంతలు, చిరిగిన చొక్కాలు, విరిగిన కుర్చీలు క్షణకాలం కళ్ళముందు రంగుల రాట్నంలా గిర్రున తిరిగేయి. అసలే మన బతుకులెందుకిలా వున్నాయను కున్నారు. అదే అందరి కళ్ళలోనూ నిండుకుంది. గ్రహించేరు స్వాము.

మీ అనుమానం నాకు తెలుసు. వున్నాడండీ అందరిలోనూ వున్నాడు మనం చూడాలి, చూడగలగాలి. సృష్టిలో అంతా

సమస్తాన్నీ వ్యాపించివున్న ఆ వాసుదేవుణ్ణి అన్నిటినీ ఏకంచేసి చూసే దృష్టితో చూడాలి, ఇదేనండి వాసుదేవతత్వం...

'యోమాంపశ్యతి సర్వత్ర, సర్వంచమయిపశ్యతి

తస్యాహం నప్రణశ్యామి, సచ మేన ప్రణశ్యతి' అన్నారు గీతాకారుడు"

"అంటే !?"

"అంటేనా... 'ఎవడు నన్ను అన్నిటా చూస్తాడో, అన్నీ అందరినీ సమస్తం నాలో చూస్తాడో వాడు నాకు కనబడకపోడు. వాడికి నేను కనబడకపోను' అని కృష్ణుడన్నాడు. ఈ దృష్టినండి మనం అలవరుచుకోవలసినది... అందుచేత నాయన లారా... మనుషులేకాదు సమస్త జంతుజాలం ఆ వాసుదేవుని నిలయాలే. మీరెవరు నేనెవరు? అంతా ఆ వాసుదేవుడే... 'మనుష్యదేహం ఆశ్రయించి వున్న సర్వభూత మహేశ్వరుణ్ణి, నన్ను... నా పరతత్వాన్ని... నా హృదయాన్ని తెల్సుకోలేక, ఆ మనిషినే అవమానిస్తున్నారు మూఢులు' అన్నాడు కృష్ణభగవానుడు... మనిషేనండీ దేవుడూ, ఈశ్వరుడూను... ఈ చిన్న నిజం తెలుసుకుంటే మానావమానాలుండవు, రాగద్వేషాలుండవు. సమస్యలూ వుండవు, వరాల పత్తిడీవుండవు. చిత్తక్షోభవుండదు, యింత వుత కమన మెందుకండీ?... ఇదేనాయీ భగవత్తత్వం... ఇదే ఆస్తికత్వం" అంటూ చిటికెడు పొడుంపట్టి చిరునవ్వుతో ప్రసంగం ముగించేరు స్వామి.

అందరికీ బోధపడినట్లే అనిపించింది. స్వామి వారి వాక్ప్రవాహంలో అనుమానాలు, సందేహాలు, సమస్యలూ అన్నీ కొట్టుకుపోయేయి. కాళద్వయములు పథ ఇంలా తేలి రేగేయి సుడిగాలిలా మైదానాన్ని ఆవరించి చుట్టబెట్టి యీదురుగాలిలా నిశ్శబ్దంలో కలిసిపోయేయి.

కార్యక్రమ సమితి వారు మళ్ళీ కృతజ్ఞతావాక్యాలతో లాంఛన ప్రసంగాలు చెయ్యబోతున్నారు. శ్రోతల మధ్యనుండి ఒకడు లేచాడు. అందరినీ దాటుకుని వేదికని సమీపించి స్వామిముందు నిలబడ్డాడు. బక్కచిక్కినవాడు, డొక్కవెళ్ళాడు. చొక్కాగుడ్డ నోచుకోనివాడు, కాతి చాలని అంగవస్త్రంతో రహస్యాంగాల్ని కప్పుకుంటున్నాడు చర్మంతో కుట్టిన [illegible] ఇకిలించె అస్తిపంజరం. స్వామివారి మొహంలో మొహం పెట్టి చూస్తున్నాడు. స్వామివారు కంగారుపడ్డారు. వారిపో తున్న కాషాయవస్త్రం ఒళ్ళంతా కప్పుకున్నారు.

"స్వామీ" అని గలగల లాడింది ఎముకలగూడు.

"ఏంకో" అన్నట్టు తెల్లబోయి చూస్తున్నారు స్వామి.

"అన్నీ వామదేవుడేనా?" అని ప్రశ్నించేడు.

"ఏమిటీ కావరం?" అన్నట్టు చూస్తున్నారు స్వామి.

"మా కొంప తవ్వుదేనా చూపేరా?" అన్నాడా దిగదీసిన దిష్టిబొమ్మ.

నిర్ఘాంతపోయేరు స్వామి.

"మేముండేది సందుల్లో... కాదు కాదు గొందిల్లో... సందుల గుడిసెలు, పశువుల పాకలు... ఎలకల కలుగులు, మట్టి పుట్టలు, చెట్టు తొర్రలు... రాతిబొర్రలు. రెక్కలు రాని పిట్టల్లాగ, అపురూపురుంటూ గురగురలాడే పిల్లికూనల్లాగ, కుమ్ములాడుతునే కుక్కపిల్లల్లాగ రకరకాల ఆకారాలలో మనుషులనే జీవాలు మసలుతుంటాయి. అందులో ఊపిరి విరబడుతుంది... ప్రాణం కొట్టుకలాడుతుంది. పలుగు రాళ్ళ పగుళ్ళలో పెరుకున్న నాచులాంటి వాళ్ళం. పుట్టకొక్కులం. కుక్కగొడుగులం. బురదపందులు, గడ్డిమొక్కలు మాతోబాటే [illegible] లేకుండా కలిసిమెలిసి తిరుగుతుంటాయి. మాదొక లోకం. మా భాష వేరు, మా ఘోషలు వేరు. మా కథలు వేరు మా బాధలు వేరు. తమ తత్వచింతంలో మాకో చోటెక్కడా వుందా స్వామీ?— మేమెప్పుడైనా మీ కళ్ళముందు మెదిలేమా బాబూ?"

"ఒరే ఒరే పాషండుడా, అప్రాచ్యుడా— ఎవరిముందున్నావో, ఏం వాగుతున్నావో తెలుసా?— కళ్ళు పేలిపోతాయిరా నాగుబాము కాటు. పోరా నా బాబో" అని కళ్ళెర్రజేసి గర్జించేడు వేదికమీద కార్యకర్త. పకాలుమని నవ్వేడా మనిషి.

"మేమూ మా సందులూ గొందులూ కూడా వాసుదేవుడేనా బాబూ. దేవుడిలో మేమూ వున్నామా?" అన్నాడు కళ్ళు పెద్దవి చేస్తూ.

"ఏమిటీ ప్రశ్నలు!" అన్నట్టు బిత్తరపోతున్నారు స్వామి.

"ఐతే దేవుడంత కుళ్ళిపోయేడా! జగం పుచ్చిపోయేడా!"

అయ్యో అయ్యో అనుకుంటూ

● "రంగనాథం ఒట్టి వెధవోయ్!"

"మొన్ననేగా మంచివాడన్నావ్?"

"ఆఁ అన్నానా? మళ్ళీ ఇవాళ పది రూపాయలు అప్పడిగితే లేదు పొమ్మన్నాడు."

చెవులుమూసుకుని నారాయణ నారాయణ అని విస్తుపోతున్నారు స్వామి.

"తమరు దయచేస్తే మా బతుకులు బాగుపడతాయి. తమరు కొంగు పడితే కాసులు ఘల్లన రాల్తాయి. తల్చుకుంటే మా జీవితాలు చక్కబడతాయి. మా గుడిసెలు మారిపోతాయి. మా కొంపల్ని పావనం చెయ్యండిస్వామీ, కాళ్ళు కడిగి నీళ్ళు జల్లుకుంటాం" అంటూ స్వామి వారి పాదాలు తాకబోయేడు.

దూరం దూరం అంటూ తంపర మెత్తినట్టు పాదాలు ముడుచుకున్నారు స్వామి.

"ముట్టుకుంటే మైలబడిపోతారా బాబూ!" అన్నాడు.

"అహాఁహాఁ... అబ్బే... ఏంలేదూ. నీకేం కావాలి!— మీదపడతావేం!" అని తడబడుతూ పైమీద శాలువాతో ముక్కు మూసుకున్నారు స్వామి.

"దేవుడు కంపు కొడుతున్నాడా

బాబా ముక్కు మూసుకుంటున్నారు? దూరదూరంగా జరిగిపోతున్నారు! ఎందుకొచ్చేవా? బుక్కెడన్నం కోసం గుక్కెడు గంజికోసం. మా కేం, కావాలి బాబూ. అదే మా సమస్య" అన్నాడు.

"నీ బాధ సమాజదుఃఖం. అది నీ ఖర్మ. నేనేం చెయ్యను? ఎవరిఖర్మ వారనుభవించవలసిందే"

"ఎవరిఖర్మ వారనుభవించాలా! అయితే యింతమంది మనశ్శాంతి కోసం ఎందుకు తాపత్రయ పడుతున్నారు స్వామీ? వారి ఖర్మ వారనుభవిస్తున్నారు. తమ కెందుకింత ఆరాటం. మాకుమాత్రం శాంతి అక్కర్లేదా బాబూ? మా బాధలు మాత్రం తీర్చవలసినవి కావా?"

"దైవచింత, వేదాంత చర్చ మనసుకి వూరట కలిగిస్తాయి. నేను చెయ్యగలిగింద దే. అంతే" అన్నారు స్వామి.

"మా కున్నది కుడితి గోలెం లాంటి కడుపు స్వామీ. మనసనేది వుందో లేదో మేం నెరగం. కడుపు నిండుగా వుంటే అన్నీ ఈదుకు బడతాయి. ఒకరు చెప్పకుండానే అన్నీ తెలిసిపోతాయి."

"నీ దుఃఖం సమాజం తీర్చాలి"

"సమాజం అంటే?"

"మనుషులు"

"తమకి వాళ్ళతో సంబంధం లేదా బాబూ?" అన్నాడతడు వినయంగా.

ఇది తర్కమా అని స్వామికి కోపం వచ్చింది. పట్టలేక చీవాట్లు వేసేరు.

"తమరలా కోపగిస్తే మా లాంటి వాళ్ళేం గావాలి బాబూ. మనుషులకి పనికిరాని మతాలు, తత్వాలు ఎందుకు బాబూ? తత్వం, దేవుడు మనుషులకి సంబంధించినవి కావా. తత్వాలేనా? మనుషుల గతేం కావాలి?

"ఎర్రజెండా వాడా ... మతం పుచ్చుతున్నాడా? అల్లరి చేస్తున్నాడు ఎవడ్రా" అని గోల ప్రారంభించేరు సభికులు

"దరిద్రులకి స్థానంలేదా బాబూ?"

"అందుకే అలా అఘోరిస్తున్నావు. యీడ్చి పారెయ్యండ్రా వెధవని" గొల్లుమని లేచిపోయేరు సభికులు.

స్వామివారు చేతులెత్తి ఆగమన్నట్టు సౌజ్ఞ చేసేరు. గాలివాన వెలిసినట్టు చల్లబడిపోయేరు కిక్కురుమనకుండా కూర్చున్నారు సభికులు.

"మమ్మల్నెవరు ఆదరిస్తారు బాబూ. చూసేరా ఎలా విరుచుకు బడుతున్నారో" అన్నాడా వ్యక్తి.

"ఎందరో వున్నారు" అన్నారు స్వామి.

"అలాగే అనుకున్నాను...అ మధ్య దర్గా కొండ దగ్గర. ఎవరో మక్కా నుండి వచ్చిన మౌల్వీలు అన్నదానం చేస్తున్నారంటే పొట్ట చేత బట్టుకుని పరుగెత్తేను."

"అలా చెప్పు. హెూరి తరకా తుళా!" అన్నారు వేదికమీద ఎవరో.


"నేనా!" అని నవ్వేడా వ్యక్తి.

"ఏం. ఎందుకలా నవ్వుతావూ?" అన్నారు స్వామి.

"ఏం లేదూ– ఏం జరిగిందో తెలుసా బాబూ?"

"ఊఁ చెప్పు"

"రేయ్ కాఫిర్! బదాచోర్! చెప్పులు కొట్టేద్దామనుకున్నావా బేవకూఫ్. జా నికాలో... అని కర్రతో కొట్టి పంపించ బోయేరు. జనాలంతా తిప్పుకుంటూ నమాజుకు వెళిపోయేరు.'



"అయ్యో పాపం" అని సానుభూతి చూపించేరు స్వామివారు.

"నిన్న కాక మొన్న... శ్రీ శ్రీ పండితులెవరో తత్వం పుపదేశిస్తున్నారంటే అక్కడికి వెళ్ళేను. పవిత్ర గ్రంథం విని, వచనామృతం తాగి తరిద్దామనుకున్నాను"

"ఏమైందీ? ఇలాగే వెళ్ళేవా?" అని ఆశ్చర్యం ప్రకటించేరు స్వామి.

"ఇలా రానివ్వరని నాకు తెలుసు. అందుకే ఎరువు తెచుకున్న చింకి కోటులో, డోలు పేంటులో మునిగి పోయేను' పెంటమీద దొరికిన పాతటోపీ నెత్తిమీద కూర్చుంది. పెద్దరాగం తెచ్చిపెట్టుకుని చేతులకి గుడ్డలు చుట్టుకున్నాను. చింకిజోడు లోంచి మొద్దుబారి రక్తం చిమ్ముతున్న బొటనవ్రేళ్ళు తొంగిచూస్తున్నాయి, అదే రూపం. ఆ వేషంలో వెళ్ళేను బోధామృతం తాగి తరిద్దామని"

"వెళ్తే?" అన్నారు ఆతృతగా స్వామి.

"గేటు మూసేసేరు"

"ఏం?"

"అదే నేనూ అడిగేను.

ఛీ ఛీ పో అవతలికి కుష్ఠురోగీ, పవిత్రస్థలాలివి. వెర్రివెధవ ఇక్కడి కెందుకొచ్చేవ్?– అన్నారు.

పవిత్రమవుదామని– అన్నాను.

ఎవడ్రా నువ్వు నలుగురులోకి వస్తు

న్నాక్. కుష్టువెధవా - అని కొట్టబోయేరు.

లాజరస్‌ని - అన్నాను.

లాజరస్సా. ఎవడునువ్వు! పేరే వినలేదే. వేం ఎగరం నువ్వంరో.

పోయ్యిముందా. గెటవుట్-అన్నారు.

నా గుమ్మంముందు లాజరస్ ని- అని నొక్కి నొక్కి పలికి అన్నాను. లోపల క్రైస్తవ ప్రవక్త అప్పుడే కుష్ఠులాజరస్ కథ, పరవశంగా వారి గాథ విడమరచి చెబుతున్నాడు. తన్ను లోపలి తలుపులు మూసేస్తున్నవారికి ఆ మాటలు వినబడలేదు. ఆ కథలు వారు విన్నట్టులేదు. నా పేరే వినలేదు. నన్ను గుర్తించనే లేదు. దగాపడిన పతితులన్నా, బాధల వాతలపడ్డ మనుషులన్నా, జీవితంలో కాటుతిని కుమిలిపోయే జీవులన్నా యీ పవిత్రులెవరికీ కావలసినవారు కాదనిపించింది. వెళ్ళిపోయేను. బురదలో, పూటిలో పొర్లాడే పురుగుల్లో కలిసిపోయేను. కుక్కలతో, పందులలో పందులతో. చేంపోయేను. మనుషుల్లో మునిగిపోయేను. మళ్ళీ పవిత్రుణ్ణయిపోయేను. తమరు వేంచేసేరంటే చూసి తరిద్దామని వచ్చేను బాబూ.

● భర్త పుట్టినరోజు సందర్భాన అతనికి అతి ప్రియమైన వస్తువేదైనా బహుమతిగా ఇద్దామనుకొందొక ఇల్లాలు.

"మీకు అత్యంత ప్రియమైన వస్తువేదైనా ఒకటి చెప్పండి."

"సిగరెట్టు."

"ఇంకా?"

"నల్లని సంద్రం"

"ఒకిగ్గా ఆతిగం కావిడ.

"ఇంకా ఏమైనా..."

"పచ్చని చేలూ, పల్లె ప్రజలూ ... ఆకాశంలో పక్షులుకొస్తే ఆగు తెలియని పిట్టలూ..."

"అబ్బబ్బబ్బ.." ఓపిక నశించిందా ఇల్లాలికి — "ఇంకేమీ లేవా? నేను మీ కివ్వగలిగే వేమైనా?"

ఒక్క క్షణం భర్త సాలోచనగా బుర్ర తడుముకుని అన్నాడు.

"ఎందుకు లేవూ? ఉన్నాయి. ఖారం కాస్త జాస్తి వేసి పెట్టిన కొత్తకాయా, అవా, పుల్లాపెట్టి వండిన అరటికాయా..."

దయచేయిచండి" అని స్వామి తో మనవి చేసుకున్నాడు.

"మతి వ్వుడీ వేషమెందుకు ?" అన్నారు స్వామి కొంచెం వెటకారంగా.

"ఆ వేషాలలో రానివ్వరని" అన్నాడా వ్యక్తి నవ్వుతూ.

"పగటివేషగాడివన్నమాట !" అన్నారు స్వామి విజయగర్వంతో.

"అందరూ అలాగే అంటారు స్వామీ"

"అలా మీదపడతావేంరా దౌర్భాగ్యుడా. చస్తావురా దూరంగా పో" అని గాండ్రుమన్నారెవరో వేదికమీద ప్రముఖులు.

"ఎందుకలా విసుక్కుంటారు బాబూ. ఏలుకోడానికో చిన్న సామ్రాజ్యం అడిగేనా! ముక్తికాంతపొందుకోలేనా? సినిమా స్టార్లతో సరసం చేస్తానన్నానా. మినిస్టర్ల ప్రాపకం కావాలన్నానా! విస్కీ అడిగేనా! మస్కాకొట్టేనా!. సారాకొట్లు పెట్టుకుంటాను సబిన్స్పెక్టరు వుద్యోగం ఇప్పించమన్నానా!. ఏంకోరికలు కోరేనని బాబూ అంతలా కసురుకుంటున్నారూ! స్వామి పాదాలు తాకితే దరిద్రం తీరిపోతుందనుకున్నాను. దానికి నోచుకోలేదా బాబూ" అంటూ వేదికవేపు చూసి

వెకిలిగా నవ్వుతూ స్వామి మొహం లోకి చూసేరు.

వేదికమీద చేరిన పురప్రముఖుల వేపు చూసేరు స్వామి. దాంతో ఇబ్బందిపడిపోయి భుజాలుతడుముకుంటూ ఒకరిమొహాలొకరు చూసుకున్నారు ప్రముఖులు. స్వామివారు లోలోపల నవ్వుకున్నారు.

"కాడి వెధవ పూరుకుంటుంటే మితిమీరిపోతున్నాడు. కాగొచ్చి నట్టున్నాడు తన్నండి వెధవని" అని కోపం పట్టలేక లేచి రంగంలోకి దిగబోయేడొక కార్యకర్త.

స్వామి తీక్ష్ణంగా చూసేరు. భస్మమైపోతానేమోనని బిక్కచచ్చిపోయి బితుకు బితుకుమంటూ వెనక్కి జారుకున్నాడు. స్వామికేదో అనుమానం వచ్చింది.

"ఎవరు నాయనా నువ్వు ?" అన్నారు ధోరణి మారుస్తూ.

"నేనా ... నేనా! మీ పాదాలు సోకని మట్టిగడ్డని. మామూలు మనిషిని" అన్నాడా వ్యక్తి వినయం వుట్టిపడుతూ.

"కనబడుతూనే వుంది. పలుకు స్పష్టంగా వుంది. ఏవేవో చెబుతున్నావు. గ్రంథ సాంగుడిలా వున్నావు. నీ పేరు ?" ఎంతో సాత్వికంగా.

"పేరా...పేరా!?" అని తడబడుతున్నాడా వ్యక్తి

"ఏం. అలా సందేహిస్తున్నావు పేరు లేదా ?"

"నిజం చెప్పాలంటే నాకు పేరు లేదు స్వామీ"

"పోనీలే. దానికేం. అంతటా ఏమని పిలుస్తారూ ?"

రే ... యూసఫ్ అంటారు కొందరు. ఒరే ఏసూ అని పిలుస్తారు కొందరు. వాసూ అని మరికొందరు పలకరిస్తారు. ఎవరి ఇష్టం వచ్చినట్టు..." అని నానుస్తున్నాడు.

"ముద్దు పేరుతో వారు పిలుచుకుంటారు. అంతేనా ?" అని చమత్కారంగా పూరించేరు స్వామి చిరునవ్వు నవ్వుతూ.

ఔనన్నట్టు తలాడించేడు ఆ వ్యక్తి.

"గడుసుగా మాట్లాడుతున్నావే. నీదెవరిదో దొంగలే" అంటూ మాటలు మింగేస్తూ పోపొమ్మన్నట్టు చేతులూపి మొహం తిప్పేసుకున్నారు స్వామి. కళ్ళు వత్తిగ దగ్గరగా ముడుచుకుని ఒకింత దూరం జరిగిపోయేరు.

"ఉం ఉం. ఇదొక పేరుంది నాకు. నీదెవడా ? వాసుదేవుడు... ఎవరినైనా పొమ్మంటున్నావు స్వామీ. ఎవరి నుండెవరు దూరదూరంగా తొలగిపోతున్నారు బాబూ ?" అంటూ చిలిపిగా నవ్వుతూ, కళ్ళు చికిలిస్తూ స్వామి మొహంలోకి రెట్టించి చూసేరు



సబ్బులన్నియు శుభ్రపరచును కాని...
...నిష్కళంకమైన సౌందర్యం నిమిత్తం
జి-11తో గూడియున్న సింథాల్
మీకు కావలెను.
సింథాల్ యందు గల జి-11 (హెక్సాక్లోరోఫెన్) చర్మ
పొరలను గలిగించే హానికరమైన క్రిములను చంపుతుంది,
ఆహ్లాదకరంగా పరిమళ మొసగ్రంధిత ... జి-11
తో గూడియున్న సింథాల్ మీ చర్మమును శుభ్రముగాను,
ప్రకాశమానంగాను వుంచుతుంది.
ద్విగుణ పర్యాగం సింథాల్ సబ్బు క్రిమినిరోధకం మరియు శరీర దుర్గంధ నిర్మూలనం కూడా!
CINTHOL

"ఆఁ!" అంటూ దిగ్గున లేచేరు స్వామి. విద్యుద్ఘాతం తగిలినట్టు గజగజలాడి చేతులు జోడించుకుంటున్నారు.

"భండాలుడా...నాస్తిక వెధవా ఎంత పొగరూ!" అంటూ వేదిక మీద ప్రముఖులు అందరూ కలిసి వేటకుక్కల్లా వాడిమీద కలబడబోయేరు.

"అవునవును బాబూ నేను నాస్తికుణ్ణే... దిక్కూ దివాణం లేని వాణ్ణి. బికారి వెధవని. నా కెవరున్నారు నేను తప్ప? నా కెవరూ లేరు. నేను నాస్తికుణ్ణే మరి. అన్నీ వున్నాయి మీకు. అందరూ వున్నారు. మీరు ఆస్తికులు. మీ లాంటి ఆస్తికుణ్ణి కాలేను. నేను నాస్తికుడిగానే వుండిపోతాను. నేను నాస్తికుణ్ణి, నాస్తికుణ్ణి" అంటూ పిడుగులు పడ్డట్టు వికటాట్టహాసం చేసుకుంటూ మెరుపులా తళుక్కుమని గుంపులో కలిసిపోయేడు.

"ఏడీ. ఆతడేడీ" అంటూ వేదిక మీదనుంచి ఒక్క దూకు దూకేరు స్వామి.

[illegible] జారిపోయి నేలమీదపడి ముక్కలు ముక్కలై పోయేయి. కళ్ళు నీళ్ళతో నిండిపోయేయి. ఇంతకాలం ఆయన చూసిన లోకం మసగ మసగగా అలుక్కుపోయింది. అన్నీ అలుక్కుపోయాయి. కాషాయాంబరం భుజాలమీద నుండి దిగజారిపోయింది. రుద్రాక్షలు తెగి జారిపోయేయి. సన్యాసం నేలపాలైంది. స్తంభించిపోయేరు సభికులు. దూర దూరంగా తొలగిపోతున్నారు.

"ఏడీ. ఆ వాసుదేవు డేడీ?" అంటూ అందరి మొహాల్లోకి గుచ్చి గుచ్చి చూస్తున్నారు స్వామి.

స్వామివారు తగుల్తారని భయభక్తులతో అందరూ దూరదూరంగా జరిగిపోతున్నారు. స్వామి [illegible] యెవరూ దొరకడంలేదు.

"వాసుదేవా.. మహానుభావా.. వస్తున్నానయ్యా.. కంటి ముందున్న కైవల్యాన్ని కానలేక పోయేను. అపరాధం. అయ్యో అయ్యో" అంటూ జాలిజాలిగా యేడుస్తూ, వెర్రి చూపులు చూసుకుంటూ, మనుష్యులు వేసిన రహదారుల్లో పరుగులెత్తేరు స్వామి. పయనించి పయనించి జన సముద్రంలో కలిసిపోయేరు.

స్వామివారు వెళిపోతున్నారు. ఎక్కడికో వెళిపోతున్నారు. ఎవరినో వెదుకుతున్నారు. అలా వెళ్తూనే వున్నారు, వెదుకుతూనే వున్నారు. ఎక్కడున్నాడో, ఎలా వున్నాడో! ఆ ఛద్మవేషి – విగమ గవేషి.



అనంత శయనంలో హాయిగా కళ్ళు మూసుకొని పడుకున్న భగవాన్ హఠాత్తుగా ఒక రోజు అందరూ నిజం మాట్లాడాలని గట్టిగా హుకుమ్ జారీ చేశాడు. విశ్వమంతటా ఆ గొంతు ప్రతిధ్వనించింది. క్షణంలో ప్రపంచమంతటా సత్యంధగా ఖజాయించసాగింది. మానవులంతా, చివరికి న్యాయవాదులు కూడా నిజమే చెప్పసాగారు. తత్ఫలితంగా శ్రీమాన్ అల్లాడి శివశంకరశాస్త్రి బారెట్లాగారు హత్యాకారం

సత్యంవధ

ఎస్.ఎస్. లాల్

చేసిన తన క్లయింట్ వీరమాచవరం కోటయ్య తరపున కోర్టులో ఇలా చెప్పగలిగారు :

"మిలార్డ్! నా క్లయింట్ వీరమాచవరం కోటయ్య మొదటిరకం బద్మాష్! ఇంతకుముందు ఇతగాడు నాలుగు హత్యలు చేశాడు. ప్రతిసారీ పెద్ద పెద్ద వకీళ్ళ సాయంవల్ల, రికమండేషన్లవల్ల చట్టంనుంచి తప్పించుకుంటున్నాడు. ప్రస్తుతం ఏదో మామూలు వ్యవహారంమీద వృత్తి వైషమ్యానికే హతుణ్ణి కాల్చిచంపానని, వీలుంటే వాడి భార్యాబిడ్డల్నికూడ చంపివుండేవాణ్ణని ఇతనే స్వయంగా నాతో చెప్పాడు...

ఇంత అమానుషంగా, నిర్దయగా హత్యచేసిన ఇతనికి కఠినశిక్ష విధించాలని కోరుతున్నాను. ఇతని తరఫున సాక్షులంతా లంచాలు తిన్నవాళ్ళే. కాబట్టి ఆ సాక్ష్యాలన్నీ అబద్ధాలే. మిలార్డ్! నేను న్యాయస్థానం వారి కాలాన్ని వ్యర్థం చెయ్యను. ఈ ముద్దాయికి ఉరిశిక్ష విధిస్తే నాగుండె చల్లబడుతుంది. ఇతనిదగ్గర్నుంచి ఫీజు రూపంలో తీసుకున్న మూడువేల రూపాయలు మీ సమక్షంలో ఇతని కిచ్చేస్తాను. మిలార్డ్! రామ్‌దయాళ్ వంటి గూండా చేసిన నేరానికి తగిన శిక్ష విధించి ఇటువంటి హంతకులకు గుణపాఠం నేర్పించండి!"

♦ ♦

ఒక రాజకీయ సభలో ప్రధాన మంత్రి బడుగుదేశపు ప్రతినిధిని సంబోధించి ఇలా ఉపన్యసించాడు:

"మీ దేశంమీద పెత్తనం చెలాయించడం మా ధ్యేయం. దానికి కారణం మీ దేశంలో సులభంగా



దొరుకుతున్న పెట్రోలు. మిమ్మల్ని, మీ దేశాన్ని ఉద్ధరించి నాగరికుల్ని చేస్తామనడం పచ్చి అబద్ధం. నిజానికి మాకన్నా మీదే గొప్ప నాగరికత. ఒక్క పెట్రోలే కాదు, మీ మత్స్యక్షేత్రాలు, వెండిబంగారు గనులు మా దృష్టి ఆకర్షించాయి. నిజానికి సైన్యశక్తిలేని మీ దేశాన్ని స్వాహా చెయ్యడమే మా ఆశయం. మీ దగ్గిరా యుద్ధపరికరాలు ఉంటే కన్నెత్తి చూసే ధైర్యంకూడా మాకు లేదు. కాని కర్ర ఉన్నవాడిదే పెత్తనం చేసే రోజులివి.

♦ ♦

కమాల్ మువీటోన్ వారు విడుదలకు సిద్ధంగా ఉన్న తమ చిత్రం గురించి ఇలా అన్నారు:

"మా కొత్తసినిమా పేరు 'ధనాధన్ వీరుడు' అని ప్రకటించాం. కథ, మాటలు, పాటలు 'అ...ఆ' లు రాని మా డైరెక్టర్‌గారే రాశారు. నిజానికి ఇది నాలుగు ఇంగ్లీషు సినిమాల సంకలనం. ఇంత సంగీతంకూడా అంతే. ఆ దుబాటులో ఉన్న నాలుగు ఇంగ్లీషు రికార్డులు తెప్పించి పాడించేశాం. ఇక హీరోయిన్ కొత్త అమ్మాయి అన్నామే కాని అది నిజం కాదు. మా పార్ట్‌నర్‌గారికి చాలా కాలంగా పరిచయం ఉన్నమ్మాయి. ఎన్నో చిత్రాల్లో ఎక్స్‌ట్రా వేషాలు వేసింది. అసలు ఈ చిత్రం మా సొంత డబ్బుతో తియ్యలేదు. ఏదో కాస హంగామా చేసి వలుగురు డిస్ట్రిబ్యూటర్ల దగ్గర డబ్బు గుంజి నాలుగు లక్షలు మిగుల్చుకున్నాం. కాబట్టి ఇది ఫ్లాప్ అయినా మాకు నష్టంలేదు. సినిమా మొత్తంలో చూడదగిన దృశ్యం లేదు. అసలు దీనికి 'ధనాధన్ వీరుడు' అనడం కన్నా 'దండదాసు' అనడం ఉచితం.



♦ ♦

సబ్బుల కంపెనీ ఒకటి ఇలా అడ్వర్‌టైజ్ చేసింది:

'మహాజనులారా! మా సబ్బుల్లో కొవ్వును కలపమని చెబుతూ ఉంటాము. కాని ఇది పచ్చి అబద్ధం. దీని మూలకాల్లో కొవ్వు కావలసినంత కలిపాము. నిజానికి కొవ్వు లేకుండా సబ్బు తయారు చెయ్యడం సాధ్యంకాదు. అలా చేసినా ఇంత చౌకగా సరఫరా చెయ్యలేం. ఇంత



లాభం గడించలేం. సుప్రసిద్ధ డాక్టర్లకు డబ్బు గుమ్మరించి మా సబ్బు గురించి అభిప్రాయాలు తీసుకుంటున్నామని గూడా ఈ సందర్భంలో చెప్పదలచుకున్నాం. మా డాక్టరు గారు సబ్బుతో వాళ్ళ దేహం శుభ్రం చేసుకోడానికి వాళ్ళకేం పిచ్చెక్క లేదు. మా సబ్బు క్వాలిటీలో మార్పు లేదని అంటూ ఉంటాం తక్కిన వాటిలాగ ఇదీ అబద్ధమే! నిజం చెప్పాలంటే మా సబ్బు కాస్త పాపులారిటీ వచ్చిన తర్వాత దీని మూలకాల్లో అవమానాలు కలుపుతున్నాం.

♦ ♦

ఒక డాక్టర్ రోగికి ఇలా సలహా ఇచ్చాడు:

"బాబూ! మీకేం జబ్బులేదు. నా జానెడు పొట్ట నింపుకోడానికే రకరకాల కబుర్లు చెప్పాను. పెరిగింది డబ్బు గుంజటమే బ్రతుకు తెరువు రకంగా ఇంగ్లీషు జబ్బుల పేర్లు చెప్పి మిమ్మల్ని హడలగొట్టాను. మీ రక్తం, ఊపిరి, మూత్రం ఎందుకు పరీక్ష చేయించానో తెలుసా? ప్రతి డాక్టర్ దగ్గర నాకు కమీషన్ ఉంటుంది. మీ గుండెల్లో అప్పుడప్పుడు వచ్చే నొప్పి కడుపునొప్పి 'క్షయ' కాదని ఇప్పుడు చెబుతున్నాను. మీరు కాస్త తిండి విషయంలో జాగ్రత్తగా ఉంటే మీకే నొప్పి రాదు. మీకు ఇచ్చిన ఇంజక్షన్లు ఉప్పు నీళ్ళు వాటి వల మీరు మరీ చిక్కిపోయారు. నడిచే శక్తి కూడా నశించింది...



కాని మీ వ్యాధివల్ల మంచి కట్నం ఇచ్చి మా అమ్మాయికి పెళ్ళి చేశాను. చాలా థాంక్స్."

♦ ♦


ఒక ప్రొఫెసర్ తన దగ్గర చదువుకుంటున్న కుర్రాడికి ఇలా సర్టిఫికేట్ ఇచ్చాడు:

"మన సీతారాముడు వట్టి బండరాముడు. నాకు తెలిసినంతలో అతగాడు ఎన్నడూ క్లాసులో కుదురుగా కూర్చోలేదు. ఆడపిల్ల మీద కాగితబాణాలు, సుద్దముక్కలు విసరడంలో అరితేరిన ఘటం. ఇంగ్లీషులో స్పెల్లింగు మిస్టేక్ లేకుండా ఒక్కమాట రాయలేదు, గ్రామర్ తప్పు లేకుండా మాట్లాడలేడు. అయినా కాలేజీ గోడలనిండా అతగాడి కవిత్వమే! కళాశాల కక్కసుల్లో సీతారాముడి చిత్రలేఖనం చూడవచ్చు. మొత్తంమీద వీడ్ని విద్యార్థి అనడంకన్నా ఉలిపికట్టె అనడం ఉచితం."

♦ ♦

అప్పటికే ముల్లోకాల్లో అల్లకల్లోలం ఆరంభమైంది. వేలాది ప్రజలు నిరుద్యోగులై పోయారు. ఎంతోమంది ఆకలితో చచ్చిపోయారు. దొంగలు, ముఖ్యంగా వ్యాపారులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రపంచమంతటా నిశ్శబ్దం కటిక చీకటిలా పేరుకుంది. మళ్లీ భగవాన్ ఆకాశం నుంచి భూమివైపు వంగి చూడగానే మనుష్య జాతిమీద దయ కలిగింది. ముక్కోటి దేవతలు ఆయన్ని వేడుకోనక ముందే తన తాకీదు వాపస్ తీసుకున్నాడు, అనాధ రక్షకుడు!

◻◻◻



చిత్రవిచిత్రాలు

* స్వామి చిత్రానంద

పాత్రికేయులకు ప్రత్యేకంగా వేయబడిన ఒక తెలుగు సినిమా ప్రదర్శన విరామసమయంలో బయటకువచ్చి, కాఫీ తాగుతూన్న ఇద్దరు జర్నలిస్టులు ఆ చిత్రంగురించే చర్చించుకుంటున్నారు!

'ఆ జోలపాట చాలా బాగుందయ్యా'

'ఏడిసింది—' చందమామ రావే జాబిల్లి రావే' హైలైట్ పిక్చర్‌కి.

'ఏడిసింది—'

'నీ పాటే ఏడిసింది.'

ఇద్దరూ యిలా వాదులాడుకుని ముష్టియుద్ధంలోకి దిగబోయే సమయంలో ఆ పక్కనించి పోతున్న అసిస్టెంట్ డైరెక్టర్ వారిని చూసి, విషయం తెల్సుకుని, విరగబడి నవ్వుతూ—



'అయ్యా ఆ రెండు పాటలూ ఒకటేనండి. మీరు ఆ పాట 'జాతి' చెప్పారు — మీరు ఆ పాట 'పల్లవి' చెప్పారు' అని వెళ్ళిపోయాడు.

'ఏమయ్యా! మరి అదీ యిదీ ఒకటేనని చెప్పవేం?' అని ఇద్దరూ ఒకేసారి అనుకుని నోట్లోవున్న సిగరెట్ బయటపారేసి, లోపలకు వెళ్ళిపోయారు.

*

ఒక హైద్రాబాద్ నిర్మాత తాను నిర్మించిన తాజాచిత్రం విడుదల అయిన తర్వాత, తన పిల్లల్ని, మనమళ్ళని రోజూ థియేటర్‌కి పంపి, జనం ఏమనుకుంటున్నారో చూసి రమ్మనేవాడు.

ఆ చిత్రంచూసి ఒక మనుమరాలు 'తాతా! అఖరిపాట బాగాలేదు.'



అంది. చిత్రానికి సంగీతమే ప్రాణం అనుకుంటున్న నిర్మాతగారి మాటవిని ఖంగారుపడ్డాడు. ఆ వూళ్ళో వున్న సంగీతదర్శకుడికి టెలిఫోన్ చేసి విషయం చెప్పి వెంటనే థియేటర్‌కి వెళ్ళి చిత్రం చూసి రమ్మన్నాడు – సంగీత దర్శకుడు కుటుంబంగా వెళ్ళి మా చిత్రం చూసి, నిర్మాతకు ఫోన్ చేశాడు.

'అయ్యా! తమ మనమరాలు ఎవరో పొరబడివుంటారు – నేనిప్పుడే పిక్చర్ చూసివస్తున్నాను. జనం అందరూ బ్రహ్మాండంగా చప్పట్లు కొడుతున్నారు' అని విసుగ్గా చెప్పాడు.

'అవునంతే, మా మనవరాలు – మా తల్లిగారి పేరింటిది. అది అబద్ధం చెబుతుందా? అసంభవం! – మేమే ఈ రోజు చూస్తాం –' అని ఫోన్ పెట్టేసి – సకుటుంబ సపరివారంగా థియేటర్‌కి వెళ్ళాడు. మనవరాల్ని తన ఒడిలో కూచోబెట్టుకుని చిత్రం చూశాడు. పాటలన్నింటిని జనం మెచ్చుకుంటున్నారు. ఆఖరిపాటకు కూడా చప్పట్లు – ఈలలు!–

'ఏమమ్మా! ఆఖరిపాట బాగా లేదన్నావు!' అని మనవమరాల్ని అడిగాడు–

'ఈ పాట కాదు – తాతా – రెండో పాట' అంది మనుమరాలు తాతగారి వైపు జాలిగా చూసి.

●

ప్రత్యేకాహ్వానంపై ఒక తెలుగు చిత్రం ప్రివ్యూగా వచ్చే సినీ ఒక పాత్రికేయుడు, అల్పాహారం దండిగా అధికంగా సేవించి, సతీసమేతంగా లోపలకు వెళ్ళి కూచున్నాడు.

చిత్రం ప్రారంభించిన కాసేపటికే, చీదరించుకుంటూ బయటకు వచ్చేశాడు.

'ఏమిటిసార్ వచ్చేశారేం?' అని అడిగాడు గేటుదగ్గరవున్న అసిస్టెంట్.

'ఏముంటుంది – మీ పిక్చరూ మీరూను – ఆదిలోనే హంసపాదు – టైటిల్స్ నిండా తప్పులే –'

'తప్పులేం వున్నాయి సార్? మా రైటర్‌గారు, మా డైరెక్టర్ గారు అంతా చూశారే!'

'ఏం చూశారో ఏమో! జమున రమణారావ్ అని వుండాల్సింది, జమున రామారావు అని వుంది –'

క్షమించాలి – మా చిత్రంలో జమునగారు హీరోయిన్ – రామారావుగారు హీరో–.

'అలాగా – ఇది నాకు ఎవరిదగ్గరా అనకండి – బాగుండదు' అని లోపలకు వెళ్ళిపోయాడు.

●□●

రాత్రి
తెల్లగా పాలంలా పేరుకు పోతున్నది.
చలి.
వెచ్చగా హాయిగా లేదు.
సూదుల్లా పొడుస్తున్నది.
అనంతం తెల్లటి పక్కమీద పడుకుని సిగరెట్ వెలిగించాడు.
వొంగి కిటికీకున్న తెరలు పక్కకి తీశాడు.
కుతూహలంగా చూశాడు.
ఆనందంగా నవ్వుకున్నాడు.
రాత్రి—
చలి—
రహస్యాలు చెబుతున్నయి.
సృష్టి పుటలు విప్పుకుంటున్నాయి.
సిగరెట్ జీవితంలా సురసుర కాలుతున్నది.
చేతికున్న గడియారం మధురంగా టిక్ టిక్ మంటున్నది.
అనంతం కసిగా దానివంక చూశాడు.
"జీవితం వృథా పోతున్నది" అంది గడియారం.
అనంతం కోపంగా వాచి తీసి పుస్తకం మధ్యలో పెట్టాడు.
కిటికీలోంచి తొంగి చూశాడు.
"పాలు" అంది పక్కింటి 'X' భార్య.
'X' భార్యను తినేసేటట్టు చూశాడు.
ఏమిటో, ఎప్పుడు చూడనట్లు—



ఆరు ఐ

ఎవరెవా చూస్తారని సిగ్గయినా ఉండద్దూ ?
పాపం ఆ 'పిరికి' ఆ చూపుకే ఆదోలా నవ్వింది.
ముప్పై ఆరు సంవత్సరాల సిగ్గు, కాను సిరజమ్మ బుగ్గలు సొట్టలు పడ్డాయి,
అనంతానికి నవ్వు వచ్చింది. ఒక వింత ఆశోభసం ఎక్కడో గుండె మారుమూలల్లో కదిలింది.
'ఎక్స్' వంక అసూయగా చూశాడు.
వీడికి ఇంకా ఏం రొమాన్స్ ?
'X' ఊరుకోలేదు,
"పిలుపు వదుకున్నారా ?" అన్నాడు.
అనంతం విన్నాడు. చెవులు రిక్కించుకుని మరీ విన్నాడు.
"ఏది ముఖంలో ఇంకా ఏమిటి తృష్ణ—

నీరజమ్మ తలూపింది పక్కన కూర్చుంది పాలు నోటి కందించింది
"నువ్వా తాగెయి" "ఎక్స్" నీరజమ్మ నోరు తెరిచి బలవంతాన పోశాడు
"అబ్బ! ఏమిటి మీరు మరీను! మోటుతనం" అంది ఎక్స్ భార్య నీరజమ్మ
"అఁ! అఁ!"
ఛ! పీడి సరసం బంగారంగాను. తీకంగా నోట్లో నోరు పెట్టేశాడు!
"ఏమిటిది, ఎవరైనా చూస్తారు?"
ఎక్స్‌కి ఉషారు కలిగినట్లుంది.
"అలుమగల మధ్యమున్నది ఎవరికి తెలియదని"
పీడికి పాటలు కూడ వచ్చా?
అనంతానికి కోరపోయింది
దిండు తీనుకుని,రొమ్ము కావించు కున్నాడు
ఈ పాటికి "అదేం" చేస్తుం టుందో?
ఏం చేస్తుంది?
అనంతం సిగిరెట్ ఆర్పేశాడు.
ఏమిటీ ఉత్సాహం?
"పడుకోండి బాబు, ప్రొద్దు న్నుంచి చాకిరీచేసి చేసి అలసి పోయాను—" అంది నీరజమ్మ
అనంతం ఒళ్ళు మండింది ఏం అంత సంపాదిస్తున్నాడుగా, ఓ పని చేసేదాన్ని పెట్టుకోకూడదూ?
ఉహుఁ!
"పడుకోటానికేం తొందర?"

కుర్చేళ్ళు లాగేశాడు ఎక్స్
అనంతం దిగులుగా గడ్డం తడుము కున్నాడు
ఎన్నాళ్ళ నుంచి ఇలా స్త్రీని వంచన చేయటం?
ఏమిటా ఆకర్షణ?
మంచందిగి వెళ్ళాడు.
బీరువా తెరిచి బ్రాంది తాగి నోట్లో పోనుకున్నాడు.
గోడ దగ్గరకువెళ్ళి భార్య ఫోటో తీసి ముద్దు పెట్టుకున్నాడు.
"డార్లింగ్, పడుకుందామా?" అన్నాడు నీరపంగా
పడుకున్నాడు
మళ్ళా లేచి కూర్చున్నాడు.
ఎక్స్ ఏం చేస్తున్నాడో?
ముందుకు జరిగి కిటికీలోంచి చూశాడు
"కిటికీ తలుపు వేయండి అవత లాయన లేస్తే కనపడతాం" అంది నీరజమ్మ
ఎక్స్ ఎడం చేత్తో తలుపు మూశాడు
కుడిచేత్తో—?
అనంతం ఆవలించాడు.
విసుగ్గా చూశాడు.
లైటు వేద్దామని లేచి మానే శాడు
నైట్ డ్రెస్ విప్పేసి లుంగీ కట్టు కున్నాడు.
లాల్చి వేసుకున్నాడు.
బీరువాలో పర్సు తీసి చూశాడు.



పది పది రూపాయల నోట్లు కొంత చిల్లర వున్నయ్.

ఇంటికి తాళంపెట్టి రోడ్డుమీద కొచ్చాడు.

పక్క ఎక్స్ ఇల్లు తలుపువేసి వుంది.

వెళ్ళి పిలిస్తే ఇప్పుడు—

అనంతం నవ్వుకున్నాడు.

"బాబు, రిక్షా."

"ఆఁ! వస్తావా? సెంటర్‌కి పోని."

రిక్షా పోతూంది.

ఎందుకు సెంటర్‌కి?

సినిమా వదిలారు. రోడ్డు నిండా జనం.

అనంతం ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఆడవాళ్ళని చూశాడు. వాళ్ళు ముఖం చిట్లించి తప్పుకు పోతుంటే ఆనందించాడు.

"సెంటర్ కొచ్చేసినాం"

వచ్చామా?

దిగాడు చుట్టూ చూశాడు.

ఎక్కడ చూసినా, వాహనాలు అద వాళ్ళ.

అనంతానికి [illegible] వేసింది. [illegible]గా చూశాడు.

"డబ్బులు కడేదెక్కడి ఇంకా తీరం అయితే—"

అనంతం రిక్షావాణ్ణి చూశాడు. [illegible] ఎక్కి [illegible] న్నాడు.

"అలం[illegible] ర్కి పో."

"[illegible] [illegible] డికా?" అన్నాడు రిక్షావాడు.

"[illegible]"

"[illegible]"

"పోనీ [illegible]."

పో[illegible]న్నాడు.

"అనంత[illegible] [illegible]"

[illegible] చుట్టూ చూశాడు.

అడవాళ్ళ లేదు.

[illegible] రిక్షా ఎక్కాడు. రిక్షా వాడు [illegible] చూశాడు.

"పోనీ."

"యాడికి?"

అనంతం వెర్రిగా చూశాడు.

"అదే [illegible] తెలుంలేదు"

రిక్షా [illegible] కదిలింది.

"[illegible]"

"ఎక్కడికి?"

రిక్షావాడు రహస్యంగా చెప్పాడు

"మంచి యువతులున్నారు."

అనంతం [illegible]గా "[illegible]" అన్నాడు

రిక్షా వాడు ఉషా[illegible] తొక్కాడు. గుడిసెల దగ్గరగా ఆపాడు.

"[illegible]డు మవ్వే ఇక్కడికి తీసుకురా."

రిక్షా వాడు వెళ్ళాడు.

"పాతికరూపాయలు అయితలాము" అన్నాడు తిరిగివచ్చి

"యాభయి యిస్తాము రాత్రంతా వాతో [illegible]."

రిక్షావాడు మళ్ళీ వెళ్ళాడు. ఇరవై ఏళ్ళ యువతితో తిరిగి వచ్చాడు.

"[illegible]"

[illegible] కిజరిగాడు ఎక్కికూర్చుంది

రిక్షా వాడు పోనిచ్చాడు.

అనంతం దారిపొడుగునా ఆమెనే చూస్తూ కూర్చున్నాడు

[illegible] జన్మతో పోల్చుకున్నాడు.

"నవ్వు" అన్నాడు.

ఆమె నవ్వింది. పరీక్షగా చూశాడు.

సీరజమ్మలా బుగ్గలు సొట్టబడే [illegible] లేదు.

"గుడ్"

రిక్షా బజారులోకి పోతోంది.

"[illegible] కాదు. రైల్వేగేటువైపు పోనీ"

"మీ ఇంటికి కాదా?" అంది ఆమె

"[illegible]దు"


"స్నేహితుడి రూంకా?"

"కాదు."

"మరి?"

"చెబుతాగా?"

రైలు గేటు దాటింది రిక్షా.



'[illegible] పైకి పోనీ.'

'[illegible] పోయాయి. చంద్రుడు [illegible] పైకి వచ్చాడు.

[illegible]

[illegible] లోపల [illegible].

"[illegible]"

[illegible].

"[illegible]."

[illegible].

[illegible] వెళ్ళిపోయాము

"[illegible] ఎందుకు తీసుకొచ్చావు?"

"[illegible], శయనమా?"

"[illegible]"

"[illegible]?"

"[illegible] ఇళ్ళకే తీసుకుపోతారు."

అనంతరం ఆమెకేసి చూస్తున్నాడు.

[illegible] రెండు చేతులు చాచి ఆమెను ఎత్తుకున్నాడు.

ఆమె [illegible] వేసింది.

"గాలిలో తేలిపోదామా!"

ఆమె నవ్వింది.

రోడ్డమ్మట నడిచారు.

"చలిగా వుంది" అంది.

"అందుకే వేడి కౌగిలింత"

"దింపండి"

"ఊహుఁ"

"ఎంత దూరమిలా?"

"ఇప్పాగా చల్ మోహన్ రంగా అంటూ పోదాం."

"నేను రాలేను బాబు."

ఆగిపోయాడు. దింపాడు.

కొబ్బరి తోటలోకి పోయారు.

"కూర్చో."

ఇసుక దిబ్బమీద కూర్చుంది.

పక్కన కూర్చున్నాడు.

కాళ్ళులాగి ఒళ్ళో పడుకున్నాడు. పమిట ముఖాన కప్పుకున్నాడు.

వేళ్ళతో ఇసుకలో గీతలుగీస్తూ కూర్చుంది.

"నీ పేరు."

"పంకజం"

"అంటే."

"...మిటంటే!"

"పంకజము ..."

లేచి నిల్చుంది. అతని వంక చూసింది.

తెల్లచీర పాలసముద్రంలా వుంది. ఆ పాలసముద్రంలో నిల్చిన శిల్పంలా వుంది ఆమె. వెన్నెలలో మెరిసి పోతూ.

ఆమె నడుస్తుంటే ఒక సౌందర్య ప్రవాహం కదిలిపోతున్నట్లుంది.

మల్లెపూలు గాలికి కదిలిపోయాయి.

"తెల్ల చీర కట్టుకున్న దెవరి కోసము.

మల్లెపూలు పెట్టుకున్న దెవరి కోసము"

పంకజం నవ్వింది.

"ఈ రాత్రంతా ఇక్కడేనా?"

"...ం! ఈ తోట నా స్నేహితుడిదే!"

చౌకరకం పౌడరు వాసన గుప్పుమంది.

నీరజమ్మ బుగ్గలు కొరికి నిద్ర పోయి వుంటాడు ఫలానావాడు.

"మీరేం చేస్తూంటారు?"

"అంటే ఉద్యోగమా?"

తలూపింది.

చెప్పాడు.

"ఎంత మీ జీతం!"

"ఎనిమిదొందలు"

జేబులు తడుముకుని బ్రాంది బాటిల్ తీశాడు

గొంతులో పోసుకున్నాడు.

"ఊఁ"

"అలవాటు లేదు"

"అలవాటేమిటి?"

దగ్గరకు లాక్కొని బలవంతాన నోరు తెరిచి పోశాడు

"అబ్బ" దగ్గింది.

పర్సు తీశాడు. భార్య ఫోటో నవ్వుతు కనిపించింది. చప్పున మూశాడు.

"తీసుకో."

పర్సు విసిరేశాడు.

తీసుకుంది తెరిచి చూసింది.

"యాభయ్యేగా ఇస్తానంది?"

"అయితే!"

"ఇంతలో తొంభై వున్నయ్."

"పరవాలేదు తీసుకో."

ఆమె కృతజ్ఞతా పూర్వకంగా చూసింది.

నీరజమ్మ మొగుడిచేతుల్లో వాలి పోయి వుంటుంది

ఏక్స అణువణువునీ స్పృశిస్తూ ఆనందిస్తూ వుంటాడు

"మీ భార్య లేదా ఇక్కడ?

"నీకెలా తెలుసు"

కిలకిలా నవ్వింది

"ఉంటే మీరు నాకోసమెందుకొస్తారు!"

"ఏం, ఉంటే రాకూడదా!"

ముందుకు జరిగి కుచ్చెళ్ళు లాగేశాడు చీర చేతుల్లోకి వచ్చేసింది.

సముద్రంలా చీర అతనిమీద పడింది. తీసి ఉండచుట్టాడు.

లంగాతో - దేవకన్యలా వుంది.

ఆమె ఒళ్ళు దాచుకోటానికికూడా ప్రయత్నించలేదు

పట్టుకోబోయాడు

పరుగెత్తింది కిలకిలా నవ్వుతూ.

చెట్టుచాటున నుంచుని దగ్గరికి

● రోగి : నన్ను చూడ్డానికి చాలా శ్రమ తీసుకున్నారు చాలా థాంక్స్!

డాక్టరు : అఁ! దాందేముంది అయినా మిమ్మల్ని చూడ్డానికి రాలేదులెండి. పక్కవీధిలో ఇంకో పేషంటున్నాడు. ఒక్కదెబ్బతో రెండు పిట్టలు- హా.. హా .. హా...
(ఇది విట్టు.)

తాగాకే కథుముచ్చుటూ కేతులు వేశాడు.

'నాకంటే నీదే ఎక్కువ సంపాదన'

పెదవులు కలిపాడు. కౌగిలింతలు పెట్టాడు బలమంతా ఉపయోగించి కౌగిట్లోకి హత్తుకున్నాడు ఊపిరాడక సుఖం మరో వైపుకు తిప్పింది.

"అందరు మీలా ఇవ్వరు"

"అందరికీ ఇలా సుఖమివ్వద్దూ"

"అందరూ మీలా సుఖాన్ని పంచుకోవద్దూ"

"మీకు పెళ్ళాముందా!"

"ఆఁ, నామమాత్రానికే—"

"అంతే!"

జాలిగా చెప్పింది

"బుగ్గలు కొరకెయ్యనా!"

"మీ సంపాదన అంతా ఇలా ఖర్చు చేస్తారా!"

ఆమె బరువుగా ఊపిరిపీలుస్తున్నది.

ఎక్కడో దూరంగా రైలు వెళ్ళిపోతున్న చప్పుడు.

ఆమె ఒడిలో పడుకుంది.

పక్కనే పడుకున్నాడు.

"టైమెంతయిందో"

"ఏమో, వాచి పెట్టుకురాలేదు"

"ఎందుకని?"

"దాన్ని చూస్తే నాకు కోపం"

అమాయికంగా చూసింది.

"నీ జీవితం ఖర్చయిపోతున్నది" అని చెబుతుంటది. అందుకు కోపం.

"భలేవారే"

ఉప్పెనలా మీద పడింది.

అతనిలో సముద్రం పొంగింది.

ఉద్రేకంతో ఆమె అధరాలు కంపిస్తున్నాయి. తొడలమీద చేతులుపెట్టి అదిమిపట్టాడు.

ఒక్క క్షణం.

శరీరమంతా అణువై ఆ అణువు ఒక విచిత్రమైన అనుభవంతో అత్మయింది.

"అబ్బా" మత్తుగా అంది.

"ఏమిటి!"

"ఆనందం"

"క్షణికమేగా!"

నవ్వింది.

"శాశ్వతం చేయండి"

ఆమె తొడలపైన తొడలు, పెదవులపై పెదవులు - కళ్ళల్లో కళ్ళు - ఈ సంత్రంలో ఒకనాటి అతిథి.

"పంకజం" కలలోఉంది వలవరించాడు.

మత్తుగా పడుకుంది.

అతని అనుభవంకణాలు కణాలుగా విడిపోయి ఐక్యమౌతున్నది.

నీరజమ్మా— నీ—

ఎన్నేళ్ళుగా ఫలానావాడు—


ఆమాట కొస్తే తనుమాత్రం తన భార్యని—

ఈ రోజు మాత్రం కొత్తగావుంది.

ఈ ఆనందం ఖరీదు తొంభై రూపాయలు.

*

"హలో, గుడ్ మార్నింగ్"
ఎక్స్ విష్ చేశాడు.
ఉదయం వస్తుంటే వీడిశకువ మేమిటి మధ్య!
"గుడ్ మార్నింగ్"
"రాత్రి మీరు లేరా !"
"లేను. స్నేహితుడితో సినిమా కెళ్లి అక్కడే పడుకున్నాను."
"ఎక్కడ, సినిమాహాల్లోనా !"
జోక్ కి పకపకా నవ్వాడు.
"కాదు. స్నేహితుడింట్లో !"
"అమ్మాయి ఇప్పుడప్పుడే రాదా ఏమిటి ?"
"రావాలి. ఇవ్వాళో రేపో."
లె పలికి పోయాడు.
పక్కమీదున్న భా ర్య ఫొ టో మకి తగిలించాడు.
"హలో, డియర్, ఆ వంకజాన్ని చ్చి ఇంట్లో పెట్టుకోవాలమంది. మంటావు!" అన్నాడు.
భార్యఫోటో మాట్లాడలేదు.
డ్యూటీ – డ్యూటీ –
టైం చూడక తప్పలేదు.
పది కాంగానే ఆఫీను.
వెధవ ఆఫీను.
తను కనుక ప్రధానమంత్రయితే ఈ ఆఫీసులన్నింటిని తీసిపారేస్తాడు.
కానీ, కాదు. కనుక ఆఫీసుకు పోయాడు.
"ఫోన్ సార్"
ఆఫీసుకు రాగానే మొ ద లు – ఫోనులు– టె లి గ్రా ము లు – ఉత్త రాలు–
"హలో"
"హలో"
"అనంతంగారేనా !"
"–గారే"
"నేను "ఎక్స్"సి"
"ఊఁ"
"ఒ సారి వస్తారా!"
"మీా ఆఫీసుకా! రామబాబు నాకు భయం."
ఎక్స్ పకపకా నవ్వాడు.
"మ రే ం భయంలేదు రండి. అంతు—"
ఏమిటంత కష్టంతు. అం దు లో తనకో !
"ఏం వస్తారా."
"అలాగే"
ఫోను పెట్టేసి లేచాడు.
"రండి. రండి. కూ ర్చో ం డి. కాఫీ– టీ–"
ఎక్స్ స్వాగతం చెప్పాడు.
"నో. థాంక్స్. ఏమిటంతఅర్జంటు పని."
"మీా పోర్సెట"
"పగ్గా!"
"ఎస్. సార్, డబ్బుపెట్టుకుంటారే పర్సు. ఏదీ!"
అనంతం జే బు లు తడుముతు న్నాడు.
"ఇంట్లో వుందేమో!"
"ఉందని గట్టిగా చెప్పగలరా!"



'ఉంటే ఉంటుంది. ఎక్కడికి పోతుంది!'

'ఆఖరుసారిగా దాన్ని మీ రెప్పుడు చూశారు!'

'నిన్న ప్రొద్దునం ఏం!'

ఈ పర్సు మీదేనా.'

అనంతం ఉలిక్కిపడ్డాడు.

ఎక్స్ – చేతిలో పర్సు – రాత్రి తను వంకజానికిచ్చిన పర్సు – మిల మిల మెరుస్తున్నది.

తనదే!

వీడికెలా దొరికింది!

'ఆశ్చర్యపోతున్నారా! ఈ పర్సు మీదే. కాదా?'

అనంతం వణుకుతున్న చేతులతో తీసుకున్నాడు.

చూశాడు.

లోపల విజిటింగ్ కార్డు. భార్య ఫోటో.

రాత్రి వంకజానికిచ్చిన తొంభై రూపాయలు–

'మీ కెలా దొరికింది?'

ఎక్స్ నవ్వాడు గర్వంగా.

'దొరకలేదు. పట్టుకున్నాము'

అయోమయంగా చూశాడు.

'ప్రొద్దున వ్యభిచారగృహాలమీద దాడిచేశాం. ఒక గుడిశలో ఒక చిలుకలకొలికి దగ్గర దొరికింది.

మొన్నరాత్రి మీరు సేమ పేశాడేం. కవుడ్ మీరు దానిదగరకు వెళ్ళ లేదు (ఒకవేళ వెళ్ళారేమో అనుకో టానికి) నిన్నరాత్రి మీరు మీ స్నేహితుడితో కలిసి సినిమాకివెళ్లి అక్కడే వడుకున్నారు. అవునా! మరి ఈ వర్స్ ఎలా వచ్చింది! దబాయిం చాను.

దొంగతనం చేశానని ఒప్పేను కుంది.

"ఇనస్పెక్టర్—"

"అవునుసార్. ఏయ్ వైవ్ వాట్ ఈ, దాన్ని తీసుకురా—"

తెచ్చాడు.

వంకజం.

తెల్లచీర ఇసుకలోపడి పొర్లాడి మురికలయింది,

మల్లెపూలు వడిలిపయి.

తీక్షణంగా చూసింది.

తల వంచుకున్నాడు.

"ఈ దొరసానే మీ వర్సు దొంగ తనం చేసింది—"

మాట్లాడలేకపోయాడు.

కాని గుండె అలసిపోయి పిక్కింది,

నిజం ఎందుకు చెప్పలేదు!

ఎందుకు? ఎందుకు?

"ఆడవాళ్ళుకూడ పిక్ పాకె టింగ్కి తయారరెతై ఇహ మేం చావాల్సిందే"

ఆవంతం బలంగా మాటలు కూడ తీసుకున్నాడు,

"ఇనస్పెక్టర్, చిన్న రిక్వెస్టు"

"ఏమిటి"

"ఆమెను వదిలేయండి"

"వ్వాట్"

ఎక్స్- అదే ఇనస్పెక్టర్ కోరు తెరిచాడు

"అవును. ఇందులో నా పొర పాటుకూడా వుంది నా అజాగ్రత్త కూడా వుంది అదీ గాక ఈ కోర్టులు తిరగటం నా కిష్టం లేదు"

ఇనస్పెక్టర్ ఒకక్షణం ఆలోచిం చాడు

"ఆల్ రైట్. మీ కోరికవ్రేకా సింది. ఏయ్ అమ్మాయ్, అయన మంచివాడుకనుక నిన్ను వదిలేయ మన్నాడు బుద్ధిగా బ్రతుకు. అయినా మన భారతదేశంలో స్త్రీలు ఇలా తయారవుతున్నారేమండీ—"

అన తం వినిపించుకోలేదు. అతని కాళ్ళక్రింద భూమి కంపిస్తున్నది, రాత్రి అమె యిచ్చిన సుఖానికి విలువ—!

సూటిగా ఆమెనంత చూడలేక పోయాడు

మనసులో ఎంతో చెప్పాలనుంది, కాని అతని గొంతులో కంఘం అడ్డుపడింది,

భయంకరమైన మూగతనం ఆవ రించింది.

క్రమంగా అతని మనసులో "నిజం" నిద్రపోయింది,

"వస్తాను, ఆఫీసులో వనుంది"

"ఓకే"

తలవంచుకుని వెళ్ళిపోయాడు"

●●●

'నా హృదయం'

— మా డా

నా హృదయం! నా హృదయం!
కష్టాల్లో కాకదీరి

కరకెక్కిన నా హృదయం
క్రోధంతో - ప్రతీకారభావంతో
జీరలేని నా గొంతుక
పాడుచున్న ప్రతి గేయం
భావకలిత హృదయాన్ని
స్పందించే వజ్రకిణం
నా హృదయం! నా హృదయం!

కుమ్మరావ కుండవోలె
కుమ్ములోని వంగవోలె
కుములుతోంది నా హృదయం!
బుగులుతోంది నా హృదయం!!
నా హృదయం! నా హృదయం!

తోకతొక్కిన త్రాచువోలె
నిరుజిమ్మిన నిప్పువోలె
బుస్సుమని బుసగొట్టును
అణగారును బూడిదగును
నా హృదయం! నా హృదయం!

ఈ విపంచిని వాయించనివేవిలేవు - ?
ఈ విపంచిని మోగించనివేవిలేవు - ?
మీటించిన ఖంగుమనును
మూలనిడిన మరుగుపడును
నా హృదయం! నా హృదయం!

ఒకప్పుడు ఎడమార్గం
ఒకప్పుడు పెడ మార్గం
ఎడా పెడల మార్పిడిలో
సజావుగ సాగలేదు
సంకుచితమైనట్టిదిదే
నా హృదయం! నా హృదయం!

కాని,
ఎన్నడు నిస్పృహ చెందక
మరెన్నడు నిరాశ చెందక
పర్వతాలు కరిగించే
విశ్వశక్తి మహాశక్తి
నా హృదయం! నా హృదయం!

పనికిరాని పరిజ్ఞానం

బంగారానికి ఎప్పటినుంచి విలువ కలిగింది?

ఆదినుంచి బంగారానికి బంగారం లాంటి విలువుండేది. జెనిసిస్‌లో ఇలా వుంది:

"ఏడెన్లో వున్న నది వద్దగల హావిల్లా ప్రాంతంలో బంగారం శ్రేష్ఠమైనది." అలా అనేవేల ఏళ్ళ కిందటే ఏడమ్ బంగారపు విలువని ఊహించేడు.

●

పక్కా ఇంగ్లీషు వాడయ్యుండీ, షేక్స్పియర్ తన నాటకాల్లో టీ గురించి ప్రస్తావించలేదేం?

ఎందుకంటే–అలాంటి పానీయాన్ని తాగి ఎరగడు గనక! 1637వ సంవత్సరం లండన్లోకి 'టీ' పరిచయమైంది — షేక్స్పియర్ స్వర్గస్థుడైన ఇరవైఏళ్ళ తర్వాత!

●

మనిషి మెదడు బరువెంత?

మూడు పౌనులకన్నా కొంచెం ఎక్కువ బరువు. సాధారణంగా మగ మెదడు, ఆడ మెదడుకంటె కొన్ని ఔన్సులెక్కువ బరువుంటుంది. అలా అన్నప్పటికీ ఆడవాళ్ళు వర్రీ కానక్కర్లేదు. ఎందుకంటే మెదడు సైజుకీ – తెలివి తేటలకీ అసలు సమ్బంధమేలేదు. పై పెచ్చు ఇడియట్స్ అడ్డంత పెద్ద మెదడులు కలిగి వుంటారని ప్రతీతి.

●

ఇంతవరకు సృష్టించిన సుదీర్ఘమైన మోషన్ పిక్చర్ ఏది?

ఇప్పటివరకు ఛాంపియన్‌గా నిల్చినది: గాన్ విత్ ది విండ్. ఇది మూడు గంటలా 40 నిమిషాలపాటు నడుస్తుంది. టెన్ కమాన్(డ్)మెం(ట్)స్ ద్వితీయ స్థానాన్నం

రిస్తుంది. 3 గంటల 18 నిమిషాలు తీసుకుంటుంది. ఇక మూడోది జెన్‌హార్-తన కథ విప్పి చెప్పడానికి 3 గంటలా 33 నిమిషాలు తీసుకుంటుంది.

●

రోజుకి మూడుసార్లు భోజనాలు [స్క్వేర్ మీల్స్] మీకు మంచిదేనంటారా?

ఒకేసారి మీరు తినే ఒకే మొత్తం అన్నాన్ని ఆ రోజుకి మూడు, నాలుగుసార్లు కింద ల్లా నమిలి మింగితే మరీ మంచిదని కొందరు ఆరోగ్య శాస్త్రజ్ఞుల అభిప్రాయం. అప్పుడప్పుడూ అలతి అలతిగా తినకుండా, ఒకేసారి బిగ్ మీల్‌ని తినడంవల్ల హృదయానికి, రక్తనాళాలికి హానికరమని ఆరోగ్య నిపుణుల ఆలోచన.

●

అన్నిటికన్నా పెద్ద జంతువేది?

నీలి తిమింగలం. నూరడుగుల పొడవు, నూటాయాభై టన్నుల బరువు: పెద్ద డినోసార్ (ఒక జాతి జంతువు) కన్న రెండింతలు పెద్దది. ముప్పై ఐదు ఏనుగులకన్నా బరువు ఐనది.

●

మొటమొదట భూమి గుండ్రంగా వుందని ఆలోచించిన పెద్దమనిషి ఎవరు?

మూడొతుం గ్రీకు వేదాంతి పైథాగరస్ అనేవాడు! (క్రీ. పూ. 6వ శతాబ్దం. అనాదినించి మేధావులందరూ భూమి గుండ్రంగా వుందని చెప్తూ వస్తున్నారు. ఆ సిద్ధాంతం చెప్పినట్లు - ఖచ్చితంగా గుండ్రంగా వుందదని, ధృవాల దగ్గర కాస్త చదునుగా వుంటుందని మొదట చెప్పినవాడు న్యూటన్ మహాశయుడు!

— మోనీ.

కుక్కపిల్ల - రిక్షావాలా

ఎండ తీవ్రంగా కాస్తోంది. రోడ్డుపై తారు మేఘాల్లా వ్యాపించింది. ఓ కుక్కపిల్ల తారుకు అంటుకుపోయి — మొసలి చేత చిక్కిన గజేంద్రుడిలా మొత్తుకుంటోంది. దాని గోడు ఆలకించే దేవుడే లేదు.

దాన్ని చూచి నవ్వుతూ కొందరు తీద్దామని సంకల్పించి, తారు వంటికి బట్టలకు అంటుకుంటుందనే బిడియంతో కొందరు; అయ్యో పాపం! అనుకుంటూ కొందరు వారి వారి దారిన వాళ్లు పోతున్నారు.

ఖాళీ రిక్షా తోలుకొని పోతున్న రంగడు కుక్కపిల్లని తారునుండి వదిలించి చెట్టునీడన చేర్చాడు. అప్పన్న టీ కొట్టులో ఓ అరకప్పు పాలు అప్పుగా తెచ్చి కుక్కపిల్ల నోట్లో పోశాడు. దాన్ని సైకిల్ షాపు సాయిబు ఖుద్రా దు సాక్కోవాలని మక్కువపడి షాపులోకి తీసుకపోయి కిరసనాయిల్ అంటించి తారంతా ఊడబెరుకుతున్నాడు. రంగడు ఒక ప్రాణిని బ్రతికించానని సంబరపడ్డాడు.

రంగడి కడుపులో పేగులు ఆకలి[illegible]స్తున్నాయి తలపాగా వదిలించుకొని ఒంటికి అంటుకుపోయిన చినిగిన బనీను ఊడబెరికి పేగలి[illegible] పిడిచి రిక్షా హేండిల్ కి ఆరేశాడు. బీడీ ముక్క కోసం నిక్కరు జేబీలన్నీ తారాడితే [illegible] చిన్న ముక్క దొరికింది. అప్పన్న కొట్టు దగ్గర బీడీ ముక్క అంటించుకుని దమ్ము లాగాడు. ఈ రోజు తను ఉదయం మొదలు ఒంటి గంట దాకా ఊర్లో ఉన్న వీధులన్నీ తిరిగాడు. ఒక్క బేరం కూడా తగల్లేదు. "పొద్దున్నే ఏ శనిగాడి ముఖం చూశానో [illegible] ముఖం చూ[illegible] ఓనోణ్ణి, [illegible]గా తిట్టుకున్నాడు!

దూరం నుంచి ఓ లక్షపాటి పెద్దమనిషి నడుచుకుంటూ వస్తున్నాడు. ఆశగా చూశాడు రంగడు. రిక్షా కావాలేమో అని తప్ప. ఇ[illegible] [illegible]కి భాగ్యం అనుకున్నాడు.

పోలి వెంకట నరసారెడ్డి

'రిక్షా కావాలా బాబూ' అంటూ ఆ పెద్దమనిషి ఎదురుగా రిక్షా తీసుక పోయాడు.

'అం ఎంత తీసుకుంటావ్ ?'

'మెయిన్ రోడ్డుకే కదు బాబూ'

'ఔను'

'ఒకటిన్నర రూపాయివ్వండి.'

'అదంతా కుదరదోయ్. సరిగ్గా చెప్పు. దాబుగా బెదిరించాడు.

'పోనీ ఒకటింపావలేనుకో బాబూ' ఆఖరి రేటు చెప్పేశాడు.

'అబ్బో! ఒకటింపావల్ రూపాయా!'

'ఔను బాబూ. ఇక్కడికి అరుమైళ్ళుంది అదీ ఒకే ఎక్కుడు, ఎదురుగాలి. మీ రిచ్చే ఒకటింపావలుకు హోటల్లో ప్లేటు భోజనంకూడా రాదు బాబు. ఇక ఇంట్లో భార్య, బిడ్డలు, రిక్షా బాడిక్కి ..' తల గోక్కున్నాడు.

సరే, సరే! ఒక్క రూపాయికి వస్తావా రావా! చెప్పు.

ఒక్క రూపాయికి మెయిన్ రోడ్డు పోయేందుకు ఏ రిక్షావాడూ ఒప్పుకోడు. కానీ, పొద్దున రిక్షా బయటికి లాగేప్పుడు 'నూకలేవుమామో' అంది నిండు గర్భంతో ఉన్న పెళ్లాం'

'నాయనోయ్ బజ్జీలు తేవాల' అన్నాడు మూడేళ్ళ కొడుకు.

'ఎక్కుబాబు' అన్నాడు రంగడు.

రిక్షా సాగిపోతోంది.

రిక్షావాడు తనకు లభించే ఒక్క రూపాయి ఆదాయానికి, ఆ పూట ఖర్చుకి బేరీజు వేసుకుంటున్నాడు. 'ఒక్క రూపాయ! కుంతీ కుమారుల్లా నూరు నయాపైసలు! లెక్కకు దిక్కులేనన్ని అన్నీ కలిపి ఒక్కపూట బతేనికి గతిలేదు. ఏం కాలమో అన్నీ పిరమే. ఈ ఒక్క రూపాయలోనే — నూకలు, మిరపకాయలు, ఉప్పు, చింతపండు, యరగడ్డ, శెనగబేడలు... అన్నీ.'

'వోయ్ రిక్షా ఇదో ఈ మలుపు తిప్పు... అం నిలువు ఇదే మా యిల్లు' అన్నాడు ఠీవిగా దిగుతూ.

రంగడు తన ఎక్కుతున్న ఎత్తైన మేడనీ, ఖద్దరు బట్టలో ఉన్న నిండైన ఆకారాన్ని గూచాడు. గుండైన ముఖం, గండు బల్లికిలా గవదలు, మొండేనికి అంటుకు యిన తల కాయ, ఠీవిని కనబరచే బొద్దు మీసాలు, తెల్లబడియున్న కనుబొమలు చూచాడు. ఇతడే రావచ్చు ఈ తూరి ఎలక్షన్లో ఓడిపోయిన సుబ్బరామయ్య అనుకున్నాడు. ఇంతకుముందు అతణ్ణి గురించి కొన్ని కట్టుకథలు విన్నాడు. పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ని కొట్టాడని అతడి ప్రతిపక్షీయుల గొంతులు కోయించాడనీ పైన మినిష్టర్ల అండ ఉంటంవల్ల ...

'ఇంద తీసుకో' జేబులోంచి అర్ధ రూపాయిబిళ్ళ తీసి ఇవ్వబోయాడు.

అర్ధరూపాయే కనపడ్డంతో రంగడి కాలే కడుపు గర్జించింది.



"ఏంటి బాబూ, అర్ధరూపాయిస్తే ఏం చేసుకోమ?"

"ఏమైనా చేసుకోవోయ్."

"అదికాదు బాబూ..."

"ఏదీ కాదు. ఇది కావాలా, వద్దా చెప్పు" విసుక్కుంటూ అన్నాడు.

"సరిగ్గా ఒక్క రూపాయ యిచ్చి వెళ్ళండి" రంగడి నోటి నుండి మాట కరుగ్గా వచ్చింది.

మాజీ ఎమ్. ఎల్. ఏ. సుబ్బరావయ్యగారి అహం కస్సుమంది. "లేకపోతే?" అన్నాడు కనుబొమలెగరేస్తూ.

"మాట తప్పినోళ్ళవుతారు."

"నోర్ముయ్! వెధవ రిక్షా ముండా కొడుక్కి ఇంత పొగరా!...రే కొండా! కిణ్ణి బయటికి గెంటు ముందు" నిప్పులు గక్కుతూ లోపలికెళ్ళాడు.

కొండయ్య ప్రాకితే చుక్కబ

చూపించేందుకు సిద్ధంగా ఉన్నాడు రంగడు.

కొంత అనుభవం సంపాదించి సుబ్బరామయ్యగారి దగ్గర బలుగా చేరాడు కొండయ్య.

సాధనంగా "వెళ్ళరా, నీకు తెలీదు!" అని సైగ చేశాడో ఏదో రహస్యాన్ని [illegible]

"ఎందుకు వెళతాను య్యా, నా రూపాయి నాకు [illegible] ఇప్పుడే వెళతా" అన్నాడు రంగడు మొండిగా.

"రేయ్ తెలివిలేని [illegible] ఈ ఊరికి [illegible] తగున్నావు. ఈ సుబ్బరామయ్యగారి పేరు ఎవ్వరూ [illegible] లేదు నా మాట [illegible] మర్యాదగా వెళ్ళు!" ఈ [illegible] చెప్పాడు.

"[illegible] తెలివిలేని గాడిదలాంటి ఇట్లాంటోళ్ళు కొండపోతూ ఉంటారు." ఈ రోజు [illegible] మామూలుగా [illegible] ఉండలేకపోవం. తన [illegible] వైపు, ఇంకో నిండు మనిషి [illegible] ఎట్లా [illegible] పడుతుంటుందో అని మరో వైపు, ఈ పెద్ద మనిషి చేసే అన్యాయం ఇంకో వైపు నిలువునా దహించి వేస్తున్నాయి.

రంగడన్న మాటలు [illegible] కూర్చున్న సుబ్బరామయ్యకి మామూల్గా గుచ్చుకున్నాయ్. తన మాటకి తిరుగులేని ఈ ఊళ్ళో పైకి [illegible] ఎదిరించేవాడు ఒక్కడూ లేడు. కాని యీ చిన్న రిక్షావాలా తనకు ఎదురు తిరగడమూ. [illegible] చేయాలని కొని "కొండయ్యా! ఇలా రా" అని పిలిచి ఏదో చెవిలో [illegible] చెప్పాడు.

కొండయ్య మళ్ళీ మామూలుగానే రిక్షావాడి దగ్గరకు వెళ్ళాడు.


"ఇదిగో రాధా [illegible] ఫోన్ చేసి పోలీసుల్ని పిలిపించు." అన్నాడు [illegible] సుబ్బరామయ్యగారు.


ఇంతవరకూ రిక్షావాడి [illegible] [illegible] చూస్తూనే వుంది రాధ. మొదట వాడి మొఖాన రూపాయి పారేసి పీడ వదిలించుకోవాలనుకుంది. కాని వాడి గర్వపోతు మాటలు చూశాక తనకి శాస్తి చేసి తీరాలని పోలీస్ స్టేషన్కి ఫోన్ చేసింది.

పోలీసుల పిలవమనడం, ఫోను గణగణలాడడం విని రంగడికి గుండె జారింది. ఒక్క రూపాయలకే వదులుకుని ఒక్కరోజు పనుని భాయపరచుకొని రిక్షాని ఇంటినుండి బయటికి నడిపించ [illegible]

"ఒరేయ్ దొంగ వెధవా, అప్పుడే రిక్షా ఎక్కడికి నీ వెళ్ళేది?" సుబ్బరామయ్య కంఠం కంచుగంటలా మోగింది.

"ఎవరయ్యా దొంగలు? మా లాంటి పేదోళ్ళ కడుపులుగొట్టి మిద్దెలు, మేడలు కట్టించుకున్న మీలాటో





దొంగలు. అందరికీ జరిగే అన్యాయానికీ, దాని ఆకలికీ, భార్యపై ఉన్న తన మమకారానికీ, సహనముకోచి, దొరికిన ఒక్క గంటలో ఒక్క రూపాయ కోసం, ఒక్క గంటంతా ఒగరుస్తూ రిక్షా తొక్కి తొక్కి అలసిపోయిన అతడికో నిజాయితీతో కూడిన ఆక్రోశం ఉనలుకొట్టింది. పోలీసులు కనపడగానే నిలువునా నీరయ్యాడు. దగ్గరగా పోగానే జేబు పక్కకు ఉద్దికుంది కాబట్టి పోలీసులు శోధిస్తున్నారు

సీటుకి దగ్గ రిస్టువాచ్! రంగడి గుండె జారినంత పనయింది.

'ఇదెక్కడిది నీకు?' పోలీసులు గద్దించారు.

'నాకు తెలీదు' కంపించే స్వరంతో అన్నాడు.

'నీకు తెలీకుండా ఇక్కడికెట్లా వస్తుందోయ్? పద స్టేషన్‌కు దొంగ నాకొడకా'

చేసిన పాపానికి ఘనవిజయం— చేయని నేరానికి శిక్ష. ఎంత విచిత్రమయింది ప్రపంచం. రంగడి నోటో తడి ఆరిపోయింది.

'నూకల్లేవు మామో' అంటోంది భార్య.

'నాయనోయ్ బట్టలు తేవాలె' అంటున్నాడు కొడుకు.

చేతులకు బేడీలు పడ్డాయి.

కళ్ళు వర్షిస్తున్నాయి

పోలీసు వెంట బందీగా నడుస్తున్నాడు. ఇళ్ళల్లోనుండి పిల్లా, పెద్దా వింతగా, వినోదంగా, హాస్యంగా చూస్తున్నారు.

కుక్కపిల్లని పిల్లవాళ్ళు, తోకకు తాడు కట్టి ఈడ్చుకపోతున్నారు.

అది కారులోవద్ద ఆ కుక్కపిల్లే తప్పిపోయింది.

తను?

□□□



మోనీ

1851 వ సం॥ అక్టోబర్ 19 వ తేదీన జార్జి ఇలియట్ సారా హెనెల్‌కిలా ఉత్తరం రాసేడు:

'ఎమర్సన్ నించి మిస్ బ్రెమర్ సంపాయించిన కథని తప్పనిసరిగా నీకు చెప్పాలి. ఎమర్సన్ దెయ్యాల్ని నమ్మకపోవడంతో కార్లైల్ కోపం నషాళానికంటుకుంది. ఎలాగైనా అతన్ని నమ్మిద్దామని లండన్‌లో ఘోరాలు జరిగే ప్రదేశాలన్నిటినీ— నైట్‌క్లబ్‌లూ, జిన్ షాపులూ, వగైరా— ఆఖరికి హౌస్ ఆఫ్ కామన్స్‌కూడా చూపించి, 'ఇప్పుడైనా దెయ్యం మీద నమ్మకం కుదిరిందా?' అని మాటి మాటికి ప్రశ్నిస్తూ వేధించేడు. అయితే ఎమర్సన్ అప్పుడేమన్నాడో పొందుపరచలేదనుకో.'

●

ఇప్పట్లో అతన్ని చూస్తే— ఇతనేనా తన యౌవనంలో 'లేడీస్ మేన్' అని పేరొందిన ప్రెసిడెంట్ డీగాల్ అనిపిస్తుంది. డిగోల్, అతని ప్రాణస్నేహితుడూ (మార్షల్ పీటైన్) ఒకే యువతులవెంట పడేవారట. దీన్నిగురించి అతన్నడిగితే అతను విసిరిన చమత్కారబాణమేమిటంటే— 'ఆఁ నిజమే. ఒక్కొక్కప్పుడూ పీటెయిన్, నేనూ కల్సి ఒకే ప్రదేశంలో వున్నప్పటికీ— ఒకే రాత్రి మాత్రం - కాదు.'

●

సోవియట్ యూనియన్లో దీన్నో కథగా చెప్పుకుంటారు:

స్టాలిన్ మరణశయ్యమీదున్నపుడు, కృశ్చేవ్‌ని దరికిపిల్చి – "నేను రెండు చీటీల్ని తయారుచేసేను. క్లిష్టమైన ఆర్థిక, రాజకీయ విధానాల్లో నువ్వేమైనా ఇరుక్కుంటే మొదటిచీటి విప్పు. నువ్వు నిజమైన ప్రమాదంలో ఇరుక్కున్నప్పుడు, నీ జీవితం ప్రమాదంపాలు కాబోతున్నప్పుడు రెండోచీటి విప్పు" అని ఆదేశించేడు. కొన్నాళ్ళకి ఒక ఆర్థిక విపత్తు ముమ్మరంగా వున్నప్పుడు– కృశ్చేవ్ మొదటిచీటి విప్పేడు. "నేను చేసిన ప్రతిదానిగురించి తిట్టు" అని వుంది. దాంతోటే హత్యాకారుడిగా, నియంతగా స్టాలిన్ ముసుగు తొలిగింది.

1964 లో క్రెమ్లిన్ పవరు పతనావస్థలో వుండగా కృశ్చేవ్ రెండో చీటీని విప్పేడు.

"రెండు ఉత్తరాల్ని తయారు చెయ్" అని వుంది.

●

డా. హ్యూగ్ హేంప్టన్ యంగ్ అనే విమతికెక్కిన పర్జన్ అన 'బస్ట్'ని అవిష్కరించడానికి వర్జీనియా యూనివర్సిటీకి హాజరయ్యేడు. మామూలుకంతు జరిగిన తర్వాత ఓ ఎలజవ్వని డాక్టర్ యంగ్ దగ్గిరిగావచ్చి, "ఏమండీ డక్టర్‌గారూ, మీ తెర తొలగించిన బస్ట్ చూడ్డానికోపం ఏభైమైళ్ళు పరిగెత్తి వొచ్చానంటే నన్ను 'ఎప్రిషెట్' చేస్తారు కదూ' అంది. అప్పుడే మెచ్చి మన డా. యంగ్ నమ్రతగా వంగి ఇలా జవాబిచ్చేడు: "మీ బస్ట్ చూడ్డానికి వెయ్యి మైళ్ళైనా రెక్కలుకట్టుకు వాలుతాను... సరేనా?"

●

విన్‌స్టన్ చర్చిల్‌కి గార్టర్ (Garter) బిరుద ప్రసాదం జరిగినప్పుడు – కొద్ది రోజుల్లోనే తక్కువ మెజారిటీతో ఓడిపోయేడు. అప్పుడతనిలా అన్నాడు –"చక్రవర్తిగారైతే నాకు గార్టర్ (Garter) ఇచ్చేరు గాని ప్రజలు నాకు "చెప్పు" (Shoe) నే ఇచ్చేరు."

●

"ఇండియాలో మీ రెన్ని సమస్యలతో సతమతమౌతున్నా"రని ఓ లండన్ జర్నలిస్ట్ నెహ్రూగార్నడిగేట్ట– అందుకతని సమాధానం: "నాలుగువందల మిలియన్లు."

●

1931 లో గాంధీగారు రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్‌కి వెళ్ళినపుడు– అతని దుస్తులగురించి ప్రశ్నించేర్ట– బ్రిటిష్ జర్నలిస్టులు. అప్పుడు గాంధీ శాంతంగా ఇలా అన్నార్ట– "మీరు 'ప్లస్ నాలుగు' ధరిస్తారు – మరి నేను 'మైనస్ నాలుగు' ధరిస్తాను"

□□●

తో టి

అసంతృప్తి

*** స్వామి చిత్రానంద**

లాటరీలో రెండు మొదటి బహుమతులు రావడంతో అతను ఒక్క రోజులో రెండు లక్షలకి అధికారి అయ్యాడు. ఓ పాతికవేలు ప్రభుత్వానికిచ్చి - భిక్షాధికారిని లక్షాధికారిని చేసినందుకు కృతజ్ఞత తెలపాలనుకున్నాడు. మరికొంత మొత్తాన్ని పాలక వర్గానికి విరాళంగా ఇచ్చి, ఆ పార్టీ శాశ్వత సభ్యత్వం సంపాదించాలనుకున్నాడు. ఆ నిర్ణయాలు తెలుసుకున్న ఆ పార్టీ కార్యవర్గం అతన్ని తమ కార్యవర్గ సభ్యుణ్ణి చేసుకొంది. అతన్నే, రాబోయె కార్పొరేషన్ ఎన్నికలకు కాబోయే పార్టీ అభ్యర్థి! అతని ఇల్లు, వేషం, పేరు, అన్నీ పూర్తిగా మారిపోయాయి

ఒక సుముహూర్తాన అతను - (క్షమించాలి. ఇక అతన్ని "ఆయన" అనడం న్యాయం, కాదా?) మొత్తం రొక్కహస్తంగా లాటరీ మంత్రికి అందచేయాలని నిశ్చయించుకున్నాడు. ఆ రోజే మంత్రిగారి జన్మదినం. జన్మదిన శుభాకాంక్షలు "ఆయన" తెలియజేసిన తరువాతనే మిగతావారు తెలియజేయాలనుకున్నారు. అందుకే ఎంతో ముందుగా వచ్చినా ముఖ్యమంత్రి తదితరులూ "ఆయన" రాకకోసం బయట నిరీక్షిస్తున్నారు. లాటరీ మంత్రిగారు హాల్లో వున్నారు. నగరంలో వున్న యితర మంత్రులు కూడా ముఖ్యమంత్రితోపాటు నిలబడి వున్నారు.

"ఆయన" బయల్దేరారని చెప్పడానికి ఒకతను మోటారు సైకిలు మీద వచ్చారు. పత్రికా విలేకరులు పుస్తకాలూ, పెన్సిళ్ళూ బయటకు తీశారు. ఫోటోగ్రాఫర్లు కెమేరాలు సిద్ధం చేస్తున్నారు. లాటరీ మంత్రి తప్ప, ప్రభుత్వం తరఫున పూలమాలలు వేయవలసినవారు ఆ మాలల్ని బుట్టల్లోంచి తీస్తున్నారు.

ఈ వుత్సవం చూడటానికి వచ్చిన జనం రోడ్డుమీదకు వచ్చేసి కారు రావడానికి వీలులేకుండా చేస్తున్నారు. ఆ జనాన్ని సమాధాన పర్చలేక పోలీసులు సతమత మవుతున్నారు.


బ్రహ్మాండమైన బారుమీద కారు మెల్లిగా జరుగుతూ వస్తోంది. ఆ కారుమీద జనం పుష్పవర్షం కురిపిస్తున్నారు. జయ జయ ధ్వానాలు చేస్తున్నారు. తెల్లటి పువ్వుల్లో వల్లటి ముఖం చూచాయగా అగుపిస్తోంది. అదుగో "అయన" అని అందరూ ఆ పూల రాసిలో వున్న ఆ అదృష్టశాలిని చూస్తున్నారు.

కారువచ్చి ఆగింది. లాటరీ మంత్రి గారి నౌకరు వెళ్ళి తలుపు తెరిచాడు. చిరునవ్వుతో "ఆయన" దిగారు. ముఖ్యమంత్రిగారు మందహాసం చేస్తూ, "ఆయన"తో కరచాలనం చేశారు. కెమేరాలు ధగ ధగ మెరిశాయి. ముఖ్యమంత్రి వెంటరాగా "అయన" లోపలకు వెళ్ళారు. "ఆయ నకు సింహద్వారం వద్దనే మంత్రి గారి యిద్దరు అమ్మాయిలు హారతి యిచ్చి స్వాగతంచెప్పారు. "ఆయన" హాలలోకి వెళ్ళారు. విలువైతున వున్న తమ ఫొటోక్రింద మంత్రి గారు మందహాసం చేస్తూ కూర్చున్నారు. అయన" నవ్వుతూ మంత్రి గారి దగ్గరకు వెళ్లారు. ఎవరో అందించిన పూలమాల వేశారు. ఇద్దరూ కరచాలనం చేసుకున్నారు. కెమేరాలు మళ్ళీ ధగ, ధగ మెరిశాయి. మరొకరు అందించిన చందనపు పెట్టె (లోపల పాతికవేల రూపాయలూ వున్నాయట!) మంత్రి గారికి ఇచ్చి నవ్వుతూ నమస్కరించారు కెమేరాలు చకచక్కమన్నాయి. కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి. ఆ కరతాళ ధ్వనుల్లోంచి ముఖ్యమంత్రిగారు ఉపన్యాసం ప్రారంభించారు

"మహాశయులారా! మనం ఈ రోజు యిక్కడ ఎందుకు సమావేశం అయ్యామో మీకు నేను చెప్పక్కర్లేదు చెప్పను కూడా. ఎదటువాడి జేబులోది తన జేబులోకి ఎలా వస్తుందా అని ప్రతివారు అనుకొంటున్న ఈ రోజుల్లో తనకు వచ్చిన రెండు లక్షల రూపాయల్లోంచి, పాతికవేలు ప్రభుత్వానికి యిస్తున్న మన మిత్రుడు—" అని పేరు తెలియక ఆగిపోయారు! అటూ ఇటూ చూస్తున్నారు.

"రఘునాథన్" అన్నారు ఎవరో ఎక్కడనుంచో.

"ఆ... ఆ ... రఘునాథన్ గారు ఎంతైనా అభినందనీయులు. ప్రతివారిలోను యిలాంటి త్యాగబుద్ధి ఉండాలి - ఏ ప్రభుత్వమైనా లోటు బడ్జెటును ప్రతిపాదించదు. ప్రస్తుత పథకం ప్రకారం మా ప్రభుత్వం ప్రతి నెలా 16 గుర్ని లక్షాధికారుల్ని



చేస్తున్నది! మన పెద్దలు చెప్పిన సోషలిజం యిదే! సంపద ఏ ఒక్కడి సొత్తూ కాకూడదు. అందుకే ఈ లాటరీలు తలపెట్టాము. దాన్ని విజయవంతం చేసిన మన ప్రజలకు ధన్యవాదాలు. ఈ రోజునుండి శ్రీ రఘునాధన్‌గారు మన పార్టీ శాశ్వత సభ్యులవుతున్నారు. వచ్చే కార్పొరేషన్ ఎన్నికకు ఆయన్ని పోటీలేకుండా ఎన్నుకొని, ఆయన్ని గౌరవించవలసిన బాధ్యత ప్రతిఒక్కరి పైనా ఉన్నది.”

అంతా చప్పట్లు—

అల్పాహారం తిందామని అంతా లోపలికి వెళ్ళారు.

రఘునాధన్‌గార్ని మాత్రం పత్రికా విలేకర్లు కదలనివ్వడంలేదు. రకరకాల ప్రశ్నలు వేస్తున్నారు. రకరకాల పోజుల్లో ఫొటోలు తీస్తున్నారు.

ఇంతలో ఒక పోలీసు యిన స్పెక్టరు వచ్చి "ఆయన" చొక్కా పట్టుకొన్నాడు।

"దొంగరాస్కెల్! ఎన్నాళ్ళు తిరుగుదామనుకొన్నావురా! తప్పించుకొని!" అని గదమా యించాడు.

అంతా నిర్ఘాంతపోయారు!!

ఇంతలో ముఖ్యమంత్రి, మిగతా మంత్రులు బయటకు వచ్చారు.

"ఏమిటిది?" అన్నారు.

"వీడు పెద్దదొంగసార్–" అన్నాడు యినస్పెక్టరు.

"అదేమిటి? ఈయన మన కార్యవర్గ శాశ్వత సభ్యుడు!" అన్నారు ముఖ్యమంత్రి.

"కాదు సార్! వీడు మన లాటరీ మంత్రి గారు కార్పొరేషన్ ఎన్నికల సభలో మాట్లాడుతుంటే జేబు కొట్టేసిన దొంగ" అన్నాడు యిన స్పెక్టరు.

"ఇంపాసిబుల్!"

"అసంభవం!"

"అన్యాయం!"

"ఇదేం ఘోరం!"

అంటూ అంతా రకరకాలుగా విస్తు పోయారు.

"కావాలంటే చూడండి – కేడీల ఫొటో ఆల్బమ్ – వీడు శుద్ధ కేడీ" అని ఫొటోలు చూపించాడు యిన స్పెక్టరు.

"మనిషిని పోలిన మనుషు లుండవచ్చు" అన్నారు ముఖ్యమంత్రి

● డాక్టరు : మిమ్మల్ని స్థిమితంగా ఉంచండి – ఆ పాడు సారా యే!


రోగి : (తాగిన మైకంలోనే) ఇన్నాళ్ళకు, నా తప్పేమీలేదని– అంతా సారాయిదేనని – మీరొక్కళ్ళు తెలుసుకు న్నారు. నన్నర్థం చేసుకున్నందుకు థాంక్సు.

● తండ్రి : [కొడుకుతో] నీ వయసులో అబద్ధాలు ఆడలేదు నేను.

కొడుకు: మరి ఏ వయసు నుండి మొదలెట్టారు?

(యాధాలాపం)

— ఆర్. వి. చలపతిరావు.



"కాని— నన్ను పోలీసువారు మాత్రం వుండరు. నేను ఒక్క జేబు దొంగనే కాదు నాకు తెలియని దొంగతనమే లేదు" అని రఘునాథన్ చెప్తున్నాడు.

"సార్ మీరు చాలా హాస్యంగా మాట్లాడతారండీ" అని శ్లాఘించాడు ఒక విలేకరి.

నేను నిజం చెబితే మీకు హాస్యంగానే వుంటుంది. ఎందుకంటే నేను డబుల్ గ్రాధికారిని కనుక—'

అంతా ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.

"ఏంటి? మీకు యింకా నమ్మకం కలుగలేదు... అయితే పూర్తిగా చెబుతా వినండి.

అంతా విశ్చేష్టులై పోయారు. రఘునాధన్ గారు కథ ప్రారంభించారు.

'నా అసలు పేరు రగ్గు— గ్గు, రగ్గు లో వేము ముగ్గురు స్నేహితులం ఏదో కూలి చేసుకొని బతికే వాళ్ళం. ఈ లాటరీ వచ్చేవరకూ కడుపులో చల్ల కదలకుండా లక్షలు గెలిచే వాళ్ళు కాని యీ లాటరీలు రాగానే, మాకూ ఓ టిక్కెట్టు కొనా

అని బుద్ధిపుట్టింది. అప్పుడు వాడి దగ్గర డబ్బులేవు. అందుకు నేనే, రెండు రూపాయలు పెట్టి రెండు టిక్కట్లు కొన్నాను. ఎవరికివచ్చినా చెరిసగం అనుకొన్నాం. మా స్నేహం అలా వుండేది. ఓ టిక్కట్టు వాడి కిచ్చాను. ఓ టిక్కట్టు నేను తీసుకు న్నాను. వాడి టిక్కట్టుకు మాత్రమే ఫస్టుప్రైజ్ వచ్చింది. నాకు వాటా యివ్వకుండా, నా చెల్లెల్ని రాత్రికి రాత్రి లేవదీసుకొని పారిపోయాడు. యిదంతా నాకు జరిగిన ద్రోహం అనిపించింది.

అన్యాయాన్ని అన్యాయంతోనే జయించాలనుకొన్నాను. పొట్టకూడా మాడ్చుకొని, కూలి డబ్బులతో లాటరీటిక్కట్లుకొన్నాను. ప్రతిరోజూ ఓ టిక్కట్టు అయినా కొనలేకుండా వుండలేకపోయాను. అదొక వ్యసనం అయిపోయింది. డబ్బులు లేకపోతే దొంగతనాలు కూడా చేసాను. సుమారు 20 వేల రూపాయల టిక్కట్లు కొన్నాను. నాకు బహుమతి వచ్చిన టిక్కట్టు లాటరీ మంత్రిగారి డబ్బుతో కొన్నదే. అందుకే ఆయనకు బహూకరించియిచ్చి, ప్రభుత్వంలో పలుకుబడి సంపాదించాలనుకొన్నాను. మీ పార్టీకి విరాళంయిచ్చి నేను రాజకీయవాదిని కావాలనుకున్నాను. ఈ రోజుతో నా పాత చరిత్ర అంతా తుడిచివేద్దామనుకున్నాను. కాని నావల్ల కావడం లేదు మీరూ, మీ ప్రభుత్వం అది చేయనీయదు. నేను దొంగమకనుక- నేను ఎందుకు దొంగనయ్యాను? నన్ను దొంగను చేసిందెవరు? మనిషికి ఆశను రేకెత్తించినమీరూ, మీ ప్రభుత్వం కాదా?... రేసుల్ని నిషేదిస్తామని వాగ్దానాలు చేసిన మీరే రేసుల్ని మించిన యీ లాటరీలు నడిపితే మిమ్మల్ని ఏం చెయ్యాలి? నేరాన్ని పురికొల్పిన ప్రభుత్వానికి ఆ నేరాన్ని శిక్షించే అధికారం వుండొచ్చా? చెప్పండి. తప్పెవరిది?

అంతా మౌనంగా నిలబడిపోయారు. సిగ్గుతో తలలు దించేసుకున్నారు.

"అవును. అదీ నిజమే"

"సంతృప్తికి, అసంతృప్తికి ఇంత వ్యత్యాసం వుంది" అన్న మాటలు మాత్రం ఎవరో మనస్ఫూర్తిగా అన్నట్లు వినిపించాయి— పెదవులు కదలకపోయినా...

□□□

పన్‌చాంగమ్

- 'తు,చ' తప్పకుండా పాటించడం అంటే "తూ" అనకుండా "ఛా" అనకుండా అన్న మాటలు విని ఆచరణలో పెట్టడం...

- "హలో" అన్నది మనకేమీ క్రొత్తదికాదు. ఆనాడు సీతమ్మ వారు కూడా "హల్లో! లక్ష్మణా" అని ఏడిచింది.

- రష్యాలో పనిచేయనివాడు ఎర్రని ఏగానీక్కూడా మారడు.

... ...

- జె. కె. కెన్నెడీగారి సతీమణి "జాకీ," "ఓనాసిస్" అనే గ్రీకు పెద్దమనిషిని పెళ్ళిచేసుకుందిట: ఆవిడ ఇల్లు బంగారంగానూ!

- మా ఆవిడ సాయంకాలం అల్లా పాటుపడితే, దొరుకుతుంది మాకు రాత్రి "సాపాటు".

- ఆస్ట్రేలియాలో మాజీ ప్రధాని ఒకాయన సముద్రంలో యీత కొట్టడానికని వెళ్ళి మరి కనిపించకపోతే, ఇహ! ఎప్పటు చూసినా 'కంగారే!'

- మా పెద్దమ్మాయి "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కేటరింగ్"లో రెండేళ్ళు విద్య నభ్యసించి యింటికి వచ్చేసింది. ఆమె వాలకం చూస్తే ఒక్కపిసరు ఆ చదువు ఆమె 'వంటపట్టి'లేదు. పరికదా, రెండేళ్ళు వ్యర్థమైనాయి అని మందలిస్తే, మామీద "కారాలూ, మిరియాలూ" నూరుతుంది.

- ఇంట్లో బండెడు పిల్లలు "కటకట" లాడుకున్నారని దొంగతనం చేస్తే, "కటకటాలే" గతి!

— జగ్గారావు.

జ్యోతి సంక్రాంతి

సినిమా పాటల పోటీ

రూ 350-00 ల విలువచేయు

బహుమతులను గెలవండి!

ప్రవేశ రుసుములేదు! అతిసులభము!!

మీ అభిప్రాయాలు నిర్మాతల దృష్టిలోకి

తీసుకురావటానికి మంచి అవకాశం

1. గౌరీ ఆర్ట్స్ ఫిలిమ్స్ వారి "దేవుడిచ్చిన భర్త"
2 రేఖా & మురళీ వారి "శ్రీ రామ కథ"
3. జగపతి పిక్చర్స్ వారి "అదృష్టవంతులు"
4. మధు పిక్చర్స్ వారి "మంచి మిత్రులు"

పాడే నిబంధనలు

1. పాటలను శ్రద్ధగా గమనిస్తూ పై చిత్రాలను చూడండి. సంగీత, సాహిత్య, సన్నివేశాల దృష్ట్యా పాటలు ఉత్తమంగా వున్నవనిపించే ఒక చిత్రాన్ని ఎన్నుకోండి. ఆ ఒక్క

చిత్రంలో అత్యుత్తమమనిపించే ఒక పాటగురించి, మీ కెందుకు నచ్చిందో సకారణంగా 15 పంక్తులకు మించకుండా వ్రాయండి.

2. అదే చిత్రంలో మీకు నచ్చని పాట యేదో కూడ ఆ కాగితంపైనే వ్రాయండి. దీనికి కారణాలు వ్రాయకూడదు.
3. కాగితానికి ఒక వైపునే వ్రాయండి. దిగువ మీ పేరు పూర్తి విలాసం వ్రాయండి.

* పై వాటిలో యే ఒక్క నిబంధనా యే మాత్రం అతిక్రమించకూడదు.
* సంపాదకునిదే తుది నిర్ణయం.
* జనవరి నెలాఖరులోగా మీ సమాధాన పత్రాలు 'జ్యోతి' కార్యాలయం చేరాలి. కవరుపై 'జ్యోతి పాటల పోటీ' అని వ్రాయాలి.
* ఏ కారణం చేతనైనా జనవరి 20 తేదీలోగా పై చిత్రాలలో ఏదయినా విడుదల కాకపోతే ఆ చిత్రం గురించి పోటీ పైనెలకు వాయిదా వేయబడుతుంది. మిగిలినవంతా మామూలే.

పన్నెండు బహుమతులు

ఒకో చిత్రం గురించి వ్రాసిన వాటిలో ఉత్తమమైనవి మూడింటికి, [మొత్తం పన్నెండు] బహుమతులు. పాతిక రూపాయలకు పైగా విలువచేయు గ్రామఫోన్ రికార్డులు, శ్రుతికి, మతికి ఆహ్లాదం కలిగించేవి. వీటి ఎన్నిక సుప్రసిద్ధ చిత్రసంగీత వ్యాఖ్యాత శ్రీ వి. ఎ. కె. రంగారావు చేశారు.

సీరియల్

గోమతి



ద్వివేదుల విశాలాక్షి

(గతసంచిక తరువాయి)

ఆ సంఘటనతో అక్కడి వాతావరణమే మారిపోయింది.

పాటలు పాడే ఆసక్తి అందరిలో సన్నగిల్లింది. అంతా నిరుత్సాహంగా సోఫాల్లో వెనక్కి చేరబడి కూర్చుండిపోయేరు.

తన కారణంగా అందరి ఆనందోత్సాహాలు అంతలో కరిగిపోవడం గోమతికి నచ్చలేదు. వాటిని తిరిగి పాదుకొల్పే ఉద్దేశంతో ఏదో చిన్న పాట అందుకొంది. గోమతి సంగీతం నేర్వలేదు కాని ఆమెది మృదుమధురమైన కంఠం ఆమె పాటలో శాస్త్రం లేకపోయినా లాలిత్యం ఉంది. ఆమె గొంతులో శక్తివుంది. ఆకర్షణ వుంది. ఆ చిన్న పాటని అంతా తన్మయతతో విని "చాలా బాగావుంది" అని మెచ్చుకొన్నారు.

60

అతిథులంతా వెళ్ళిపోయేసరికి పదకొండు గంటలయింది, అలసిపోయిన గోపాలం గోమతిని అంపకం పెట్టవలసిన బాధ్యత వున్నాదన్న మాటే మరచిపోయి సోఫాలో చేరబడి కళ్ళు మూసేడు.

అతడు కళ్ళువిప్పి చూస్తాడేమో, ఏదైనా మాట్లాడుతాడేమో అని పది నిముషాలపాటు నిరీక్షించింది గోమతి.

కాని అతడిలో కదలిక లేదు.

అది అలసటో, ఆలోచనో, నిద్రో ఆమె నిర్ణయించుకోలేకపోయింది. రాత్రి మీరుతున్నాది. తను ఇంటికి వెళ్ళవలసిన సమయం అయింది చెప్పకుండా వెళ్ళే మార్గంలేదు. లేగించి వెళ్ళినా బాగు దను. కాన మెల్లగా దగ్గి గొంతుక సరిచేసు కొంది

గోపాలం ధ్యానముద్రలో అలాగే ఉన్నాడు.

"నేను ఇంటికి వెళ్తున్నా మ" రెండు అడుగులు ముందుకు వేస్తూ అంది.

అప్పుడే తెలివివచ్చినవాడిలా కళ్ళు విప్పేడు గోపాలం.

"సారీ... గోమతీ! నీ మాటే

జరిగిన కథ

గోమతి, గోవిందు చిన్ననాటి నేస్తాలు. వారివి ఇరుగు పొరుగు ఇళ్ళు. వారి అల్లరికి వూరూ వాడా ఏకమయ్యేది.

ఇలా వుండగా గోమతి తండ్రి రామనాధం ఒకనాడు తల్లి దండ్రులులేని తన మేనల్లుడు గోపాలాన్ని యింటికి తీసుకు వచ్చాడు వాడిని పెంచి పెద్దచేసే భారం తనపై వేసుకున్నాడు గోమతిని వాడికిచ్చి పెళ్ళిచేయాలని రామ నాథం దంపతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు అతనికి పెద్దచదువులు చెప్పించారు కాని, గోమతి తన్నుగాక గోవిందును ప్రేమిస్తున్నదని భావించి గోపాలం ఆమెను పెళ్ళి చేసుకోనని చెప్పివేశాడు గోమతి పెళ్ళి గోవిందుతో జరిగిపోతుంది ఒకనాడు గోవిందు పని చేస్తున్న ఫ్యాక్టరీలో యాక్సిడెంటుకు లోనవుతాడు కృత్రిమపాదంతో హాస్పిటల్ నుండి యింటికి వచ్చాడు గోవిందు గోమతి జీవితంలోకి తిరిగి గోపాలం వస్తాడు పెద్ద హెూదాలో వున్న అతడు గోమతికి మంచి ఉద్యోగం ఇప్పిస్తాడు

గోపాలం ప్రవేశంతో ఊహించలేని అనేక మార్పులు రాసాగినై. దాంతో గోవిందు మనసు కకావికలమై పోయింది. గోవిందు నోదార్చాలని గోమతి ఎన్నో విధాల ప్రయత్నిస్తూంది —

మరచిపోయేను వద. . వద... మా ఇంటి దింపివస్తాను" అన్నాడు

"నీకెందుకు శ్రమ డ్రైవరుతో చెప్పు, దిగబెడి వస్తాడు!"

"ఇటువంటి సమయంలో నిన్ను ఒంటరిగా పంపడం ఇష్టం లేదు గోమతీ! ఉన్నంటే ఏదో ఒక పనిమీద వాడూ తిరుగుతూనే ఉన్నాడు ఏమంత దూరం కాదు నేను స్వయంగా వచ్చి దింపి పోతానని గోవిందుతో చెప్పేను. మరి మాట నిలుపుకోవద్దూ" అంటూ బయలుదేరాడు గోపాలం.

మారుమాట లేకుండా గోమతి కారులో కూర్చుంది. గోపాలం పోర్టికోలోంచి కారు బైటికితీసేడు. నౌకరు గేటు తాళాలుతీసి పక్కగా నిలబడ్డాడు.

"నేను వచ్చేవరకు నువ్వు ఇక్కడే వుండు. ఒక్క అరగంటలో తిరిగి వస్తాను" అంటూ కారుని ముందుకి పోనిచ్చాడు గోపాలం.


ఆనాటి సాయంకాలం తాను ఆ ఇంట కాలుపెట్టినప్పటినుంచి జరిగిన సంఘటనలు, పొందిన అనుభవాలు, మనసుకు తోచుతూ నాటి సంగతులు, చర్యలు మననం చేసుకొంటూ సీటుకి చేరబడి కళ్ళు మూసింది గోమతి.

ఇంత ఆనందాన్ని అనుభవించేందుకు ఈ ధనవంతులుఏంపెట్టిపుట్టేరు? ఎంత తీయని బ్రతుకులు వీరివి? తిండి తిప్పలకి ఆరాటంలేదు; తీరిక వేళలో ఏం చెయ్యాలనే సమస్య లేదు. ఎన్నో వినోదాలు, ఎందరో స్నేహితులు, ఇంకెంతో ఆనందం వారికోసం ఎదురుచూస్తూ వుంటుంది. చేయి ముందుకు చాచి అందుకోవడమే వారి వంతు.

సాయంకాలం తాను కలసిన వ్యక్తులగురించి ఆలోచిస్తుంటే గోమతి మనసులోకి వచ్చిన భావాలు ఇవి. ఆ నవ్వులవెనుక దాగిన బాధలు, ఆ డబ్బు వెనుక నిల్చిన అశాంతి ఆమెకి తెలియదు. ఎందుకంటే ఆమె కొంది. కోరినంత డబ్బువుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు. బతుకులో ఏది లోపించినా భర్తీ చేసుకోవచ్చు

గోమతి శరీరం గోపాలం ప్రక్కగా కారులో ఉంది గోమతి మనసు అందమైన భవనాల్లో తిరిగి వస్తోంది. అంతులేని ఐశ్వర్యాన్ని అనుభవించింది. ఆనందం వరవళ్ళు త్రొక్కుతున్న నదిలా ఒడ్డుని ఒరుసుకు ప్రవహిస్తుంటే అందులో మునుగుతూ, తేలుతూ కేళి సల్పింది. చివరికి అలసిపోయి ఒడ్డున వెచ్చని ఇసుకలో ఒళ్ళు తెలియని స్థితిలో పడిపోయింది.

ఏదో బలమైన హస్తం తనని నొక్కి పట్టినట్లు అయి కంగారుగా కళ్ళు విప్పి చూసింది గోమతి. గోపాలం ఆమె ముందుగా వంగి



కాగితం ఒకసారి తెరచి సరి చేసి వేసేడు.

"నీ వేపు కలువు సరిగా పడలేదు. రెండు, మూడుసార్లు పిల్చినా పలక లేదు నీ కప్పుడే నిద్ర పట్టేసింది" సరిగా సర్దుకొని కూర్చుంటూ అన్నాడు గోపాలం.

'నిజమా?' గోమతి మనసు ప్రశ్నించింది.

"ఇది నిజమా?" అనుమానం అడ్డంగా తల ఆడించింది

నిజానికి ఆమెకి నిద్ర రాలేదు. ఆనాటి సాయం కాలం తాను గడపిన జీవితం వంటిది తనకి ఏనాటికైనా లభ్యం అవుతుందా అన్న ఆలోచనలలో పడి కొట్టుకుపోతూ మత్తుగా జోగిపోయింది.

నిజం కాక మరేమై ఉంటుంది? అసలు అటువంటి అనుమానం తన మనసులోకి ఎందుకు రావాలి? గోమతికి తనమీద తనకే కోపం వచ్చింది. వెధవ నిద్ర కపిలా ఇంత

లోనే ముంచుకు రావాలా అను కొంది.

మన్నని కారురోడ్డు వదలి గతుకుల దారిలో కారు ప్రయాణం మొదలు పెట్టింది. తమ వీధి వచ్చిందని గోమతి తెలుసుకొంది. కారు ఇంటిముందు ఆగగానే ఎవరో వెంట తరుముకు వస్తున్నట్లు తొందరగా దిగిపోయింది గోపాలం కారులోంచి దిగకుండానే "గుడ్‌నైట్ గోమతీ" అని కారు స్టార్టుచేసి వెళ్ళిపోయేడు.

చూరుముందు పెంకులు ఊడగా ఏర్పడిన కన్నాలోంచి వెన్నెల, వల్లని శరీరంమీద బొల్లి మచ్చల్లా వరండా అంతా పరచుకొని ఉంది చవుడుబారిన గోడ మన్నవు పెల్లి ఒకటి కరకరమంటూ జారిపడింది ఒక చుంచు ఎలుక కిచకిచమంటూ గోడ పక్కనుంచి పరుగు తీసింది.

క్షణకాలం గోమతి ఆ ఇంటిని, పరిసరాల్ని పరీక్షగా చూసింది. విసురుగా తలుపు తెరచుకొని లోపలికి కాలు పెట్టింది. గదిలో ఇంకా లైటు వెలుగుతున్నాది. గోవిందు ఏవో పుస్తకాలు ముందు వేసుకొని చదువుకొంటున్నాడు.

"చాలా రాత్రయింది. ఇంకా నిద్రపోలేదా గోవిందూ" అంది గోమతి వాడిన పంపెంగపూల మాలనితీసి బల్లమీద పడవేస్తూ.

"నువ్వు వస్తావు కదా అని చూస్తున్నాను. అప్పుడే పన్నెండు కావస్తున్నాదే ఇంతవరకు భోజనాలే" అన్నాడు గోవిందు ఆమె వంక చూస్తూ.

"అంతా వెళ్ళేసరికి పదకొండు గంటలయింది."

"మరేం వారిని సాగనంపి కాస్త అలసట తీర్చుకొని బయలుదేరేసరికి ఈపాటి సమయం అవడంలో ఆశ్చర్యంలేదు" అన్నాడు గోవిందు మంచంమీది పుస్తకాలని దొంతి పెట్టి పక్కకి పెడుతూ.

గోమతి అతడి మాటకి జవాబు చెప్పలేదు. బల్లమీద చెంబులోని నీళ్ళని సగానికి పైగా గటగట తాగి ఖాళీ చేసింది.

"బాగా అలిసిపోయేవు లాగున్నావు" తిరిగి గోవిందే మాట అందుకొన్నాడు.

ఆ మాటకి కూడా గోమతి జవాబు చెప్పలేదు. సాయంకాలం తాను రుచి చూసిన ఆ జీవితం ఆమె మనోనేత్రం ముందు నుంచి తొలగిపోనంటున్నాది. ఆ ఆలోచనలో మునిగి తేలుతూ మౌనంగా చీర మార్చుకొని పక్కమీద వాలిపోయింది

"ఏందు ఎలా జరిగింది గోమతీ? ఏమిటి విశేషాలు?" అన్నాడు గోవిందు ఆమెని దగ్గరికి తీసుకొంటూ.

గోమతి ఇంటిలో కాలుపెట్టగానే ఏదో వేదన ఆమె మనసులో పుండులా సలుపుతున్నాదని గోవిందు



గ్రహించేరు. మాటలలో దానిని బైటికి రాబట్టాలన్నదే అతని ప్రయత్నం.

'ఏమని చెప్పను గోవిందూ! మనకి అంత అందమైన కలలుకూడా రావు. అంత ఆనందం అనుభవించేందుకు వారేం అదృష్టంచేసి పుట్టేరంటావ్' అంది గోమతి.

'పోనీ గోమతీ, గోపాలం దయవల్ల జీవితంలో ఒకపూటయినా ఆ ఆనందాన్ని నువ్వు పంచుకోగలిగేవు. అదే నాకు తృప్తిగా ఉంది' అన్నాడు గోవిందు.

మాట పూర్తిచేస్తుంటే అతడి కంఠం కొత్త గాద్గదికంగా వినిపించింది. 'గోవిందూ' అంటూ అతడి గుండె మీద తల అనించి భారంగా నిట్టూర్చింది గోమతి.

చిన్న గాలి రివటు ఆ గదిలో ప్రవేశించి సాయంకాలం ఆమె రాసుకొన్న సెంటువాసనని గదినిండా పులిమిపోయింది.

'ఆ జీవితానికి ప్రతినిధిలా ఈ సెంటువాసన ఎంత కమ్మగా ఉంది గోమతీ' ఆమె తల నిమురుతూ మత్తుగా అన్నాడు గోవిందు.

61

ఆ సాయంకాలం గోమతి మనసులోంచి చెరిగిపోకుండానే ఆరునెలలు గడిచిపోయేయి. ఒకసారి రుచి చూసిన అందమైన ఆ జీవితపు ఆకర్షణలు గోమతి దినచర్య చుట్టూ గిరులు

[illegible] తనకోసం లాక్కోవాలని ప్రబలంగా ప్రయత్నించసాగేడు. కానీ తెగిన గాలిపటంలా గోమతి మనసు ఇక్కా బయటకు [illegible] అన్న మాటనేక [illegible]

గోవిందు తన చదువులో నిమగ్నమై ఇతర విషయాన్ని పట్టించుకోవటం మానేసేడు. అతని ధ్యానం అంతా ఆ పరీక్షమీదనే కేంద్రీకరింపబడి ఉంది. ఎలాగైనా దానిని సాధించాలి. ఏదో ఒక విధంగా ఉద్యోగం సంపాదించుకోవాలి. దానిమీదనే తన ముందు జీవితమంతా నిక్షేపించబడి ఉందని అతని నమ్మకం.

ముక్తసరిగా ఉండే ఆ కుటుంబం మూడు ముక్కలయింది. ఒకరితో ఒకరు మాట్లాడుకొనే సమయాలే అరుదయేయి. తప్పనిసరిగా నోట వచ్చే మాటలైనా పొరపాటున చెరుకు పిప్పి వంటివి. వాటిలోని మాధుర్యాన్ని కాలం ఏనాడో కబళించింది. రంగమ్మ వంటచేసి కొడుక్కి ఇంత పెట్టి, అనంత తింటుంది. ఆఫీసు నుంచి ఏదో వేళకి తిరిగి వచ్చిన గోమతి ఆకలయితే ఇంత పెట్టుకు తింటుంది; లేకుంటే అలాగే పడుకుంటుంది. గోమతి వచ్చేసరికి గోవిందు శ్రద్ధగా చదువుకొంటుంటాడు. అతని ఏకాగ్రతను పాడుచెయ్య ఇష్టంలేక గోమతి అతన్ని మాట్లాడించదు. కాస్తసేపు ఆ పుస్తకం, ఈ పత్రిక తిరగవేస్తూ నిద్రపోతుంది. ఉదయం గోమతి ఆఫీసుకి బయలుదేరేవరకీ గోవిందు నిద్రలేవడు. గోమతి ఒక్కతే భోజనం చేసి వెళ్ళిపోతుంది. ఈ విధంగా కేలెండరులో మరి రెండు కాగితాలు చిరిగిపోయేయి.

ఆ మధ్యలో వచ్చి వెళ్ళింది గోవిందు పుట్టినరోజు. గోపాలం ఉదయాన్నే వచ్చి తన శుభాకాంక్షలు అందజేస్తూ ఒక పార్కరు పెన్ను ప్రజంటు చేసేడు.

"గోవిందూ, దీనితో నీ పరీక్షలన్నీ రాసి పాసవ్వాలి" అన్నాడు.

"నిండు మనసుతో నువ్వు ఆశీర్వదించి ఇస్తే అన్యథా ఎలా అవుతుంది గోపాలం. నీ నోటి మాటవల్లనైనా తప్పక పాసవుతాను" అన్నాడు గోవిందు.

గోమతికి, గోపాలం గోవిందు పుట్టినరోజు నాడు ప్రజంటు చేస్తానన్న తన చిత్రం గుర్తుకి వచ్చింది. ఆ చిత్రానికి బదులుగా ఈ పెన్ను ఎందుకు ఇచ్చేడు? దానిని తనదగ్గరే ఎందుకు ఉంచుకొన్నాడు నా చిత్రంతో తనకేం పని? మనసులో ప్రశ్నపరంపరలు బయలుదేరేయి.

వాటికి జవాబు మరి నాలుగు నెలలనాటికి గాని గోమతి తెలుసుకోలేకపోయింది. ఆరోజు సాయంకాలం ఆఫీసు పని ముగిసే సమయంలో మోహనరావు కన్పించి "గోపాలానికి వంట్లో సరిగా లేదట. రెండు రోజులై సెలవులో ఉన్నారు" అంటూ [illegible]

రావాలని ఆఫీసునుంచి అటువైపుగా వెళ్ళింది గోమతి.

ఆవరణలో లైబ్రరీకొంటున్న కత్తి తిస్తున్న మాలి వాడు గోమతిని చూసి దండం పెట్టేడు. గడచిన అనేక వేలల కాలంలో ఆ ఇంటికి గోమతి రాకపోకలు చెప్పుకోదగినంతగా పెరిగేయి. దానితో ఆ ఇంటి నౌకర్లకి యజమానికి కావలసిన మనిషి అన్న భావం కూడా బలపడింది.

"మీా అయ్యగారు ఇంట్లో ఉన్నారా?" ప్రశ్నసునే ముందుకి నడిచింది. ఉన్నారన్నట్లు తల ఊపి తన పనిలో తిరిగి నిమగ్నమయేడు మాలివాడు,

ముందు హాలులో, లైబ్రరీలో, పడకగదిలో ఎక్కడా లేడు గోపాలం. ఇప్పటివరకు ఇక్కడే ఉన్నారు" అన్నాడు వంటవాడు గోపాలం సగం చదువుతూ విడిచిపోయిన పుస్తకాన్ని చూపిస్తూ.

ఇంటికి వెనుకగా ఉన్న చిన్న లాన్‌లో ఒంటరిగా కూర్చున్నాడు గోపాలం. అతడి చేతిలో ఒక పెయింటింగ్ ఉంది. అతని చూపులు దాని మీద కేంద్రీకృతమై ఉన్నాయి.

గోమతి మెల్లగా నడుస్తూ దగ్గరికి వెళ్ళింది. ఆ మెత్తని గడ్డిలో ఆమె అడుగుల సవ్వడి అతడు వినలేదు. ఎదురుగా వున్న కుర్చీని కాస్త పక్కకి జరిపి కూర్చుంటూ "ఆ ఇంట్లో సరిగా లేవని మోహన్ రావుగారు చెప్పేరు. ప్రస్తుతం ఎలా ఉంది?" అంటూ ప్రశ్నించింది.

"ఓ గోమతీ నువ్వా! ఎప్పుడు వచ్చేవు? నేను చూడలేదు" అన్నాడు తడబడుతూ.

"నువ్వు ఈ లోకంలో ఉంటే కదా నా రాక గుర్తించేందుకు? ఇంతకీ ఆ చిత్రంలో ఏముంది? నేను చూడవచ్చునా?"

"నీ అందంలో అరభాగం" చిత్రాన్ని మధ్యగా ఉన్న టేబిలు మీద పెడుతూ అన్నాడు గోపాలం.

"మిగిలిన సగం?" చిత్రాన్ని చేతిలోకి తీసుకొంటూ గోమతి ప్రశ్నించింది.

"నీలో ఉండిపోయింది. ఎప్పుడైనా నువ్వు దయతలచి అవకాశం కలిగిస్తే వెలికి తెచ్చేందుకు ప్రయత్నిస్తాను."

"నాకు తెలియకుండా, నా

● ఒకరు ఈనెల జ్యోతి చదివారా?

మరొకరు, చదివాను, ఏం?

ఆ ఒకరు అహా చదవలేదేమోనని, ఈ పేజీలో నా జోకొకటుందిలే!

ప్రమేయం లేకుండా ఈ పగం వేసిన వాడివి మిగిలిన దానికి నా సహ కారం కావాలా ?" గోమతి తీక్ష ణంగా ప్రశ్నించింది.

క్షమించు గోమతీ! ఆ రోజు నీకు గుర్తు ఉండి ఉంటుంది. నువ్వు మొదటిసారిగా ఈ ఇంటికి వచ్చిన రోజు, నేను గదిలోంచి తిరిగి వచ్చే సరికి నువ్వు ఈ భంగిమలో ఉన్నావు. ఆ రూపుని కేన్వాసుమీదికి దింపా లనే కోర్కెను అరికట్టుకో లేక పోయేను. నాకు కావలసిన ఏంగిల్ లోంచి ఫొటోలు తీసుకొన్నాను. కొద్దిపాటి గీతలతో స్కెచ్ తయారు చేసుకొన్నాను.

"నీ తన్మయతలో నువ్వు ఉన్నావు. ఈ పక్క గుమ్మం దగ్గర పనిలో నిల్చిన నన్ను గమనించలేదు. నేను పని పూర్తి చేసుకొని వచ్చేసరికి కొంచెం ఆలస్యం అయింది. నీకు గుర్తుందా ?"

"గాని దీనిని నీ దగ్గర ఉంచుకో వాలనే ఉద్దేశ్యంతో చిత్రించలేదు కదా. దీనికి బదులుగా గోవిందుకి పార్కరు పెన్ను ఎందుకు ప్రజంటు చేసేవు ?

"దీనిని నేను గోవిందు కియ్యా లను కొన్నానని ఎవరు చెప్పేరు?"

"ఈ చిత్రాన్ని నువ్వు పెయింటు చేస్తున్నావని చేప్పినవారే."

"అదే,ఎవరూఅనిఅడుగుతున్నాను."

"మోహన్‌రావుగారు."

"అమాట అబద్ధం గోమతీ! అప్ప టికి తప్పించుకోవాలని అలా చెప్పేను. ఈచిత్రం గోవిందుకికాదు, హరిబ్రహ్మాదులు దిగి వచ్చినా ఇవ్వను. దీనిని నా కోసమే సృష్టించు కొన్నాను. నా దగ్గరే ఉంచు కొంటాను. "చిన్న పిల్లవాడు తన ఆటబొమ్మని ఎవరైనా తీసుకుపోతా రన్న భయంతో "నాదీ" అంటూ రెండు చేతులతో గుండెలకి అదుము కొన్న తీరుగా ఆ చిత్రాన్ని గోపాలం చేతిలోకి తీసుకొన్నాడు.

గోమతి హేళనగా నవ్వింది. ఆతడివంక నిరసనగా చూసింది.

"ఎందుకలా నవ్వుతావు గోమతీ! ప్రేమించిన కన్యను దక్కించుకోలేక పోయిన అశక్తుడనా, కాదని కాల దన్నినా ఇంకా వెంట పడి తిరుగు తున్న వెర్రివాడనా ? నన్ను చూసి ఎందుకలా నవ్వుతున్నావు?"

"నువ్వు...నన్ను... ప్రేమించేవా ? ఈరోజు ఏదో కొత్త మాట వింటు న్నానే" ప్రతి అక్షరాన్ని ఒత్తి పలి కింది గోమతి.

"నా ప్రాణం కన్న మిన్నగా గోమతీ! ప్రపంచంలో అన్నిటికన్న ఉన్నతంగా."

"ఇంతకే అంటారు గోపాలం పొరుగింటి పుల్లకూర రుచి అని. గోమతి నీది అయ్యేందుకు అవకాశం లేదని తెలుసుకొన్నాక బహుశ నువ్వు ప్రేమించటం ప్రారంభించి ఉండవచ్చు. కాని నీ అత్తా, మామా గోమతిని నీ చేతిలో పెట్టాము వరి

గ్రహించు అని అర్థించికవాడు నిర్దాక్షిణ్యంగా వారి ఆశలను, ఆ కన్య అమరాగాన్ని ఎలా కాలరాసి పోయేవో నీకు గుర్తుందా?"


"నా జీవిత పథాన్నే మార్చివేసిన ఆ రోజు, ఆ సంఘటన నేను ఎలా మరచిపోగలను గోమతీ? ముప్పేట గొలుసులా ఉన్న మన స్నేహ లతలో కవ్వించిన ఆ చిక్కు ముళ్ళు, ఒకటి వెనుక ఒకటిగా జరిగిపోయిన సంఘటనలు...కళ్ళపడిన దృశ్యాలకి, చెవులు విన్న మాటలకి మనసు రెండు అర్థాలు చెప్పగా అవునా, కాదా అని నిర్ధారణ చేసుకోకుండా ఇల్లు వదలి వచ్చేసేను అసూయతో కాదు గోమతీ! నీ కోసం, నీ సుఖ సంతోషాలకోసం మనసిచ్చిన వాడితో నీ వివాహం జరగాలన్న ఆకాంక్షతో..."

"అబద్ధం... ఇది శుద్ధ అబద్ధం. మన స్వార్థంతో చేసిన ఆ పనికి ఏవేవో ఉన్నతమైన కారణాలు కల్పించుకొని కావాలంటే నువ్వు నమ్మించుకోగలవు. కాని నన్ను మభ్యపెట్టలేవు గోపాలం.

ఈ రోజు ఎదురుగా ఉన్న నిన్ను చూస్తున్నంత స్పష్టంగా ఆనాడు నీ మనసుని గుర్తించేను. ఆ జనార్ధనంగారి పిల్లని పెళ్ళాడితే, పిలిచిన పదవులకి వారసుడ వవుతావని, విదేశాలకి పోయి పెద్ద చదువులు చదివి ఇటువంటి పెద్ద పదవులు పొందుతావు అనే వ్యామోహం నిన్ను అయస్కాంతంలా తన వైపుకి లాక్కొంది. ధనాశకి లోనై మన అను బంధాలకి విలువ లేకుండా చేసేవు. నీ దారి నువ్వు చూసుకొన్నావు. ఎవరి బాగుకోసం వారు పాటుపడడం మానవనైజం. దానికి నిన్ను తప్పు పట్టను. కాని ఆనాడు ఆ చర్యకి ఇంకేవేవో కల్పించి చెప్పాలనే ప్రయత్నం మాత్రం చెయ్యకు"

"ఇది కల్పన కాదు గోమతీ, నాకీ నూరుపాళ్ళు నిజమైన విషయం. జనార్ధనంగారు నా చదువు విషయంలో సహాయం చేసిన మాట వాస్తవం. అతని రికమెండేషన్ మూలంగా నాకు స్కాలర్‌షిప్పు వచ్చిన మాట నిజం. ఆ తరువాత అదృష్టం కలిసివచ్చి గవర్నమెంటు సహాయంతో విదేశాలలో చదువు సాగించడం, ఇక్కడ ఈ పదవిలో ఉండడం జరిగింది.

"జనార్ధనంగారికి ఆడపిల్లలు లేరు గోమతీ! ఉన్నా నాకిచ్చి పెళ్ళి చెయ్యాలనే తలంపు వారికి కలిగి ఉండేది కాదు. తన ముగ్గురి కొడుకుల్లో నన్నూ ఒకడిగా భావించి ఈ అనాథుడిని ఆదరించేరు. చేతనైన సహాయం చేసేరు. అంతలో అకస్మాత్తుగా మృత్యువు ఆయన్ని కబళించింది. దాంతో ఆ బాంధవ్యం



వదలిపోయింది. తిరిగి ఒంటరివాడి నయిపోయేను, ఇంతకుమించిన నిజం ఏమీలేదు గోమతీ'

'అదే నిజమైతే నన్ను వదలించుకొనేందుకు లేని అబద్ధాలు కల్పించి చెప్పవలసినంత దుర్గతికి ఎందుకు లోనయేవు? గోమతిని పెళ్ళి చేసుకోడం నాకు ఇష్టం లేదని ఒకమాటలో చెప్పి ఈ పీడ వదలించుకో వచ్చునే?'

'ఆ వాడు చెప్పిన సంగతులు అబద్ధాలే కాని కారణం మాత్రం నువ్వన్నదికాదు గోమతీ! అవి వేకంగా ఏవో ఉన్నత ఆశయాలు, త్యాగాలు అనుకొంటూ నీకు దూరమయేను, నాకు నేను అన్యాయం చేసుకొన్నాను

'కల్లు విడిచి వ[illegible] అర్థం లేని ఆ త్యాగానికి నేను చెల్లించిన మూల్యం ఎంత అధికమొత్తంలో ఉందో నేను గ్రహించలేకపోయేను. పదిరోజులపాటు నిద్రాహారాలు లేకుండా పిచ్చివాడిలా తిరిగేను నా ఆలోచనలని [illegible] నిర్ణయాన్ని నీవలనే పూరించుకోవాలనే నిర్ణయానికి వచ్చేను

'అందుకే ఆ ఉత్తరం రాసేను. అందు[illegible] లైతే ఈ [illegible] డు నాకు గర్రలేక [illegible] దు నే రాసిన విషయాన్ని ఈ జీవితంలో మంచి పోలేను నా [illegible] సు [illegible] ని ఆవేదన తో వెళ్ళగొను[illegible] న్నను. గోవిందుని నవ్వు ప్రేమిస్తున్నావని నేను భావించడానికి కారణాలు,

నీ పుట్టినరోజునాటి కనుచీకటి సమయంలో గోవిందు చేతుల్లో నువ్వు. మీ పెదవుల కలయిక, కన్నుల లోనే కాంచిన భావాలతో సహా అన్నీ ఆ లేఖలో ఉదహరించేను. అందులో ఆ ఆఖరి వాక్యం నాకు బాగా గుర్తు ఉంది 'ఇది నిజమా గోమతీ?' అంటూ ప్రశ్నించేను.

"నీ ఊహ నిజంకాదు బావా! నేను గోవిందుని ప్రేమించడంలేదు. నిన్నే ప్రేమిస్తున్నాను నువ్వే నాకు కావాలి. వెంటనే తిరిగి రా బావా' అంటూ నీ నుండి జవాబు రావాలని నా ఆంక్ష. కాని నాకు తెలుసు గోమతీ! నీ నుండి అటువంటి జవాబు వస్తుందనుకోవడం నా అత్యాశవల్లనే.

"నేను ఇల్లు వదలి వచ్చే ముందు రోజు మీ అమ్మ నా తలమీద వక్షిగ దిమ్మరిస్తే నీళ్ళు తోడి స్నానానికి రమ్మన్నావు. ఆ సంఘటన నీకు గుర్తుందా గోమతీ! 'ఇంత జరిగినా కూడా ఇంకా నన్ను ఇంత ఆదరంగా ఎలా చూడగలుగుతున్నావు గోమతీ' అంటూ ప్రశ్నించేను.

"అప్పుడు నేను నీనుండి వేయి మనసుల నిండుగా కోరిన జవాబు ఏమిటో తెలుసా? 'బావా నిన్ను నేను ప్రేమిస్తున్నాను కాబట్టి' అని కాని నువ్వు ఆ మాట అనలేదు. ఇంకేదో అన్నావు. మన చిన్ననాటి చెలిమి దానికి కారణం అన్నట్లు మాట్లాడేవు. నాకు మిగిలిన కొనఆశ నీ జవాబుతో పూర్తిగా నశించిపోయింది. అక్కడ ఇంక ఏ ఏమీ లేదన్న నిర్ణయంతో మరునాడే ఇల్లు వదలేను.

"ఆ ఉత్తరం నీకు రాసేక నీ జవాబు కోసం ఎంత ఆత్రంగా - ఎదురుచూసేనో నువ్వు ఊహించుకోలేవు గోమతీ! నిముషాలు, గంటలు, రోజులు వ్యథాభరితమైన నా గుండెల మీద నుంచి బరువుగా లయబద్ధంగా కదిలిపోతూంటే, నేను పొందిన నిరాశ, ఆవేదన... సరిలే .. అదంతా గడిచిపోయిన గాథ. అనవసరంగా ఈనాడు వెలికితీసి బాధ పడడంలో అర్థంలేదు.

"నెలలకి నెలవే నిరీక్షణతో గడచిపోయేయి. నా ఆశ చిగురించే సూచనలు మాత్రం కనరాలేదు. నేను ఎదురు చూస్తున్న జవాబు నా ఈ జీవితంలో అందుకోలేనని నీ పెళ్లి శుభలేఖ చూసిననాడు తెలుసుకొన్నాను 'నిన్ను గోమతి తప్పక రమ్మంది' అని రాసేడు మామయ్య. నేను నీకు బావని చిన్ననాటి చెలికాడిని. అంతమాత్రమే, అందుకే నీ వివాహ సమయంలో నేను దగ్గర ఉండాలని, నా ఆశీర్వాదం పొందాలని అలా కోరి ఉంటావు. గోమతీ నాకు నువ్వు సర్వస్వం. నాది అనుకొన్న గోమతి ఇంకొకడు స్వాధీనం చేసుకొంటుంటే చూసి సహించేపాటి ఉదార హృదయం నాకు లేదు. అందువల్లనే నీ పెళ్లికి రాలేకపోయేను.

[సశేషం]

సినిమా

● హేమా ఫిలింస్

"సప్తస్వరాలు"

నూతన సంవత్సర కానుకగా టి. యల్. కాంతారావు తన అభిమాన ప్రేక్షకులకు హేమా ఫిలింస్ పేరిట తాము నిర్మించిన 'సప్తస్వరాలు' జానపద చిత్రాన్ని జనవరిలో సమర్పించుతున్నారు

తనతో పాటు రాజశ్రీ, విజయలలిత, సత్యనారాయణ, రాజబాబు, మీనాకుమారి, నాగయ్య ధూళిపాళ ముఖ్యభూమికలు నిర్వహించారు. టి. వి. రాజు సంగీతం, వేదాంతం రాఘవయ్య దర్శకత్వం యీ చిత్రానికి ముఖ్యాకర్షణలు.

అన్ని తరగతుల ప్రేక్షకులకానందపరచగల తీరున ఎంతో శ్రద్ధాసక్తులతో శ్రీ కాంతారావు యీ చిత్రం నిర్మించుతున్నారు. పింగళి(?) రచన, కె యస్. రెడ్డి నృత్యాలు పేర్కొనదగ్గ విశేషాలు.


● వి. జి డి. ప్రొడక్షన్స్

తొలి సాంఘిక చిత్రం

సి. యస్. రాజు నిర్మాతగా రూపొందిస్తున్న సాంఘిక చిత్రం భారీ ఎత్తున తయారవుతోంది. ఎన్ [illegible] రామారావు, చల, షీ ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు [illegible] ద్ భాను, [illegible] డి. లాల్ దర్శకుడు [illegible] వి. రాజు సంగీతం యీ చిత్రాంశాలు. కృష్ణంరాజు యీ చిత్రంలో ఒక ముఖ్యపాత్ర నిర్వహిస్తున్నాడు.

● ప్రతీకారం

శ్రీ రాధాకృష్ణ ప్రొడక్షన్స్ వారి సాంఘిక-[illegible] శీలాత్మక చిత్రం 'ప్రతీకారం' 10 రీళ్ళు పూర్తయింది. మద్రాస్ నగరాన్ని యింతవరకు మనం ఏ చిత్రంలోనూ చూడనంత రమ్యంగా యీ చిత్రంలో చూపించారు[ట] శోభన్ బాబు, శారదా,



"శ్రీరామకథ" లో గుమ్మడి

చంద్రకళ సంధ్యారాణి ధూళిపాళ ప్రధాన భూమికలు నిర్వహించారు సెంటిమెంటల్ క్రైం యీ కథ సరి ంచిన వారంటా స్వరాజ్యాన్ని సురాజ్యంగా రూపొందించేందుకు కృషి చేయకపోతే సాధించిన స్వాతంత్ర్యం వ్యర్థమైపోగలదనే సంకేతంతో యీ కథకం సాగుతుంగి మనిషిలో మనిషి ఎంతటి చీకటి పనులు చేయిస్తుటారో మంచిగా చెడు ఎ గెలిచి త కవారం చేసుకుంటుందో మనిషిగా మనిషి బ్రతికేందుకు యీ సమాజం ఎన్ని యిబ్బందుల పాలు చేస్తుందో దర్శకుడు నాగేశ్వరరావు యీ చిత్రంలో ద పాత్రలద్వారా మనకు చూపుతారట

● రాష్ట్రానికి లాటరీలు అనర్థదాయకం"

సౌత్ ఇండియన్ ఫిలిం చేంబర్ కార్యదర్శి శ్రీ డి ఎస్ రాజు ఇలా ప్ర న్నారు

ఆంధ్రప్రదేశ్‌లో లాటరీలను ప్రవేశ పెట్టడం కోరుతూ ప్రముఖ తెలుగు నిర్మాత దక్షిణ భారత ఫిలిం వాణి మండలి కార్యదర్శి శ్రీ డి వి ఎస్ రాజు ఇటీవలనే రాష్ట్ర ముఖ్యమం శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి ఒక లేఖ పంపారు ఈ లాటరీ విధానం వలన ఎన్నో అనర్థాలు అ చవుతుండాలి



ఒకారు జయంతి-రెండో వారెవరో చెప్పుకోండి? (! జయరానాత్యన)

దేవుడిచ్చిన భర్త? ఎ వ రి కె వ రు

సంప్రాప్తం అవుతాయని శ్రీ రాజు తమ వర్తమానంలో పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, లాటరీలు ప్రవేశ పెట్టినవి లో ద చేసిన ఒక ప్రకటన శ్రీ రాజు కొనియాడారు దానివలన రాష్ట్రానికి ప్రత్యేకి ది శ్రీ బ్రహ్మానందరెడ్డి నాయకత్వానికి ఒక కొత్త గౌరవం సమకూరిందని ఆయన వివరించారు.

లాటరీల వలన కలిగే అనర్థాలను వివరిస్తూ, దీని ...లం... ప్రత్యేకించి ఫలింప శ్రమ ఎంతగానో నష్టం గలదని ఆయన అన్నారు ఇరుగు పొరుగునవున్న మదరాసు రాష్ట్రాన్ని ఉదాహరణంగా వివరిస్తూ మూడింట

ఒకవంతు ప్రేక్షకులు సినిమాలమీద తగ్గకుండే శ్రద్ధ లాటరీలమీదకు మళ్ళిందారని ఆయన అన్నారు. "దీనివలన ఫిలిం రంగానికేగాక, రాష్ట్రానికి కూడా తీవ్రమైన నష్టం వాటిల్లుతుంది." అంటారు శ్రీ రాజు.

● మంచి మిత్రులు

మధు పిక్చర్స్ మంచి మిత్రులు జనవరి 12 వ తేదీకి విడుదల కానున్నది. సి. నా. రె కలంతో, ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యంల గళంతో కృష్ణ, శోభన్‌బాబులపై చిత్రీకరించిన "వెన్నెల్లో వీచిన ఉదయం" ...ంద్ర 'ఓరమపులు చూడగానే' గీతం పి. సుశీల బాలసుబ్రహ్మణ్యంలు పాడగా విజయనిర్మల - శోభన్‌బాబులపై చిత్రీకరించారు. ఈ రెండు పాటలు బహుజనాదరణ పొందగలవని తెలుస్తోంది.



..పదు మొనగాడు లో
రాజేశ్వరి

● కథానాయకుడు

గోపాలకృష్ణ ప్రొడక్షన్స్‌వారి కథానాయకుడు శరవేగంతో తయారవుతోంది. ఈ చిత్రంలో సింహం బాబు, పులిబాబుగా పద్మనాభం రాజబాబు నటిస్తున్నారు.

యన్. టి. రామారావు జయలలిత, అల్లు రామలింగయ్య రావి కొండలరావు మిక్కిలినేని ధూళిపాళ ప్రధాన పాత్రలు పోషిస్తున్న యీ చిత్రానికి కథ, ముళ్ళపూడి మాటలు భమిడిపాటి రాధాకృష్ణ సంగీతం టి. వి. రాజు, దర్శకత్వం కె. హేమాంబరధరరావు నిర్మాత కె. గోపాలకృష్ణ.

● ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి తాజా చిత్రానికిగాను హైదరాబాద్ శ్రీ సారథి స్టూడియోస్‌లో డిశంబరు 20 వ తేదీన షూటింగ్ ప్రారంభమయింది.

ముఖ్య పాత్రలలో నాగేశ్వరరావు, జయలలిత, గుమ్మడి, పద్మనాభం, నాగభూషణం, ప్రభాకరరెడ్డి



"మంచి మిత్రులు" లో శోభన్‌బాబు, విజయనిర్మల

...జలీదేవి, గీతాంజలి, సుకన్య, ఎస్. వరలక్ష్మి ఉన్నారు.

రచన ఆత్రేయ, సంగీతం ఎస్. రాజేశ్వరరావు దర్శకత్వం ప్రత్యగాత్మ, నిర్మాత అమ్మోలు వెంకట సత్యారావు

● శ్రీరాజ్ ఆర్ట్సు ఫిలిమ్సు

నిర్మాత శ్రీ వి. కె. వి. ము కవల్లి పై బ్యానర్‌పై నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికిగాను గత జనవరి నెల చివరిలో నాగార్జున సాగర్, ... ధవళేశ్వరం, గోదావరి అనకట్టలవద్ద షూటింగు జరిపారు.

ముఖ్యపాత్రలలో యన్. టి. రామారావు శోభన్‌బాబు కృష్ణ ...బాబు, నాగభూషణం, ...

విజయనిర్మల, షీలా, సంధ్యారాణి,
మీనా... లు నటిస్తున్నారు.

శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ
సంభాషణలు కూర్చుతున్న యీ
చిత్రానికి సంగీతం శ్రీ టి. వి. రాజు
సమకూరుస్తున్నారు.

● 1968 లో చిత్రాలు

1968 లో విడుదలైన చిత్రాల
సంఖ్య పరిశీలిస్తే స్థాయి తగ్గింది
మొత్తం 76 చిత్రాలు విడుదల కాగా
వాటిలో 20 డబ్బింగ్ చిత్రాలు శత
దినోత్సవ చిత్రాలు మూడుమాత్రమే
దీన్నిబట్టి తెలిసేదేమంటే క్వాంటిటీ
కంటె క్వాలిటీ ముఖ్యం అని. నిర్మా
తలు యీ విషయాన్ని గుర్తిస్తారనే
ఆశిద్దాం.

● నాగిరెడ్డి హిందీ చిత్రం

విజయా ఇంటర్నేషనల్ వారు
టి. ప్రకాశరావు దర్శకత్వంలో
నిర్మిస్తున్న హిందీ చిత్రంలో ముగ్గురు
బందిపోటు దొంగల పాత్రలను
ప్రాణ్, జీవన్, అన్వర్ హుస్సేన్‌లు
పోషిస్తున్నారు. పద్మిని, బేబీరాణిలు
కూడా నటిస్తున్న యీ చిత్రానికి
మూలం "పాపకోసం."

● మేరా నామ్ జోకర్

ప్రసిద్ధ హిందీ నటుడు రాజ
కపూర్ తీస్తున్న మేరా నామ్ జోకర్



"నిండుసంసారం" లో రామారావు కృష్ణకుమారి

సీరియల్ చిత్రాని గాను రష్యన్ పర్షన్ బృందం లో బాబు యువబారు తనతో పాటు రాజేంద్రకుమార్, ధర్మేంద్ర, నిమ్మీ కూడా నటిస్తున్న యీ చిత్రరచన కె. ఎ. అబ్బాస్, సంగీతం శంకర్ - జైకిషన్‌లు

● "ఫర్జ్" స్వర్ణోత్సవం:

నిర్మాతలు సుందర్‌లాల్ నహతా దూంటీలు నిర్మించిన హిందీ చిత్రం డిసెంబర్ 22 వ తారీఖునాయిలో గోల్డెన్ జూబిలీ చేసుకుంది.

● ఇజ్జత్

ధర్మేంద్ర, జయలలిత, తనూజ, మహమూద్, బలరాజ్ సహానీలు నటించిన హిందీ చిత్రం డిసెంబరు చివరి వారంలో పంజాబ్, బెంగాల్, రాజస్థాన్, ఢిల్లీ, మైసూరు రాష్ట్రాలలో విడుదలైంది.

● హసీనా మాన్ జాయేగా

శశికపూర్, బబిత, అరుణ, జానీ వాకర్‌లు నటించిన చిత్రం.

చైత్రమాసము

నవకేతన్ వారి 'బాజీ' విడుదలై యిప్పటికి పదిహేడు సంవత్సరాలయ్యింది. నాడు ఆ చిత్రం క్రైమ్ చిత్రాల కోవలోకి తెచ్చిన కొత్త ఊహలు యీనాటికీ హిందీ, తెలుగు, తమిళ చిత్రాలలో నిగ్గుతేర పసను గానీ లేకుండా కనపడుతున్నాయి,

హిందీ చిత్రసీమలో క్రైమ్ చిత్రాల అనాటికే పాత. అశోక్ కుమార్ నటించిన బాంబే టాకీస్ "కిస్మత్" ఫిల్మిస్తాన్ "సంగ్రామ్"- యీ రెండూ "బాజీ"కి ముందటివే. భారతీయ జీవితానికి యే మాత్రం సంబంధంలేని క్రైమ్ కథాంశానికి

వి. ఎ. కె. రంగారావు

కొంత సాధారణమైన కథ జోడించి తీసిన చిత్రాలివి. ఊరించే సంగీతంతోనూ, అలరించే నృత్యాలతోనూ, కొత్తతరహా వింతలతోనూ ప్రజలను అమితంగా ఆకర్షించి ధనవర్షం కురిపించుకున్నవి.

వాటితో సరిపోల్చిన "బాజీ"లో కొత్తదనం కనిపిస్తుంది. ఒక రకం కొత్తదనమే కాదు, ఎన్నోవిధాల కొత్తదనం. అంతవరకు సంగీతంలో చాలమట్టుకు భారతీయ శైలినే వినిపిస్తున్న సచిన్ దేవ్ బర్మన్ పూర్తిగా పాశ్చాత్యశైలికి మారిపోయి యీ హిందుస్తానీ సంగీతంలో వుండే మార్దవాన్ని ఆటు పాశ్చాత్య విధానంలో వుండే లయ ప్రధానమైన ఉత్సాహాన్ని మేళవించి [illegible]



'సత్తెకాలపు సత్తెయ్య'లో చలం, విజయలలిత

వినిపించారు. మీరా భజనలకు ('జోగన్'లో అన్ని పాటలు), విరహగీతాలకు ('దో భాయి' లో 'మేరా సుందరసప్నా బీత్ గయా', 'హమే ఛోడ్ పియా', 'షహీద్'లో 'ఆజా బేదర్దీ బాలమా') అద్వితీయమైన తీయనైన కంఠమనిపించుకొన్న గీతాదత్ మరులు రగిలించు 'సాకీ' పాట పాడి ఔరాననిపించుకొన్నది 'బాజీ' పాటతోనే 'తద్బీర్ సే బిగడీ హుయీ'లో విరాగ మాటలు వెలువడుతున్నట్లుగా 'హా హా హా' అని గీతానాయకుని పలకరించడం ఒడలు ఝలుమని పులకరించడం ఏక కాలంలో జరిగే సంఘటనలు. 'కాగజ్ కే ఫూల్'లో గీతా


కంఠంలో పలికిన శక్తులు, కంపనలు అనుకరించరానియైన యొంటి 'ముక్కలకో' సాగరాలు. అంతే కాదు. పతాక సన్నివేశంలో వాటిని అద్భుతంగా ఉపయోగించటం అప్పటికి అపూర్వం. నవకేతన్ వారి మరొక చిత్రంలో ['నౌ దో గ్యారా'లో 'సీతా జాయే'] ఇదే ప్రాతిపదికను ఉపయోగించి వ్రాయబడిన సన్నివేశాన్ని మొదటిదాని అంతస్తుకు తీసుకురాలేకపోయారంటే ఇక ఆ యెత్తుగడ తోరవతిన తక్కుంగలవారి గుర్తించి దాని ప్రశస్తి గుర్తించవలె.

'బాజీ' గురుదత్ దర్శకత్వంలో తయారయిన మొదటి చిత్రం.

కన్నా ఉత్తమమైన చిత్రాలనెన్నిటినో నిర్మించిన వ్యక్తి గురుదత్ గనుక 'బాజీ'కి వారి దర్శక జీవితంలో మొదటిది అని తప్ప వేరేవిధంగా గణనకు రాకపోవచ్చును కాని 'బాజీ' సాధించిన చెక్కిన విషయాలూ గుర్తు తెచ్చుకోవలసినవీ, గుర్తు పెట్టుకోవలసినవీ మొదటిరకం చిత్రాలో రెండవతరగతి వేషాలూ, రెండవరకం చిత్రాల్లో మొదటి తరగతి వేషాలూ వేస్తున్న దేవానంద్‌ను నాయక మూర్తి [స్టార్ యిమేజ్] గల ఒక నటుడిగా నిలబెట్టినదీ, గీతా బాలి [ఆమె అప్పటికే నటి తార] దేవానంద్‌లను మధురస్మృతులను రేకెత్తించు ఒక జంటగా ప్రతిష్ఠించిందీ యీ చిత్రంలో గురుదత్ దర్శకత్వమే రెండు ముఖ్యమైన ఉప పాత్రలలో రూపావర్మన్, కల్పనా కార్తీక్ నే కాక స్క్రీన్‌పై, సంభాషణల రచయితగా బాల్ రాజ్ సాహ్నీని పరిచయం చేసిందీ యీ చిత్రమే 'బాజీ' కథకూడా గురుదత్ బాల్‌రాజ్ సాహ్నీ రూపొందించినదే.

ఇదే కథను, అంటే పరిస్థితులనూ, న్యాయమైన సమాజానికి దూరమై సంఘ విద్రోహక చర్యలకు పూనుకొన్న నాయకుని పైకి పెద్ద మనిషిలా ప్రవర్తిస్తూ లోలోన కొత్త మనిషిపైన ప్రతినాయకుని [సాధారణంగా వెనుక లెటుమూటున పోలీసులను దాచే నైట్‌క్లబ్ అధినేత] ఆ తండ్రి అమానుష కృత్యాలనూ, నాయకునకందులో వున్న పాలుకూ తెలియక వారిని గౌరవించి ప్రేమించే అమాయిక నాయకనూ అవసరమైతే [వేరే గత్యంతరం నాయకునకు లేదవటానికి] క్షయతోనో, గుండెజబ్బుతోనో బాధపడుతూ అత్యవసరంగా మందులకు డబ్బు కావలసిన తల్లి - చెల్లెనూ బంగారంవంటి హృదయాన్ని క్షణములా కళ్ళు ప్రమియింప జేసి శరీరంలో దాచుకొన్న నర్తకిని ప్రధాన పాత్రంగా అల్లబడిన కథను తిప్పించి మళ్ళించి తిమ్మిని బమ్మిని, బమ్మిని తిమ్మిని చేసి దాదాపు వందచిత్రాలు తీసివుంటారు. కాని ఒక్కటికూడా, ఒక్క కాలలోకూడా 'బాజీ' సాయికి రాలేదంటే దానికి నవకేతన్ సంస్థ వారి గొప్పతనమే కారణం కాదు. అనుకరించేవాళ్లలో మృగ్యమైన కనీస ప్రతిభావ్యుత్పత్తులు కూడా!

బరంపురం నుంచి తెలిజాహోంచే వృత్తరం రికార్డులపైన పాటల పల్లవులు తప్పులతో అచ్చవటానికి కారణం యెవరు, యేమిటి? గత రెండు మూడు నెలలలో నేను గమనించిన తప్పులు కొన్ని. 'రాగమయం అనురాగమయం' అని వుండటానికి బదులు 'రాగమయ్యా అనురాగమయ్యా' అని, 'ఆ నాటి



"కథానాయకుడు" లో నాగయ్య, కాకరాల

చెలిమి'కి బదులు 'ఆనాటి చెలిని' అని, 'రసకేళిలోల'కు 'రసకేలిలో' అని, 'భీమ హిడింబి'కి 'భీమ హిడింబి' అని 'గుమ్మక్కిడి'కి 'గుమలకిడి' అని, 'నరసింహ సామినిరా'కి 'నరసింహ రాజునిరా' అని 'సందెగాలి'కి 'పందెగాలి' అని మొదలుకు వున్నవి!

అమ్మో! ఇలా తప్పులు అచ్చవటానికి యెన్నో కారణాలు వున్నవి కాని అన్నిటికన్న ముఖ్యమైన కారణం నిర్లక్ష్యం ఇది సర్వసాధారణంగా రికార్డు కంపెనీల వారి తరఫునే ప్రచురించ . వుటంటుంది మనకున్నవి రెండే కంపెనీలు. అందులో చాలా తప్పులు ఒక కంపెనీ రికార్డులలోనే కనిపిస్తాయి ఇందాక మీరు ఉదహరించిన వాటిలో ఒక్కటి తప్ప అన్నీ యీ కంపెనీవే. అందులో వాళ్ళు తెలుగు తెలిసిన వారంటే తెలుకాదు అప్పుడు మూణ్ణాలుగు నెలలకోసారి భయంకరమైన తప్పులు వచ్చేవి ఇప్పుడు అలా కాదు తెలుగు తెలిసినవారున్నారు. కాబట్టి వాటిలో అంత భయంకరమైన తప్పులు వుండటంలేదు. ఎంతో రెండు మూడు వచ్చినా!

ఈ తప్పులు తెలుగులోనే కాదు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లోనూ కొల్లలు. పై అధికారులకు చెబితే రికార్డులు కొనేది పాటలు వింటానికా అచ్చు తప్పులు పట్టడానికా అని అడుగుతారు. అయితే భాషల్లో అచ్చయే వాటిల్లో ఆ మాత్రం తప్పులుంటే యేం అంటారు. ఈ ప్రశ్నలకేం జవాబు చెప్పగలం! ఈ పరిస్థితికంతా మూలకారణ మీ రికార్డుల సారానికలా ఒక్కడే మొగుడు కావడం. మరో దిక్కు దొరికేదాకా మనం చేయగలిగిందేమీ లేదు. దొరికిన తరువాత అంటారా, మనం చేయగలిగింది వుండదు. రాగల కాలం గంధర్వులకే తీర్పు చెప్పాలి. అంతవరకు ఓపిక పట్టి ఓర్పు!

●

ప్రజల దృష్టిలో యింతవరకు వచ్చిన తెలుగు చిత్రాలలో ఉత్తమ సంగీత చిత్రాలు పౌరాణికాలలో 'లవకుశ' సాంఘికాలలో 'మూగ మనసులు' పై రెండూ నా ఉద్దేశం సరయిన యెన్నిక కాదు. ఈ మాట అంటే ఉలుకుపోతకు



"ముహూర్తబలం" లో విజయనిర్మల ప్రత్యేకత



అన్నదికాదు. సకారణంగా నిహూ పించగలననే ధీమాతో అన్నది. "లవకుశ" సంగీతంలో బయటి ప్రభావాలు మరీ యెక్కువగా వున్నవి "శ్రీరాముని చరితమును" పాటలో "మదర్ ఇండియా" లోని "దునియామే హమ్ ఆయెహైతో" తీరపోవదేగా, ఛాయలు కొట్టవచ్చి నట్లు కనిపిస్తున్నాయి. "ఊరకే కన్నీరు" అనే భీంప్లాస్ రాగగీతంలో యేసుదాస్ సబ్బరామన్ చేసిన "తెలుపుతీయునంత గోన" (ఇదే వరస "రత్నమాల"లో "నిలువనీద"గా విని పించింది) పోలికలు బాగా వున్నాయి "లేరు కుశలవుల సాటి" పాట సంగీతంలో సంగతులలో సంగీతపు పోటీ పాటలాగ వుంది కాని ఆ సన్నివేశానికి తగినట్లుగా లేదు. వాకు అందులో అన్నివిధాలా నచ్చి నది "ఏ నిమిషానికి"ఏమి దొక్క టే. అది వేరే సంగతి. ఇక నాకు నచ్చిన పౌరాణిక సంగీత చిత్రం యేదం టారా! "మాయాబజారా? హాతో శ్మ అది పౌరాణిక మన్నారంటే- అద్వితీయమైన వినోదాత్మకం అనేది మనమ్మూర్తిగా ఒప్పుకుంటాను. జరీఖ్ కోటువేసి, వెనుక చేతులు కొక్కన్న రేగిన పిరుడూ అంద గాడూ అయిన లక్ష్మణకు మారుపిగా చూపిన చిత్రం పౌరాణికం కాదు కానేరదు. పాటలలో కూడా పాశ్చాత్య ధోరణులు వాద్యగోష్టిలో వరుసలలో "వివాహ భోజనంబు" అయితే (బికిష్ మ్యూజిక్ హాల్ పాట హావ్వ!) వినిపించాయి.

పురాణాలకు సజీవ రూపకల్పనల యిన చిత్రాలు నా దృష్టిలో మూడే మూడు "దేవశి"సత్య హరిశ్చంద్ర" "గంగా గౌరీ సంవాదం" ఈ మూడిం టిలో సంగీతం అన్నివిధాలా యోగ్యమైనది. ప్రతి పాటలోనూ భారతీయందనం వుందని స్వర సాహిత్య కారులు ఛాతీ చరుచుకొని నిర్భయంగా చెప్పుకోవచ్చు ఏ పాటను యెన్నినా అందులో భావనా పటిమ్మ, రాగపుష్టి, సముయజ్ఞతా ముప్పేటలా మనసుకి ఉల్లాసం కలిగిస్తాయి.

సాంఘిక చిత్రాలలో "మూగ మనసులు" సంగీతానికి నేనంత విలువనివ్వకపోవటా కి కారణం అదుగో అక్కడక్కడా తెలుగుదనం లోపించడం. కోపం తెచ్చుకో క నిదానంగా ఆలోచించి చూడండి. ఆ పాటల మాటలు కథలో ఒకభాగమై పోవటం వలన అంత రంజనకు కారణమై రాణింపుకు వచ్చినవి కాని సినిమానుంచి విడదీసి చూస్తే వాటిలో కొన్ని మామూలు పాటలే. "గోదారిగట్టుంది" మహాదేవన్ చేసిన ఒక తమిళ గీతానికి ప్రతి. "నాపాట నీ నోట" విశ్వనాథ రామ్మూర్తుల ప్రసిద్ధ గీతం "నాన్ పేశవన్నెప్ప దెల్లమ్" కి సన్నిహితానుకరణ "ముద్దబంతి పువ్వులో" అంధ్రకుకన్న

ఆరేబియాకు దగ్గరగా వుంది. ఈ విషయం వెంటనే స్ఫురించకపోతే "అనార్కలి"లో ఘంటసాల పాడిన "అనార్కలీ" అన్న విషాదగీతాన్ని "సతి సుకన్య"లో పి. బి. శ్రీనివాస్ పాడిన "నాలోనిండే" అన్నదాన్ని జ్ఞాపకం తెచ్చుకోండి. మన జానపద గీతాలలో కూడ యిటు వంటి సంగీత ప్రక్రియ ఒకటి వుంది. "గొరవంక" పాటలో వాద్యగోష్టి పూర్తి తమిళ జానపద నృత్యాలది.

మరి నాకు అన్నిటా నచ్చిన సాంఘికచిత్ర సంగీతం! ఇంతవరకూ "షావుకారు." ప్రతి పాట ఒక మణి పూస, సాహిత్యంలో, సంగీతంలో. ఇక మీదట "ఉండమ్మా బొట్టు పెడతా" ఆ స్థానం ఆక్రమించుకో వచ్చు. ఇప్పటిదాకా ఆ చిత్రంలో నాలుగు పాటలే విన్నాను. "ఎందుకీ సందెగాలి, "అదుగడుగున గుడివుంది" శ్రీశైలం మల్లన్నా." రావమ్మ మహాలక్ష్మి" నాలుగు నాలుగు రత్నాలైన రత్నదీపాలు. చిత్రగీత సాహిత్య లోకానికే శాశ్వత రవిబిబాలు మాటలలో తెలుగుదనం మంచిమితా యిలో పచ్చకర్పూర పరిమళంలా పరివ్యాప్తమై మనసుని చుట్టివేస్తుంది.


"తిరుమలపై యెంకన్నా కనువిప్పైనా కరుణించక యెండా వెన్నెలలైనా"
"గురివిందా పొదకిందా గొరవంకా పలికె

"పాడిచ్చే గోవులకు పసుపూ
కుంకం
పంచేసే బసవనికి పత్రీపుష్పం
గాదుల్లో ధాన్యం, గాదెల్లో భాగ్యం
కష్టించే కాపులకూ కలకాలం
సౌఖ్యం"

"ఎందుకీ సందెగాలి
సందెగాలి తేలి మురళి
తొందర తొందరలాయె
విందులు విందులు చేసె"

"అడుగడుగునా గుడివుంది
అందరిలో గుడివుంది
ఆ గుడిలో దీపముంది
అదియే దైవం
ఇలూ వాకిలి ఒళ్ళూ మనసూ
ఈనుని కొలువనిపించాలి
ఎల వేళలా మంచుకరిగినా
మల్లెపూవులా వుండాలి"

ఇక పదుపల్లో తెలుగుదనం ఆంధ్ర దేశాన వున్న పతితలు, కోంఖు, ప్రేక్షకులు వినేవుటారు. ఆ పశం లేనివారికీ, పదే పదే కలిగించుకోవాలనుకొన్నవారికీ గ్రామఫోను రికార్డులే శరణ్యం. ఈపాటికి నాలుగు 78 లూ 45 ఒకటీ మార్కెటులో వుంచాలి నబర్లు ఎన్ 35926 35927, 35928, 35929 టి ఎ ఇ సి 8 21


ఆంధ్ర దేశమంతటా!
పిల్లలు గల తల్లులూ, తల్లులు కాబోయే పిల్లలూ
తప్పక చూడవలసిన ప్రయోజనాత్మక చిత్రం!
ఏ.వి.యమ్
ప్రొడక్షన్స్
మూగనోము
డైరెక్షన్
డి.యోగానంద్
మాటలు
డి.వి.నరసరాజు B.A.
నవయుగ
AVM
PRODUCTIONS